# స్వస్థత నిమిత్తము

# దేవుని ఏర్పాటు

# గిల్ల్ మినిస్ట్రీస్

## పరిశుద్ధాత్మ వరాల ద్వారా అసాధారణంగా జీవించడం

డాక్టర్.ఎ.ఎల్. మరియు జాయిస్ గిల్

# గిల్ల్ మినిస్ట్రీస్

## పరిశుద్ధాత్మ వరాల ద్వారా

## అసాధారణంగా జీవించడం

ఈ యొక్క పుస్తకానికి కాపీ ప్రిత్ గిల్ల్స్ వారు ఈ పుస్తకాన్ని

ఉచితముగా డౌన్లోడ్ చేసుకోవడానికి అనుమతి యిస్తున్నారు

***www.gillministries.com***

# రచయిత గూర్చి

డాక్టర్. ఎల్. మరియు జాయిస్ గిల్, వీరు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రచయితలు బైబిల్ బోధకులు మరియు ప్రసంగికులు డాక్టర్ ఎల్.అపోస్తొలిక్ ప్రయాణాలు వీరిని 90కి పైగా దేశాలకు వెళ్లి, అనేక వేలమందికి వాక్యపరిచర్య చేసి, అంతకన్న ఎక్కువగా టి.వి. మరియు డిజిటల్ మీడియా ద్వారా పరిచర్య చేశారు. వీరి పుస్తకాలు మరియు బోధనపరికరాలు సుమారు 20,00,000 కన్నా ఎక్కువగా అమ్ముడు అయినాయి. వీరి రచనలు అనేక భాషలలొ తర్జుమా అయి వివిధమైన తర్ఫీదు కేంద్రాలలో మరియు సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉపయోగపడుతున్నాయి. జీవితాలను మార్చు సత్యముతో కూడిన శక్తివంతమైన దేవుని వాక్యమే వారి అద్భుతమైన పరిచర్య.

ప్రసంగాల వల్ల,బోధనల వల్ల, రచనలు, ఆడియో మరియు వీడియో పరిచర్య ద్వారా అనేకమంది జీవితలను ప్రభావితము చేస్తున్నాయి. స్తుతి ఆరాధన సదస్సులో వెల్లడైయే అద్భుతమైన దేవుని సన్నిధిని అనుభవించి విశ్వాసులు దేవునికి నిజమైన మరియు బహు దగ్గరగా ఉంటూ ఏ విధంగా ఆరాధన చేయాలో తెలుసుకుంటున్నారు. అనేక మంది వీరి యొక్క విశ్వాసమునకు ఉన్న అధికారము అనే బోధ ద్వారా ధైర్యము తెచ్చుకొని విజయముతో కూడిన నూతన జీవితాన్ని తెలుసుకున్నారు. మీరు అనేక మంది విశ్వాసులకు తర్ఫీదునిచ్చి దేవుడు వారికి అనుగ్రహించిన అసాధారణమైన పరిచర్యలోకి అడుగుపెట్టి దేవుని స్వస్థత శక్తి తమ చేతుల ద్వారా ప్రవహించేటట్లుగా తర్ఫీదునిచ్చారు. అనేకమంది వారి అనుదిన జీవితంలో మరియు పరిచర్యలో పరిశుద్ధాత్మ 9 వరాలను ఉపయోగించుట ద్వారా అసాధారణముగా జీవించడం నేర్చుకున్నారు. డాక్టర్ ఎల్.గిల్ మరియు జాయిస్ గిల్ కూడా వేదాంత విద్యలో మాస్టర్ డిగ్రీ కలిగి ఉన్నారు. ఎల్.గిల్ వేదాంత విద్యలోని తత్వశాస్త్రములో డాక్టరేట్ పొందుకున్నారు. వీరి యొక్క పరిచర్య వాఖ్యమనే బలమైన పునాది పై కట్టబడి క్రీస్తు కేంద్రముగా బలమైన విశ్వాసముతో పరిశుద్ధాత్మ శక్తితో బోధించబడుతుంది. తండ్రి యొక్క ప్రేమ గల హృదయాన్ని ప్రదర్శించడమే వీరి యొక్క పరిచర్య. వీరి యొక్క బోధన మరియు ప్రసంగములో శక్తివంతమైన అభిషేకము, అద్భుతాసూచన మహత్కార్యాలు, స్వస్థత మరియు అద్భుతాలతో దేవుని యొక్క శక్తితరంగాలను అనుభవిస్తున్నారు. ఈ కూడికకు హాజరవుతున్నవారు దేవుని యొక్క గొప్ప శక్తిని మరియు మహిమ వెల్లడవ్వడము చూస్తున్నారు.

**డాక్టర్ ఎల్.మరియు జాయిస్ గిల్ యేసుక్రీస్తు పనిని చేయు విశ్వాసులను బలపరచడానికి అవసరమైన శక్తివంతమైన సాధనాలను చేయుటకు, సిద్ధపరచటుకు తమ జీవితాన్ని సమర్పించుకున్నారు. వివిధమైన క్రైస్తవ పరిపక్వత స్ధానాలలో ఉన్న విశ్వాసులందరూ విజయవంతముగా అసాధారణమైన జీవితము జీవించాలన్నదే వీరి ఆశ.**

# విషయసూచిక


| క్రమ సంఖ్య | పాఠము పేరు | పేజీలు |
|---|---|---|
| 1. | దేవుడు రోగాన్ని మరియు వ్యాధిని చూసే కోణము | 7-33 |
| 2. | మన విమోచనలో ఉన్న స్వస్థత | 34-57 |
| 3. | యేసయ్య – మన ఉదాహరణ | 58-79 |
| 4. | పరిశుద్ధాత్మ దేవుడు మరియు ఆయన శక్తి | 80-102 |
| 5. | హస్త నిక్షేపణ ద్వారా కలుగు స్వస్థత | 103-123 |
| 6. | మనము మాట్లాడే మాటలు | 124-145 |
| 7. | మన క్రియలు మరియు ప్రార్థన ద్వారా జరిగే స్వస్థత | 146-165 |
| 8. | లోపల నుంచి బయట జరిగే స్వస్థత | 166-191 |
| 9. | పరిశుద్ధాత్మ దేవుడు మరియు ఆయన వరములు | 192-214 |
| 10. | స్వస్థతను పొందుకోవడం మరియు కాపాడుకోవడం | 215-240 |

# విద్యార్థులకి మరియు ఉపాధ్యాయులకి ఒక మాట

స్వస్థత గూర్చిన ఈ శక్తివంతమైన బోధ ఒక స్థిరమైన వాక్యపు పునాదిని వేస్తుంది. తద్వారా విద్యార్థి తన యొక్క విశ్వాసాన్ని విడుదల చేయడం ద్వారా వారు తమ స్వంత స్వస్థతను పొందుకుని, ఆరోగ్యంగా నడుస్తూ మరియు ఇతరులకి కూడా స్వస్థతా పరిచర్యను చేస్తారు. ఈ ప్రత్యక్షతలు వారి ఆత్మలో సజీవముగా బయలుపరచబడినప్పుడు అనేకులు స్వస్థత పొందుతారు.

మార్కు సువార్తను బట్టి, యేసయ్య భూమిని విడిచిపెట్టె ముందు ఇచ్చిన చివరి ఆజ్ఞలలో ఒకటి "వారు రోగుల పైన చేతులుంచగా, వారు స్వస్థత నొందుదురు". రోగులకు స్వస్థతా పరిచర్యను ఏ విధంగా చేకూర్చాలో అనే ఆచరణాత్మక అభ్యాసాన్ని చేకూరుస్తుంది.

మీరు ఈ శిక్షణా మాళికను చదువక మునుపు, ఈ అంశము పై ఉన్న ఆడియో, వీడియో క్యాసెట్లను మరల మరల వినండి. స్వస్థతను గూర్చిన వాక్య సత్యముతో మీరు ఎంతగా నింపబడితే అంత ఎక్కువగా సత్యము మీ మెదడులో నుండి మీ ఆత్మకు వెళ్ళి అది పనిచేస్తుంది. ఈ శిక్షణా మాళికలో ఉన్న హెచ్చరికలు, మీరు ఈ సత్యాలను ఇతరులకు నేర్పడానికి తోడ్పడుతుంది.

వ్యక్తిగత జీవితంలో జరిగిన సంఘటనలు బోధించడం చాలా మంచి ప్రభావాన్ని చూపుతాయి.

ప్రభావితమైన బోధకు వ్యక్తిగతమైన జీవితములో జరిగిన ఉదాహరణలను బోధించడం అనేది చాలా మంచి రచయిత తన వ్యక్తిగతమైన అనుభవాలను ఈ యొక్క గ్రంథములో ప్రస్తావించలేదు. ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత జీవితంలో గానీ, లేదా ఈ యొక్క అధ్యాయానికి తోడ్పడే ఉదాహరణలను తమ యొక్క ఆత్మీయ అనుభవాల నుంచి ఇవ్వాలి అని రచయిత యొక్క ఆకాంక్ష.

మనకు అన్ని విషయాలు బోధించేది పరిశుద్ధాత్ముడే. దేవుడే అని మనము ఎప్పుడూ జ్ఞాపకం ఉంచుకోవాలి. ఈ యొక్క పుస్తక అధ్యయనములో గానీ లేదా బోధనలో గానీ, పరిశుద్ధాత్మతో నింపబడి నిత్యము ఆయన యొక్క నడిపింపుకై సిద్ధముగా ఉండాలి.

ఈ యొక్క పట్టణము వ్యక్తిగత లేదా గుంపులుగా సమావేశమైన సంఘకూడికాల యందు, సండే స్కూల్ నందు మరియు గృహ కూడికల యందు కూడా బోధించుటకు ఉపయోగకరముగా ఉంటుంది.

ఉత్తమైన పుస్తకాలు (వ్రాయబడి, గీతాలతో గుర్తించబడిన (underline చేయబడి), ధ్యానించి అప్పుడు జీర్ణం చేసుకోవాలి. వ్యక్తిగత జీవితానికి అన్వయించుకోవాలి) మీ యొక్క నోట్స్ మరియు స్పందన కొరకు ఈ యొక్క పుస్తకములో కొంచెము స్థలము అనేది మీకు విడిగా ఇవ్వబడినది.

# పాఠము -1

# దేవుడు రోగాన్ని మరియు వ్యాధిని చూసే కోణము

## పరిచయం

### దేవుని కోసం

కొన్నిసార్లు ఒకఅంశాన్ని అధ్యయనం చేస్తున్నప్పుడు మనము ఒక అడుగు వెనక్కి వేసి దానిని దేవుని కోణములో నుంచి చూడడము చాలా మంచిది. అసలు వ్యాధి రోగము గూర్చి దేవుడు ఏమనుకుంటున్నారు?

ఈ యొక్క అధ్యయనంలో,బైబిలు గ్రంథమంతటిలో స్వస్థతా మరియు ఆరోగ్యము దేవుని ప్రణాళికలో ఏ విధంగా ఉన్నాయి మరి ప్రాముఖ్యంగా మన జీవితము మరియు పరి చర్య నిమిత్తము ఉన్నదేవుని ప్రణాళికలో అవి ఏ విధంగా భాగమై ఉన్నాయి.

స్వస్థత అనేది దేవుడిచ్చిన వాగ్ధానాలలో ఒకటి. ఎప్పుడైతే మనము ఆవాగ్ధానాలని విశ్వసించి ఆప్రకారము నడుస్తామో, ఆ వాగ్ధానాలలో ఉన్న దేవునిశక్తి మన జీవితంలో పని చేస్తుంది. మనము దేవుని వాగ్ధానాలను కనుగొని వాటిని విశ్వసించి మరియు వారి ప్రకారము పనిచేయాలి.

- **సామెతలు4:20-22 నా కుమారుడా, నా మాటలను ఆలకింపుము నా వాక్యములకునీచెవియొగ్గుము.నీ కన్నుల యెదుట నుండి వాటినితొలగిపోనియ్యకుము**

**నీ హృదయమందు వాటిని భద్రము చేసి కొనుము. దొరికినవారికి అవి జీవమును వారి సర్వ శరీరమునకు ఆరోగ్యమును ఇచ్చును.**

### రోగానికి గల కారణాలు (మూలాలు)

ఒకవేళ దేవుని దగ్గర నుండి రోగం వస్తుంది అంటే మనము స్వస్థత కొరకు దేవుని విశ్వాసంచలేము. ఈ కారణం బట్టి మనము రోగము యొక్క మూలము ఏమిటో తెలుసు కోవాలి.

## స్వస్థత యొక్క ప్రాముఖ్యత

### దేవునికి ప్రాముఖ్యమైనది

దేవునిని సంపూర్ణంగా తెలుసుకోవాలి అంటే ఆయనను స్వస్థపరిచే వాడిగా తెలుసుకోవాలి.

- **IIIయోహాను1:2 ప్రియుడా, నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములలోను వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను.**

## యేసయ్య ఈ మాటను చెప్పారు

- **నిర్గమకాండం15:26 మీదేవుడైన యెహోవా వాక్కును శ్రద్ధగా విని ఆయన దృష్టికి న్యాయమైనది చేసి, ఆయన**

**ఆజ్ఞలకువిధేయులైఆయనకట్టడలన్నిటినిఅనుసరించి నడచినయెడల, నేను ఐగుప్తీయులకు కలుగు**

మనము మన దేవుడిని స్వస్థపరిచే వానిగా తెలుసుకోకపోతే ఆయనతో ఉన్న సంబంధములో ఒక ముఖ్యమైన కోణాన్ని కోల్పోతున్నాము. స్వస్థత అనేది దేవునికి –తండ్రియైన దేవుడు,కుమారుడైన దేవుడు మరియు పరిశుద్ధాత్మ దేవునికి చాలా ప్రాముఖ్యమైనది.

**తండ్రియైన దేవుడు:-**

స్వస్థత అనేది తండ్రియైన దేవుని చిత్తమని మనము తెలియ జేయడానికి పరిశుద్ధాత్మ దేవుడు యోహానును ప్రేరేపించాడు.

- **IIIయోహాను1:2 ప్రియుడా, నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములలోను వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను.**

స్వస్థత అనేది ఎల్లప్పుడు దేవుని చిత్తమని అర్థం చేసుకోవడం చాలా ప్రాముఖ్యమైనది.

**యేసయ్య ఈ మాటను చెప్పారు.**

- **యోహాను6:38 నాఇష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు; నన్ను పంపిన వానిచిత్తము నెర వేర్చుటకే పరలోకము నుండి దిగివచ్చితిని.**

## కుమారుడైన దేవుడు

మనము సువార్త అంతటిలో యేసుక్రీస్తును చూస్తే ఆయన వివిధమైన పరిస్థితిలో స్వస్థతా పరిచర్యను చేశారు. రోగుల నిమిత్తముఆయనకుఉన్న కనికరముఎప్పుడూకనబడుతూనే ఉంది.ఆయన పరిచర్యలో స్వస్థత అనేది చాలా ప్రాముఖ్యమైన భాగము.

- **మార్కు1:40-41 ఒక కుష్ఠరోగి ఆయనయొద్దకు వచ్చి ఆయనయెదుటమోకాళ్లూననీకిష్టమైతేనన్ను శుద్ధునిగా చేయగలవని ఆయనతో చెప్పి, ఆయనను వేడుకొనగా ఆయన కనికరపడి, చెయ్యిచాపి వానిని ముట్టి నా కిష్టమే; నీవు శుద్ధుడవు కమ్మని వానితో చెప్పెను.**

యేసయ్య తండ్రి చిత్తాన్ని చేయడానికి వచ్చారు. కాబట్టి స్వస్థత అనేది ఆయనకి చాలా ప్రాముఖ్యమైంది.

- **హెబ్రీ10:7 అప్పుడు నేనుగ్రంథపుచుట్టలో నన్నుగూర్చి వ్రాయబడిన ప్రకారము, దేవా, నీచిత్తమునెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నానంటిని.**

యేసయ్య ప్రజలను స్వస్థపరుస్తూ వెళ్ళగా,ఆయన తండ్రి యొక్క చిత్తాన్ని నెరవేరుస్తున్నారు.

- **మత్తయి9:35 యేసు వారి సమాజమందిరములలో బోధించుచు రాజ్యసువార్త ప్రకటించుచు, ప్రతివిధమైన రోగమును ప్రతివిధమైన వ్యాధినిస్వస్థపరచుచు, సమస్త**

**పట్టణములయందునుగ్రామములయందునుసంచారము చేసెను.**

## పరిశుద్ధాత్మ దేవుడు

స్వస్థత అనేది పరిశుద్ధాత్మ దేవునికి మరియు ఆయన అభిషేకం యొక్క ఉద్దేశ్యం నెరవేర్చబడడానికి చాలా ప్రాముఖ్యమైనది. లూకాలో,నలిగిన వారిని విడిపించుటకు పరిశుద్ధాత్మ దేవుడు యేసయ్యను అభిషేకించారని మనము చూస్తాము.

- **లూకా4:18 ప్రభువు ఆత్మ నామీద ఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను చెర లోనున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగునని) ప్రకటించుటకును నలిగి;**

ఆయన నజరేయుడైన యేసును అపవాది చేత పీడింపబడిన వారినందరినీ,స్వస్థపరచడానికి వచ్చిరి.

- **అపోస్తులు10:38 అదేదనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెనను నదియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలు చేయుచు, అపవాదిచేత పీడిం;**

## దేవుని వాక్యాన్ని ఋజువుపరుస్తుంది

నశించిపోతూ మరియు చనిపోతున్న లోకానికి స్వస్థత అనేది దేవుని మార్గాన్ని ఋజువుపరుస్తుంది,కాబట్టి ప్రాముఖ్యమైనది.

- **మార్కు16:20 వారు బయలుదేరి వాక్యమంతట ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడైయుండి, వెను వెంట జరుగుచువచ్చినసూచకక్రియలవలన వాక్యమును స్థిరపరచుచుండెను. ఆమేన్!**

నేటి ప్రపంచానికి యేసయ్య కావాలి. మనము ప్రతీ చోటుకి వెళ్ళి దేవుని వాక్యాన్ని సూచకక్రియలతో ఋజువుపరచాలని దేవుడు ఆజ్ఞాపించారు. దురాత్మలను వెళ్లగొట్టడం మరియు రోగులను స్వస్థపరచడం అనేది సువార్త సత్యాన్ని తెలుసుకునే విధంగా ప్రజల మనోనేత్రాలను తెరుస్తుంది.

## యేసయ్య వృధాగా శ్రమపడ్డారా?

మనము రోగులకు స్వస్థతా పరిచర్యను చేయకపోతే, యేసుక్రీస్తు శరీరం పైన పొందిన కొరడాదెబ్బలు యొక్క శ్రమవృధాగాపోతుంది.

- **యెషయా53:5 మన యతిక్రమక్రియలనుబట్టి అతడు గాయపరచబడెను మన దోషములనుబట్టి నలుగ గొట్టబడెను మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది.**

స్వస్థత గూర్చి దేవుడి వాక్యం చెప్పేదానిని మనము నిర్లక్ష్యం చేస్తే మనము దేవుని కృపను నిర్లక్ష్యం చేస్తున్నట్లు. యేసు క్రీస్తు మన స్వస్థత నిమిత్తం అనుభవించిన శ్రమలు,పొందిన

దెబ్బలు మరియు భరించిన బాధ ప్రభావం లేకుండా పోతుంది.

- **గలితీయులు2:21నేను దేవుని కృపను నిరర్థకము చేయను; నీతి ధర్మశాస్త్రమువలననైతే ఆ పక్షమందు క్రీస్తు చనిపోయినది నిష్ప్రయోజనమే.**

- **జీవితాలను రక్షిస్తుంది**

స్వస్థత మీ యొక్క జీవితాన్ని, మీ కుటుంబము మరియు స్నేహితుల యొక్క జీవితాలను రక్షిస్తుంది. హోషేయ ప్రవక్త ఈ విధంగా రాశారు.

- **హోషేయ4:6 నా జనులు జ్ఞానములేనివారై నశించు చున్నారు. నీవు జ్ఞానమును విసర్జించుచున్నావు గనుక నాకు యాజకుడవు కాకుండ నేను నిన్ను విసర్జింతును; నీవు నీ దేవుని ధర్మ శాస్త్రము మరచి తివి గనుక నేనును నీ కుమారులను మరతును.**

మన దేహానికి మరియు ప్రాణానికి స్వస్థత అనేది దేవుడు మనకు అనుగ్రహించిన స్వాస్థ్యము. మనము దావీదు వలె రోగముతో చనిపోలేదు గానీ, యేసుక్రీస్తు కొరకు సాక్ష్య మిచ్చుచూ ఆరోగ్యముతో దీర్ఘకాలము బ్రతకాలి.

- **కీర్తనలు118:17 నేను చావను సజీవుడనై యెహోవా క్రియలు వివరించెదను.**

దేవుని వాక్యములో ఉన్న స్వస్థతా,ప్రత్యక్షతా అనేకులు త్వరగా చనిపోకుండా కాపాడింది.

- **యాకోబు5:14-15 మీలో ఎవడైనను రోగియై యున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింప వలెను; వారు ప్రభువు నామమున అతనికి నూనె రాచి అతని కొరకు ప్రార్థన చేయవలెను. విశ్వాస సహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును, ప్రభువు అతని లేపును; అతడు పాపములు చేసినవాడైతే పాపక్షమాపణ నొందును.**

## గొప్ప ప్రణాళికలో భాగమై ఉంది

### శిష్యులకివ్వబడిన ఆజ్ఞ

యేసయ్య శిష్యులకు మరియు అనుచరుల యొక్క పరిచర్య మరియు శిక్షణలో స్వస్థత అనేది ఒక ప్రాముఖ్యమైన భాగంగా ఉంది. ఆయన తన 12 మంది శిష్యులను ఇదే విధంగా చేయమనిఆజ్ఞాపించారు.

- **మత్తయి10:1&7-8 ఆయన తన పండ్రెండుమంది శిష్యులను పిలిచి, అపవిత్రాత్మలను వెళ్లగొట్టుటకును, ప్రతివిధమైన రోగమును ప్రతివిధమైన వ్యాధిని స్వస్థ పరచుటకును, వారికిఅధికారమిచ్చెను. వెళ్లుచు పర లోక రాజ్యము సమీపించియున్నదని ప్రకటించుడి. రోగులను స్వస్థపరచుడి, చనిపోయిన వారిని లేపుడి, కుష్ఠు**

**రోగులను శుద్ధులనుగా చేయుడి, దయ్యములను వెళ్ల గొట్టుడి. ఉచితముగా పొందితిరి ఉచితముగా ఇయ్యుడి.**

యేసయ్య,తన యందు విశ్వసముంచే వారు తాను చేయు కార్యాలు మరియు అంతకన్నా,గొప్పకార్యాలు చేస్తారు అని చెప్పారు. యేసయ్య చేసిన పనిని మనమూ చేయాలంటే స్వస్థత అనేది మనకి ప్రాముఖ్యమైనదిగా ఉండాలి.

- **యోహాను14:12నేను తండ్రియొద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయుక్రియలు నాయందు విశ్వాస ముంచు వాడునుచేయును, వాటికంటె మరి గొప్ప వియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.**

యేసయ్య చేసినట్లుగానే మనము అద్భుతాలు మరియు స్వస్థతలు చేస్తామని ఆయన చెప్పారు.

## మనకు ఆజ్ఞాపించబడింది

యేసయ్య విశ్వాసులందరికీ ఇచ్చిన గొప్ప ఆజ్ఞాలలో రోగుల మీద చేతులు ఉంచడం మరియు స్వస్థతా పరిచర్యను చేయడం అనేది భాగంగా ఉంది.
యేసయ్య ఈ విధంగా చెప్పారు.

- **యోహాను14:15 మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు.**

యేసయ్య ఈ చివరి ఆజ్ఞను ఇచ్చారు.

- **మార్కు16:15-18 మరియుమీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికిసువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును.నమ్మిమనవారివలన ఈ సూచకక్రియలుకనబడును; ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్లగొట్టుదురు; క్రొత్త భాషలు మాట లాడుదురు, పాములను ఎత్తి పట్టు కొందురు, మరణ కరమైనదేది త్రాగినను అది వారికి హానిచేయదు, రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను.**

యేసయ్య తన విశ్వాసంతో పలికిన చివరి మాటలు ఒక సలహా కాదు గానీ, ఒక ఆజ్ఞ! మనం విధేయత చూపించా లంటే రోగులను ఖచ్చితంగా స్వస్థపరచాలి.

## రోగానికి గల కారణాలు

### రోగము దేవుని నుంచా లేదా సాతాను నుండి వస్తుందా?

మన మనసుల్లో ఇలాంటి సందేహాలు ఉన్నంత సేపు మనముద్విమనస్కులుగా, స్వస్థతకొరకు అల్పవిశ్వాసంతో, ఓడిపోయిన జీవితాలను జీవిస్తూ ఉంటాము. ఈ రోగమనే సమస్యతో సరైన తీరులో వ్యవహరించడానికి మనకి రోగము యొక్క పుట్టుక గూర్చి,మూలము గూర్చి మరియు ఉద్దేశ్యం గూర్చిసరైన అవగాహన ఉండాలి.

## సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేస్తుంది

మనకు రోగము, వ్యాధి మరియు బాధ యొక్క మూల మేమిటో తెలిస్తే, మనము ధైర్యము కలిగి స్వతంత్రులుగా స్వస్థతను పొందుకొని మరియు స్వస్థతా పరి చర్యను చేస్తాము. సత్యము అనేది యేసుక్రీస్తు అనే ఒక వ్యక్తిలో ఉంది.

- **యోహాను14:6యేసు నేనేమార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు.**

యేసుక్రీస్తు యొక్క మాటల్లోనూ మరియు పనులలోనూ సత్యము అనేది బయలుపరచబడినది.

- **యోహాను8:32 అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని చెప్పగా;**

## రోగము గూర్చిన ప్రశ్నలు

రోగము యొక్క మూలము,కారణము మరియు ఉద్దేశ్యము గూర్చిన సత్యాలను తెలుసుకోవాలంటే,మనము ముందుగా ఈ క్లిష్టమైన ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవాలి.

## ఇది దేవుని చిత్తమా?

రోగులను స్వస్థపరచడం దేవుని చిత్తమా?

- దేవుడు అందరినీ స్వస్థపరచడం ఆయన చిత్తమని అనే విషయం పైన స్పష్టత లేకపోవడమనేది ఒక పెద్ద ఆటంకంగా ఉంది. సాతాను మనకు విరోధంగా వచ్చి, మన మనస్సులో అనేక సందేహాలను ఉంచుతాడు. ఒకవేళ మనము జాగ్రత్తగా ఉండకపోతే ఆ మనస్సులో ఉన్న సందేహాలు పనిచేయడం ప్రారంభిస్తాయి.

- మనము ఈసందేహాలనుసాంప్రదాయమైన మరియు ఆచారసంబంధమైన ప్రార్ధనలలో వింటాము. ప్రభువా నీ చిత్తమైతే నన్ను స్వస్థపరచు. నీ స్వస్థత తాకిడినీ నన్ను అనుభవించనీ!

- అలాంటి ప్రార్ధనలు ఖచ్చితత్వము లేకుండా మరియు అందరూ స్వస్థత పొందడం దేవుని చిత్తమా! కదా! అనే అనుమానాన్ని కలిగిస్తుంది.

- స్వస్థపరచడం దేవుని చిత్తమనే నిశ్చయత మన ఆత్మలో లేకుండా మనము మన కొరకు గానీ లేదా ఇతరుల కొరకు గానీ,విశ్వాసంతో కూడిన స్వస్థతా ప్రార్ధనను చేయలేము.

- మనము ఈ అనుమానంతో కూడిన ప్రార్ధనను కుష్టు రోగ విషయంలో చూస్తాము. "ప్రభువా,నీ చిత్తమైతే"

- **మార్కు1:39-41 ఆయన గలిలయయందంతట వారి సమాజమందిరములలోప్రకటించుచు,దయ్యములను వెళ్లగొట్టుచు నుండెను. ఒక కుష్ఠరోగి ఆయనయొద్దకు వచ్చి ఆయన యెదుట మోకాళ్లూనినీకిష్టమైతే నన్ను శుద్ధునిగా చేయ గలవని ఆయనతో చెప్పి, ఆయనను వేడుకొనగా;ఆయన కనికరపడి, చెయ్యిచాపి వానిని ముట్టినాకిష్టమే; నీవు శుద్ధుడవు కమ్మని వానితో చెప్పెను.**

ప్రభువు "అయితే"అనే పదాన్ని కొట్టివేసి,"నా చిత్తమే"అని చెప్పారు.

యేసయ్య చేసిన ప్రతీ కార్యము ప్రజలను గూర్చి తండ్రియైన దేవుని చిత్తాన్ని బయలుపరిచింది.

## నేను రోగిగా ఉండడం దేవుని చిత్తమా?

నువ్వు అన్నీ విషయాల కంటే మంచి ఆరోగ్యముతో అను దినము జీవించడము దేవుని చిత్తము.

- **IIIయోహాను1:2 ప్రియుడా, నీ ఆత్మవర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములలోను వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను.**

ఒకవేళ యేసయ్య రోగిని స్వస్థపరిచే రోగులను స్వస్థ పరచడానికి తండ్రియైన దేవుని చిత్తము. రోగులను స్వస్థ పరచడం దేవుడి చిత్తం కాబట్టి నిన్ను స్వస్థపరచడం దేవుని చిత్తము.

మన మంచికే?

## మన జీవితంలో మంచి జరగడానికి (సమస్తము మేలు కొరకే) రోగమనేది ఒక మార్గమా?

సమస్తములో రోగము కూడా ఒకటని అనేకులకు బోధించ బడినది. పౌలు సమస్తము మేలు కొరకే పనిచేస్తుంది అని బోధించాడు.

- ❖ **రోమా8:28 దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్న వని యెరుగుదుము.**

కానీ మరొక తర్జుమాలో ఈ విధంగా ఉంది. దేవుని ప్రేమించు వారికి,అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి,మేలు కలుగుటకై సమస్తములో సమకూడి జరుగు చున్నవని యెరుగుదుము.

ఇక్కడ సమస్తములో మేలు కొరకే సమకూడి జరుగును. ఇక్కడ అన్ని కార్యాలు మేలు కొరకే జరుగుతాయని చెప్పడం లేదు గానీ, అన్ని కార్యాలలో లేదా మన రోగములో దేవుని యొక్క స్వస్థతా శక్తి మన మేలు కొరకై కార్యము చేయును.

## ఆయన కొరకు శ్రమపడడం:

### మనము దేవిని కొరకు శ్రమపడుటలో,రోగమనేది ఒక విధానామా?

- **ఫిలిప్పీయులు1:29 ఏలయనగా మీరు నాయందు చూచి నట్టియు, నాయందున్నదని మీరిప్పుడు విను చున్నట్టియు పోరాటముమీకునుకలిగి యున్నందున**

లేఖానాలను తప్పుగా అర్ధం చేసుకోకుండా ఉండడానికి మనము ఆ లేఖనము యొక్క సందర్భము మరియు నేపథ్యము చూడాలి. ఈ సందర్భములో పౌలు గారు సువార్త నిమిత్తమై చెరసాలలో వేయబడ్డారు.

- **ఫిలిప్పీయులు1:12-14 సహోదరులారా, నాకు సంభవించినవి సువార్త మరియెక్కువగా ప్రబల మగుటకే సమకూడెనని మీరు తెలిసికొనగోరు చున్నాను. ఏలాగనగానా బంధకములు క్రీస్తు నిమిత్తమే కలిగినవని ప్రేతోర్యమను సేనలోని వారి కందరికిని తక్కినవారికందరికిని స్పష్టమాయెను. మరియు సహోదరులైన వారిలో ఎక్కువమంది నా బంధకముల మూలముగా ప్రభువునందు స్థిర విశ్వాసముగలవారై, నిర్భయముగా దేవుని వాక్యము బోధించుటకు మరి విశేషధైర్యము తెచ్చు కొనిరి.**

ఈ యొక్క లేఖనాలను బట్టి పౌలు చెప్పే శ్రమలు,రోగము లేదా వ్యాధిని గూర్చి కాదు గానీ, సువార్త విషయమై శ్రమ పొందడం,బంధించబడటంమరియు హింసించబడడం గూర్చి,

**క్రమశిక్షణకా?**

దేవుడు తన ప్రజలను సరిదిద్దడానికి, క్రమపరచడానికి, శిక్షించడానికి లేదా ఓర్పునుసేర్పడానికి రోగాన్ని పెడతాడా?

ప్రజల పైన వ్యాధిని మరియు రోగాన్ని పెట్టేది. సాతాను కానీ, దేవుడు కాదు.

- **యోబు2:7 కాబట్టి అపవాది యెహోవా సన్నిధినుండి బయలువెళ్లి, అరికాలు మొదలుకొని నడినెత్తివరకు బాధగల కురుపులతో యోబును మొత్తెను.**

ఒక ప్రేమించే, సంరక్షించే మానవ తండ్రి తన కొడుకును క్రమ పరచడానికి క్యాన్సర్ క్రిములు కల్గిన ఇంజక్షన్ ఇస్తాడా? అలాంటప్పుడు పరలోకపు తండ్రి తన పిల్లల పైన వ్యాధిని మరియు రోగాన్ని ఉంచుతాదని ఎలా అనుకుంటాము?

- **యోహాను10:10 దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరిదేనికిని రాడు; గొఱ్ఱలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.**

సాతాను దొంగతనము, నాశనము చేయడానికి వస్తాడు, అంటే వాడు మన ఆరోగ్యాన్ని దొంగతనం చేసి, రోగంతో మరియు వ్యాధితో మనలను నాశనం చేస్తాడు గానీ, యేసయ్య సమృద్ధియైన జీవాన్ని, వ్యాధి, బాధ, నొప్పి మరియు రోగము లేని జీవితాన్ని ఇవ్వడానికి వచ్చారు.

ఆదాము మరియు హవ్వని తను తన స్వరూపంలో సృజించి నప్పుడు వారి నిమిత్తము ఏదైతే ఉద్దేశించాడో ఆ సమస్తాన్ని మానవజాతికి తిరిగి సమకూర్చడానికి ఈ లోకానికి వచ్చి యున్నారు. మరియు పౌలు ముల్లు యొక్క సంగతేమిటి?

## పౌలు శరీరంలో ఉన్న ముల్లు రోగమని బైబిల్ చెబుతుందా?

కొంతమంది లేఖనాలను తప్పుగా అర్థము చేసుకొని,పౌలు శరీరములో ఉన్న ముల్లు ఒక భయంకరమైన కంటి జబ్బని చెప్పారు. అయినప్పటికీ కూడా ఆముల్లు ఒక భయంకర మైన దురాత్మ అని తనని బాధించడానికి మరియు హింసించడానికి పంపబడిన సాతాను యొక్క దూతని పౌలు గారు చెప్పారు.

- **IIకోరంథీయులు12:7 నాకు కలిగిన ప్రత్యక్షతలు బహువిశేషముగా ఉన్నందున నేను అత్యధికముగా హెచ్చి పోకుండు నిమిత్తము నాకు శరీరములో ఒక ముల్లు, నేను అత్యధికముగా హెచ్చి పోకుండు నిమిత్తము, నన్ను నలగగొట్టుటకు సాతాను యొక్క దూతగా ఉంచబడెను.**

బైబిలు గ్రంథములో ఎక్కడా పౌలు గారి శరీరంలో ఉన్న ముల్లు ఒక శారీరక రోగమని చెప్పలేదు.

**మరణాన్ని తీసుకురావడానికి అవసరమా?**

- ❖ దేవుడు మనలను తన ఇంటికి తీసుకుని వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నప్పుడు,మనము రోగముతో చని పోవాలా?
- ❖ మనము అనుదినము ఆరోగ్యంగా జీవించడము దేవుని చిత్తము. అలాంటప్పుడు ఎందుకు అని ఆయన మనలను రోగముతో చనిపోయేటట్లుగా చేస్తాడు?
- ❖ మోషే దీనికి ఒక మంచి ఉదాహరణ ఆయనకి 120 సంవత్సరాల వయస్సులో దేవుడు తన ఇంటికి పిలుచుకునియున్నాడు. తన ఆరోగ్యము ఎంత బాగుంది అంటే తాను కొండనెక్కి దేవుని కలుసుకో గలిగాడు. తన కంటి చూపు గానీ లేదా ప్రకృతి సంబంధమైన బలము గానీ ఏమీ తగ్గలేదు.

- ➢ **ద్వితీయోపదేశకాండము34:7 మోషే చనిపోయి నప్పుడు నూట ఇరువది సంవత్సరముల యీడు గలవాడు. అతనికి దృష్టి మాంద్యములేదు, అతని సత్తువు తగ్గలేదు.**

ఒక వృద్ధుడు రోగంతో ఉంటే,అతడు స్వస్థత పొందడం దేవుని చిత్తము. దేవుని సమయం వచ్చినప్పుడు, దేవుడు ఆయన ఆత్మను పిలుచుకుంటాడు మరియు అతని గుండె కొట్టు కోవడం మానేస్తుంది.

## దేవుడు దీనిని అనుమతిస్తాడా?

దేవుడు రోగాన్ని గానీ లేదా అకాల మరణాన్ని గానీ తన ప్రజల పై అనుమతిస్తాడా?

రోగము గానీ, మరణం గానీ వచ్చినప్పుడు అనేకమంది దేవుని మీద నేరము మోపుతూ "ప్రభువా,ఇది ఎందుకని అనుమతించావు?"

ఆదాము మరియు హవ్వ దేవుని స్వరూపంలో సృష్టింపబడి నప్పుడు వారికి భూమి పై జరిగే వాటన్నింటి పైన సంపూర్ణ అధికారం మరియు ఆధిపత్యం ఇవ్వబడింది.

- **ఆదికాండము1:26 దేవుడు మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము; వారుసముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను.**

ఆదాము మరియు హవ్వ పాపము చేసినప్పుడు వారు కోల్పోయిన అధికారాన్ని,యేసు క్రీస్తు ద్వారా తిరిగి సమ కూర్చబడినది.

- **మత్తయి16:19 పరలోకరాజ్యము యొక్క తాళపు చెవులు నీకిచ్చెదను, నీవు భూలోకమందు దేని బంధించుదువో అది పరలోకమందును బంధింప**

**బడును, భూలోకమందు దేని విప్పుదువో అది పర లోకమందును విప్పబడునని అతనితో చెప్పెను.**

సాతాను యొక్క శక్తి ద్వారా రోగము వస్తుంది, గానీ విశ్వాసులకి శత్రువు యొక్క శక్తి పైన అధికారము ఇవ్వబడి నదని యేసయ్య చెప్పారు.

- **లూకా10:19 ఇదిగో పాములనుతేళ్లను త్రొక్కుటకును శత్రువు బలమంతటిమీదను మీకు అధికారము అను గ్రహించియున్నాను; ఏదియు మీ కెంతమాత్రమును హానిచేయదు.**

ఈ భూమి పైన దేవుడిచ్చిన అధికారాన్ని ఆధిపత్యాన్ని ఉపయోగించకపోవడం వల్ల దేవుడు కాదు గానీ, మనమే సాతానుని మన పైన మరియు మన ప్రియమైన వారి పైన వ్యాధులను, రోగాలను మరియు మరణాన్ని సంభవించే టట్లుగా చేస్తున్నాము.

## వ్యాధి యొక్క మూలాలు

వ్యాధులు మరియు రోగాలన్నీ సాతాను నుండే తప్ప దేవుని నుండి కాదు. అనేక మంది పాపము ద్వారా,అవిధేయతను బట్టి మరియు మంచి ఆరోగ్య, ఆహార, వ్యాయామ మరియు జీవనశైలి నియమాలను పాటించక పోవడం వలన రోగాన్ని (బలహీనతను) కలుగజేయు ఆత్మలని వారిలో పని చేసేట్లుగా అనుమతిస్తున్నారు.

- **ఎఫెసీయులు 4:27అపవాదికి చోటియ్యకుడి;**

మనకి తిరిగి ఇవ్వబడిన అధికారాన్ని ఉపయోగించి, మనము సాతానుని నియంత్రించవచ్చు. మనము బలహీన పరిచే ఆత్మలను,రోగాలను మన యొద్దకు వచ్చినప్పుడు నియంత్రిస్తే అప్పుడవి మనయొద్ద నుండి తొలగిపోతాయి.

- **యాకోబు4:7 కాబట్టి దేవునికి లోబడియుండుడి, అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీ యొద్ద నుండి పారిపోవును.**

విశ్వాసులకి బలహీనపరచు ఆత్మలను వెళ్ళగొట్టి మరియు సమస్తమైన వ్యాధి రోగాలను స్వస్థపరిచే అధికారము ఉంది.

- **మత్తయి10:1 ఆయనతనపండ్రెండుమంది శిష్యులను పిలిచి, అపవిత్రాత్మలను వెళ్లగొట్టుటకును, ప్రతి విధమైన రోగమును ప్రతివిధమైన వ్యాధిని స్వస్థ పరచుటకును, వారికి అధికార మిచ్చెను.**

మనము సాతానుని ఏదైతే అనుమతిస్తున్నామో వాడు దానిని మాత్రమే మనము చేయగలడు. "దేవుడిది జరగడానికి ఎందుకని అనుమతిస్తున్నారు?"అని ప్రశ్న అడిగే బదులు మనము ఇవన్నీ జరగడానికి నేనెందుకు అనుమతిస్తున్నాను అనే ప్రశ్న మనము మనమే వేసు కోవాలి?

**గమనిక:**-ఈ ప్రశ్నకు జవాబును సంపూర్ణంగా అర్ధము చేసుకోవాలంటే ఎ.ఎల్.గిల్ రచించిన విశ్వాసుల యొక్క అధికారము మరియు పరిపాలించుటకై పుట్టియున్నాను అనే పుస్తకాలన్నీ చదవండి.

## మనలను ఓడించడానికి సాతాను రోగాన్ని ఒక ఆయుధంగా ఉపయోగిస్తుంది

### సాతాను యొక్క పతనం

పరలోకములో తిరుగుబాటు చేసిన తర్వాత దేవుడు సాతానుని మరియు వాడి అనుచరులని భూమి పైకి త్రోసి వేశాడు. ఈ సంఘటన గూర్చి మనము చదువుతాం.

- **ప్రకటన12:7-10 అంతట పరలోకమందు యుద్ధము జరిగెను. మిఖాయేలును అతని దూతలును ఆ ఘట సర్పముతో యుద్ధము చేయవలెనని యుండగా; ఆ ఘట సర్పమును దాని దూతలును యుద్ధము చేసిరి గాని గెలువ లేకపోయిరి గనుక పరలోకమందు వారికిక స్థలము లేక పోయెను. కాగా సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాది యనియు సాతాననియు పేరుగల ఆదిసర్పమైన ఆ మహా ఘటసర్పము పడద్రోయబడెను. అది భూమి మీద పడద్రోయ బడెను; దాని దూతలు దానితో కూడ పడద్రోయబడిరి. మరియు ఒకగొప్పస్వరము పరలోకమందు ఈలాగు చెప్పుట వింటినిరాత్రింబగళ్లు మన దేవునియెదుట**

**మన సహోదరుల మీద నేరము మోపువాడైన అప వాది పడద్రోయబడియున్నాడు గనుక ఇప్పుడు రక్షణయు శక్తియురాజ్యమునుమనదేవుని వాయెను; ఇప్పుడుఅధికారముఆయనక్రీస్తు దాయెను.**

## దేవుని స్వరూపంలో ఉన్న మానవుడు

సాతాను పతనం తర్వాత పడద్రోయబడ్డ అదే భూగ్రహం పై దేవుడు మానవుని తన స్వరూపంలో మరియు పోలిక చొప్పున చేశారు. ఆ సమయం వరకు సాతాను పరిపాలించాలి. భూమి పై అధికారము కలిగి యుండడానికి దేవుడు మానవులను సృజించాడు.

- **ఆదికాండము1:26-28దేవుడుమనస్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము; వారు సముద్రపు చేపలను ఆకాశపక్షులను పశువులను సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియుపలికెను. దేవుడు తన స్వరూప మందు నరునిసృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగానువారిని సృజించెను. దేవుడువారినిఆశీర్వదించెను; ఎట్లనగా మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను.**

## మానవుడు ఎందుకొరకు సృష్టించబడ్డాడు

- దేవుని వలె కనబడడానికి
- దేవుని వలె నడవడానికి
- దేవుని వలె మాట్లాడడానికి
- ఈ భూమి పైన అధికారం కలిగి ఉండడానికి
-

## సాతాను నిన్ను ద్వేషిస్తుంది

ఒకసారి సాతాను యొక్క స్థానంలో నిన్ను నీవు ఊహించుకో పరలోకంలో ఒక ఉన్నతమైన స్థానం నుండి వాడు భూమి పైకి త్రోసివేయబడ్డాడు. సర్వోన్నతుని వలె తనను తాను చేసుకోవాలనుకున్న సాతాను ఇప్పుడు దేవుడు తన స్వరూపమందు మరియు తన పోలిక చొప్పున చేయబడు తున్న మానవసృష్టిని బహుక్రోధముతో మరియు ద్వేషముతో చూస్తూ ఉన్నాడు. దేవుడు మానవుడికి సాతాను పరిపాలన చేస్తున్న అంతటి పై అధికారము యిచ్చి యున్నాడు.

సాతాను ప్రతీసారి స్త్రీ పురుషులను చూసినప్పుడు,అతడు ఎంతగానో ద్వేషించే దేవుడు అతనికి జ్ఞాపకం వస్తున్నాడు. ఒక మానవుడు దేవుని వలె పనిచేయడం చూసినప్పుడు అతనికి కోపము/ద్వేషము మరింత పెరుగుతుంది. ఆ ద్వేషము బట్టి అతడు దొంగతనం చేయాలి,నాశనం చేయాలి మరియు హత్య చేయాలని స్పందిస్తున్నాడు.

అపోస్తుడైన పౌలు రాస్తూ,

➢ **యోహాను10:10 దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరిదేనికిని రాడు; గొఱ్ఱలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.**

మనము ఈ భూమి పైన దేవుని ప్రతినిధులమని సాతానుకి తెలుసు. మనము యేసుక్రీస్తు యొక్క శరీరం కాబట్టి, మనల్ని ఓడించడమే సాతానుకి ఉన్న గొప్పఆశ. (ఎన్నటికీ తీరని ఆశ).

## సాతాను యొక్క బాధితుడిగా ఉన్న మానవుడు

నష్టము,మరణము మరియు నాశనమనేది ఎప్పుడూ సాతాను యొక్క క్రియలే. ఆదాము మరియు హవ్వ పడి పోయిన 4,000 సంవత్సరాల వరకూ మానవజాతి అంతా సాతాను యొక్కబానిసత్వంలోబాధించబడుతూ జీవించారు.

➢ అధికారంలో నడవడానికి సృష్టించబడ్డ మానవుడు ఇప్పుడు కుంటి వానిగా,మరియు గ్రుడ్డి వానిగా త్రోవ ప్రక్కకుంటున్నాడు.

- నీతిమంతురాలుగా నడవలసిన స్త్రీ,ఇప్పుడు కుంటిదై నొప్పితో మరియు అవమానంతో తన తలను సిగ్గుతో వంచుకుంది.

- దేవుని వలె కనబడడానికి ఆయన పోలికలో చేయబడిన స్త్రీ పురుషులు ఇప్పుడు వారి ముఖాలు కుష్ఠ రోగముతో తినివేయబడి వికారముగా మారాయి.

- మానవజాతిని బానిసత్వం నుండి మరియు వ్యాధి,బాధ మరియు రోగం యొక్క బాధ నుండి విడిపించడానికి యేసయ్య వచ్చారు.

మనము సాతాను యొక్క బాధ నుండి విడిపించబడాలని దేవుడు కోరుకుంటున్నాడు. మనము పాప బానిసత్వము నుండి విడిపింపబడి,మంచి జీవితాన్ని జీవించాలనేదే దేవుని యొక్క ఉద్దేశ్యం.

వ్యాధులు మరియు రోగాలకు మూలము సాతాను కానీ, దేవుడు కాదు.

## మీ పునఃరాలోచనకై కొన్ని ప్రశ్నలు

1. మీరు స్వస్థత పొందుకోవడం మరియు ఇతరులకి స్వస్థత పరిచర్యను చేయడం దేవునికి ఎందుకని ప్రాముఖ్యము?

2. మనలకు ఎంతగానో ప్రేమించే మన పరలోకపు తండ్రి,తన స్వంత కుమారుల జీవితంలో రోగాన్ని ఉంచుతారా?వీటిని లేఖనాలతో వివరించండి?

3. ఒకవేళ మీరు సాతాను అయి మరియు దేవుడి మీద ఉన్న కోపాన్ని తన బిడ్డల పైన చూపించాలి అని అనుకుంటే,మీరు చేసే కార్యాలను రాయండి?

4. యేసయ్య మనలను విడిపించడానికి వచ్చారు. మీరు మీ శరీరంలో రోగంతో కలిసి జీవించాలని అని అనుకుంటే దానికి గల కారణాలేమిటో తెలియ జేయండి?

***

# పాఠము-2

# మన విమోచనలో ఉన్న స్వస్థత

యేసయ్య తన సిలువ శ్రమలు, మరణము మరియు పునరుత్థనం ద్వారా మన స్వస్థతకు కావలసిన వాటిన్నంటిని ఆయన సమకూర్చాడు. ఈసత్యాన్ని సాతాను క్రైస్తవుల నుండి దాయడానికి చాలా కష్టపడు తున్నాడు. యేసయ్య మన రక్షణను ఇచ్చారని మనం నమ్ము చున్నాము. కానీ, స్వస్థత అనేది కొంతమంది ప్రజల నిమిత్తము దేవుని సార్వభౌమ చిత్తమని మరికొందరు అది సంఘము నాటికి పరిమిత మని నమ్ముచున్నారు.

"ఆయన మన అతిక్రమములు నిమిత్తము గాయపరచ బడ్డాడు." ఈ సత్యాన్ని మనందరము అంగీకరిస్తాము గానీ, "అతను పొందిన దెబ్బల ద్వారా మనకు స్వస్థత" అనే సత్యాన్ని మనము విస్మరిస్తాము. విచిత్రమేమంటే ఈ రెండు విషయాలు ఒకే వనచంలో ఉన్నాయి.

- **యెషయా53:5 మన యతిక్రమక్రియలనుబట్టి అతడు గాయపరచబడెను మన దోషములనుబట్టి నలుగగొట్ట బడెను మనసమాధానార్థమైన శిక్షఅతనిమీద పడెను అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగు చున్నది.**

దేవుడు మనతో ఒక నిబంధన చేసియున్నాడు,మరియు ఆ నిబంధనలో స్వస్థత కూడా ఇమిడియుంది. దేవుని వాక్యంలో ఉన్న పోలికలను మరియు సాదృశ్యాలను చదువుట ద్వారా మనము దేవుని ప్రణాళికలోని గొప్ప విషయాలను తెలుసుకుంటాము. పాతనిబంధనలో బయలు పరచబడిన సాదృశ్యాలు మరియు పోలికలన్నీ, క్రొత్త నిబంధనలో యేసుక్రీస్తు అనే వ్యక్తిని మరియు పనులను చూపిస్తూ ఉండి. ఇశ్రాయేలు ప్రజలని వొగుప్తుబానిసత్వం నుండి విడిపించి ఎర్రసముద్రం దాటించదమనేది మనలను మన పాపపు బానిసత్వము నుండి విడిపించడానికి సాదృశ్యంగా ఉంది.

## నిబంధన

నిబంధన అనేది రెండు గుంపుల మధ్య లేదా ఇద్దరు వ్యక్తుల వ్యక్తుల మధ్య లేదా దేవునికి మరియు తన ప్రజలకి మధ్య జరిగిన కట్టుబడితో కూడిన ఖచ్చితమైన ప్రమాణము.

ఆ ఇశ్రాయేలు ప్రజలు ఎర్రసముద్రం దాటిన వెంటనే దేవుడు వారితో స్వస్థతలో కూడిన నిబంధన చేసి వారికి తనను తాను స్వస్థపరిచే వాడిగా బయలుపరచుకున్నాడు.

- **నిర్గమకాండం15:26 మీదేవుడైనయెహోవా వాక్కును శ్రద్ధగావిని ఆయన దృష్టికి న్యాయమైనదిచేసి, ఆయన ఆజ్ఞలకువిధేయులైఆయనకట్టడలన్నిటినిఅనుసరించి నడచినయెడల,నేనుఐగుప్తీయులకు కలు**

ఇక్కడ హెబ్రీ పదమైన "యెహోవా రాఫా" అనే నామము ఉపయోగించబడినది. నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే, లేదా ని వైద్యుడనైనా దేవుడను నేనే అని అర్థము.

## దేవుని యొక్క నిబంధన పేర్లు

యెహోవా అనేది దేవుని యొక్క విమోచనను తెలియజేయు నామము. తనను తాను బయలుపరచుకునే స్వయం భవుడు (తన ఉనికికి కారణం తనలోనే ఉంది) అని అర్థము.

- **యెహోవా –షమ్మా**
  - ప్రభువు ఇక్కడ ఉన్నారు.

    **యెహెజ్కేలు48:35దాని కైవారము పదునెనిమిదివేల కొలకఱ్ఱల పరిమాణము. యెహోవా యుండు స్థలమని నాట నుండి ఆ పట్టణమునకు పేరు.**

- **యెహోవా –షాలోమ్**
  - సమాధాన ప్రభువు

    **న్యాయాధిపతులు6:23-24 అప్పుడు యెహోవానీకు సమాధానము,భయపడకుము,నీవుచావవనిఅతనితో సెలవిచ్చెను. అక్కడగిద్యోనుయెహోవానామమునబలి పీఠముకట్టి, దానికి యెహోవా సమాధాన కర్తయను పేరు పెట్టెను. నేటివరకు అది అబీ యెజ్రీయుల ఒఫ్రాలో ఉన్నది.**

- **యెహోవా-రాఫా**
  - యెహోవా నా కాపరి

    **కీర్తన23:1 యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు.**

- **యెహోవా –జైయిరే**
  - సమకూర్చే దేవుడు

    **ఆదికాండము22:13-14 అప్పుడు అబ్రాహాము కన్ను లెత్తి చూడగా పొదలో కొమ్ములు తగులుకొని యున్న ఒక పొట్టేలు వెనుక తట్టున కనబడెను. అబ్రాహాము వెళ్లి ఆ పొట్టేలును పట్టుకొని తన కుమారునికి మారుగా పెట్టి దహనఅబ్రాహాము ఆ చోటికి యెహోవా యీరే అను పేరు పెట్టెను. అందుచేతయెహోవా పర్వతము మీద చూచుకొనును అని నేటి వరకు చెప్పబడును.**

- **యెహోవా-నిస్సీ**
  - ప్రభువు మన విజయము లేదా నాయకుడు లేదా ధ్వజము

    **నిర్గమకాండం17:12-15మోషే చేతులు బరువెక్కగా వారు ఒక రాయి తీసికొని వచ్చి అతడు దానిమీద కూర్చుండుటకై దానివేసిరి. అహరోనుహూరులు ఒకడు ఈ ప్రక్కను ఒకడు ఆ ప్రక్కను అతని చేతులను ఆదుకొనగా అతని చేతులు సూర్యుడు అస్తమించు వరకు నిలుకడగాఉండెను. అట్లు యెహోషువ కత్తివాడి చేతఅమాలేకురాజునుఅతనిజనులనుగెలిచెను. అప్పుడు యెహోవా మోషేతో నిట్లనెనునేను అమాలేకీయుల పేరు ఆకాశముక్రింద నుండకుండ బొత్తిగా తుడిచివేయుదును**

**గనుక జ్ఞాపకార్థముగా గ్రంథములో దీని వ్రాసి యెహోషువకు వినిపింతరువాత మోషే ఒక బలిపీఠమును కట్టి దానికి యెహోవా నిస్సీ అని పేరు పెట్టి**

- **యెహోవా –సిద్కేను**
  - ప్రభువే మన నీతి

    **యిర్మీయా23:6 అతని దినములలో యూదా రక్షణ నొందును, ఇశ్రాయేలు నిర్భయముగా నివసించును, యెహోవా మనకు నీతియని అతనికి పేరు పెట్టుదురు.**

- **యెహోవా –నఖ్ఖా**
  - నిన్ను కొట్టిసరిచేయువాడనైనయెహోవాను

    **యెహెజ్కేలు:7:9 యెహోవానగు నేనేనిన్ను మొత్తు వాడనై యున్నానని నీవెరుగునట్లు నీ యెడల కటాక్ష ముంచకయు కనికరముచూపకయునుందును,నీ ప్రవర్తన ఫలము నీవనుభవింపజేసెదను,నీహేయ కృత్యములు నీ మధ్యనుండనిత్తును.**

- **యెహోవా –రాఫా**
  - స్వస్థపరిచే దేవుడు

    **నిర్గమకాండం15:26 మీ దేవుడైన యెహోవా వాక్కును శ్రద్ధగా విని ఆయన దృష్టికి న్యాయమైనది చేసి, ఆయన ఆజ్ఞలకు విధే యులై ఆయన కట్టడలన్నిటిని అనుసరించి నడచినయెడల, నేను ఐగుప్తీయులకు కలు;**

ఈ నిబంధనను దేవుడు కొట్టివేసినట్లుగా ఎక్కడా రాయబడ లేదు. మన బైబిలు గ్రంథంలో ఎక్కడా నేను వారిని స్వస్థపరిచే దేవుడిగా ఉన్నాను అని ఎక్కడా చూడము లేదా నీకు రోగాన్ని కలుగజేసే దేవుడిగా నేనున్నాను అని కూడా ఎక్కడా చూడము.

దేవుడు ఎన్నటికీ మారాడు. నిన్న నేడు నిరంతరం ఆయన మనలను స్వస్థపరచువాడు గానే ఉన్నారు!

## స్వస్థత కొరకై నిబంధనతో కూడిన వాగ్ధానం

దేవుడు తన ప్రజలకు స్వస్థతను ఇస్తాడని నిబంధనతో చేసిన వాగ్ధానము యొక్కప్రత్యక్షతయే యెహోవా రాఫా అను నామము.

దావీదు ప్రకారము ఇశ్రాయేలు ప్రజలు యెహోవా రాఫా అనే ఈ ప్రత్యక్షతను ఎంతగా నమ్మి విశ్వసించారు. అంటే అక్కడఉన్నప్రజలందరూసంపూర్ణఆరోగ్యాన్ని ఆస్వాధించాడు.

- **కీర్తనలు105:37 అక్కడనుండి తన జనులను వెండి బంగారములతో ఆయన రప్పించెను వారి గోత్రములలో నిస్సత్తువచేత తొట్రిల్లు వాడొక్క డైనను లేకపోయెను.**

ఇశ్రాయేలీయులు పాపము చేసినప్పుడు వారి ఆరోగ్యం క్షీణించింది. మరల వారు పశ్చాతాపపడి,లెవీయులు బలులు అర్పించిన తర్వాత దేవుడు మరలా వారికి యెహోవా రాక నా ప్రేమను కనపరిచారు. నేడు మనము విమోచన కార్యము యొక్క శుభవార్తను మరియు యేసుక్రీస్తు యొక్క

ప్రాయ శ్చిత్తము గూర్చి చెబుతూ ఉంటాము. రోగము కొరకు కూడా మనకి అదే వాగ్దానము ఇవ్వబడినది.

# యెషయా చెప్పిన మాట

## స్వస్థపరిచే విమోచకుడు

400 సంవత్సరాల ముందు అవిశ్వాసపు హెబ్రీ పండితులు యెషయా 53వఅధ్యాయము వాస్తవ యూదుల లేఖనాలలోది కాదని నిరూపించడానికి ప్రయత్నం చేశారు. అయినప్పటికీ 1947లో కుద్రూను గుహల్లో రాత చుట్టలు దొరికినప్పుడు యెషయా గ్రంథము మాత్రమే ప్రారంభము నుండి పాతము వరకు ఉంది. 53వ అధ్యాయంలో ఉన్న యేసుక్రీస్తు ప్రవచనమంతా అందులో ఉంది.

## ఎవరు నమ్ముతారు?

యెషయా రాస్తూ- **యెషయా53:1 మేము తెలియజేసిన సమాచారము ఎవడు నమ్మెను? యెహోవా బాహువు ఎవనికి బయలుపరచబడెను?**

“ఎవరు ఆ విషయాన్ని నమ్మారు?”మనం ఈ విషయాన్ని చదువుతూ ఉండగా మనము ఒక నిర్ణయము తీసుకో వచ్చు.

మనము ఈ విషయాన్ని నమ్మి అందులో ఉన్న ఆశీర్వదాలన్నింటినీ అనుభవించవచ్చు లేదా ఆశీర్వదాలను నమ్మిక ఆశీర్వాదాలన్నింటినీ విడిచిపెట్ట వచ్చును.

**మన దేవుడు ఎంత శక్తిమంతుడు?**

- **యెషయా53:1మేము తెలియజేసిన సమాచారము ఎవడు నమ్మెను? యెహోవా బాహువు ఎవనికి బయలుపరచ బడెను?**

ఈ విషయాన్ని నమ్మిన వారికి,యెహోవా,యొక్క హస్తము బయలుపరచబడినది. ఇక్కడ యెహోవా హస్తము ఆయన యొక్క బలమైన శక్తిని చూపిస్తుంది.

మన మట్టుకు మనము ఈ ప్రశ్నను అడుక్కోవాలి. "నా దేవుడు ఎంత శక్తిమంతుడు?"
యెషయా మన కొరకు యెహోవా శక్తిని వివరించారు.

- **యెషయా45:12 భూమిని కలుగజేసినవాడను నేనే దాని మీదనున్న నరులను నేనే సృజించితిని నా చేతులు ఆకాశములను విశాలపరచెను వాటి సర్వ సమూహమునకు నేను ఆజ్ఞ ఇచ్చితిని.**

ఆ తర్వాత యెషయా యెహోవా యొక్క చేతి గురించి మరియు ఆయన కాలము గూర్చి రాశాడు.

- **యెషయా59:1 రక్షింపనేరకయుండునట్లు యెహోవా హస్తము కురుచకాలేదు విననేరక యుండునట్లు**

**ఆయన చెవులు మందము కాలేదు మీ దోషములు మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను**

దేవుడు సర్వశక్తిమంతుడు! ఆయన తన చేతలను చాచి పరలోకాన్ని వైశాల్యపరిచాడు. యేసయ్య శరీరంలో బయలుపరచబడిన దేవునిగా తనచేతులను చాచి రోగులను స్వస్థపరిచాడు. ఆయన హస్తము బయలు పరచబడినది మరియు మనల్ని రక్షించి మరియు స్వస్థపరచకుండా ఆయన హస్తము కురచకాలేదు.

## ప్రత్యక్షత

ఈ ప్రత్యక్షతను సంపూర్ణంగా నమ్మేవారు దీనిని ఎందు కుంటారు. వారు వారి పక్షాన రక్షణ కొరకు దేవుడు చేసిన విమోచనా కార్యములో స్వస్థత కూడా భాగమై ఉంది. అదీ మన రక్షణలో భాగమై ఉంది.

ఒక అసాధారణమైన ప్రత్యక్షత ద్వారా దేవుని యొక్క సత్యము మన ఆత్మలో వెలిగించబడుతుంది. ప్రత్యక్షత అనేది ఆలోచనతో గానీ బుద్ధి మరియు మేధస్సుతో వచ్చేది కాదు. "ప్రత్యక్షత" అనే పదాన్ని చూడండి.

- **యెషయా53:1మేము తెలియజేసిన సమాచారము ఎవడు నమ్మెను? యెహోవా బాహువు ఎవనికి బయలు పరచబడెను?**

రచించబడిన దేవుని వాక్యానికి 'లోగోస్'అనే అర్థము ఉంది. దేవుడు తన వాక్యంలోని కొంత భాగాన్ని మన యొద్దకు తీసుకుని వచ్చినప్పుడు,అది 'రేమా'అవుతుంది.

'రేమా'అనే గ్రీకు పదమునకు "ఒక వ్యక్తిగతమైన మాట" లేదా "ప్రత్యక్షత" మన ఆత్మలో పరిశుద్ధాత్మ ద్వారా మాట్లాడబడుతుంది.

అనేక మార్లు మనము దేవుని వాక్యాన్ని చదువుతూ మరియు ధ్యానం చేస్తూ ఉండగా "వెలుగు వెల్లినట్లుగానే" ఒక సత్యము మనము అరవాలి అని అనుకుంటాము. దేవుడు నా బైబిలు గ్రంథములో ఈ వచనాన్ని(నూతనమైన వచనాన్ని ) పెట్టినట్లుగా ఉంటుంది. ఈ జవాబు కొరకే నేను ఇన్ని సంవత్సరాలుగా ఎదురు చూస్తూ ఉన్నాను. ఈ వచనాన్ని ఇంతకు ముందు ఎప్పుడూ ఈ తిరుకో అర్థము చేసుకోలేదు.

దేవుడు మన ఆత్మలో ఆ సత్యాన్ని బయలు పరిచాడు. గోవాక్కు మన ఆత్మలో రేమా వాక్కు అవుతుంది. ఆ క్షణములోనే ఈ సంఘటన జరిగిన వెంటనే మన ఆత్మలో విశ్వాసం విడుదలై,యేసుక్రీస్తు ఎప్పుడో అనుగ్రహించిన స్వస్థతను ఆ క్షణములో పొందుకుంటాము.

- **రోమా10:17 కాగా వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును.**

యెషయా చెప్పిన మాటలను మరల మనం చదివితే

- యెషయా53:3 అతడు తృణీకరింపబడినవాడును ఆయెను మనుష్యులవలన విసర్జింపబడినవాడును వ్యసనాక్రాంతుడుగాను వ్యాధి ననుభవించినవాడు గాను మనుష్యులు చూడనొల్లనివాడుగాను ఉండెను. అతడు తృణీకరింపబడినవాడు గనుక మనము అతనిని ఎన్నికచేయకపోతిమి.

నిశ్చయముగా ఆయన మన

- యెషయా53:4-7 నిశ్చయముగా అతడు మన రోగములనుభరించెనుమనవ్యసనములనువహించెను అయినను మొత్తబడినవానిగాను దేవుని వలన బాధింపబడినవానిగాను శ్రమనొందినవాని గాను మన మతనిని ఎంచితిమి.మన యతిక్రమ క్రియలను బట్టి అతడు గాయపరచబడెను మన దోషములను బట్టి నలుగగొట్టబడెను మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది. మనమందరము గొఱ్ఱలవలె త్రోవ తప్పిపోతిమి మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను యెహోవా మన యందరి దోషమును అతనిమీద మోపెను. అతడు దౌర్జన్యము నొందెను బాధింపబడినను అతడు నోరుతెరవలేదు వధకు తేబడు గొఱ్ఱ పిల్లయు బొచ్చు కత్తిరించువానియెదుట గొఱ్ఱయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరువలేదు.

ఈ 4వ వచనము "నిశ్చయముగా" అనే పదముతో ప్రారంభించబడినది. "నిశ్చయత" అంటే ఏమిటి? "పెట్ స్టార్" నిఘంటవు బట్టి దాని అర్ధం ఏమిటంటే

- నిశ్చయత లేదా నమ్మకము కలిగి
- సందేహము పడకుండా
- సంకోచము లేకుండా
- ప్రశ్నించకుండా
- ఖచ్చితంగా
- విశ్వసించమని నొక్కి వక్కానిస్తూ చెప్తూ

## యేసుక్రీస్తు యొక్క శ్రమలు

ఈ యొక్క లేఖనాలను ఆంప్లిఫయిడ్ బైబిల్ వర్షన్ లో చక్కగా వివరించారు.

- **యెషయా53:4-5 నిశ్చయముగా అతడు మన రోగములనుభరించెనుమనవ్యసనములనువహించెను అయినను మొత్తబడినవానిగాను దేవుని వలన బాధింపబడినవానిగాను శ్రమనొందిన వాని గాను మనమతనినిఎంచితిమి. మన యతిక్రమక్రియలను బట్టి అతడు గాయపరచ బడెను మన దోషములను బట్టి నలుగగొట్టబడెను మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగు చున్నది.**

యెషయా వ్రాస్తూ, నిశ్చయముగా ఆయన మన రోగాన్ని, బలహీనతను,నిరాశను భరించెను మరియు మన దుఃఖాన్ని, బాధను భరించెను. ఈ కొన్ని వచనాలు మనకి ధైర్యాన్ని మరియు నిశ్చయతను ఇస్తుంది. నిశ్చయంగా యేసయ్య మన పాపాలను భరించారు. కాబట్టి మనం వాటిని భరించాల్సిన అవసరము లేదు. అదే విధంగా ఆయన మన వ్యాధులని, రోగాలని మరియు బాధని భరించాడు. కాబట్టి మనం వాటిని భరించాల్సిన అవసరం లేదు.

**యెషయా చెప్పేది ఏమిటి?యేసయ్య ఏమి భరించారు?**

- మన చింత –రోగం,బలహీనత,నిరాశ
- మన దుఃఖం –నొప్పి
- మన అతిక్రమం –అపరాధాలు
- మన సమాధాన మరియు మంచి జీవితం
- మన స్వస్థత మరియు పరిపూర్ణమవ్వడం.

**“అతడు పొందిన దెబ్బల ద్వారా నేను స్వస్థతను పొందాను”** అని ధైర్యంగా చెప్పవచ్చు. ఆయన మన పాపాలు భరించాడు. కాబట్టి మనం వాటిని ఇంకా భరించక్కరలేదు అని ఎంత ఖచ్చితంగా అయితే నమ్ముచున్నమో,అదే రీతిగా ఆయన మన వ్యాధులని బాధలని మరియు నొప్పిని భరించాడు. కాబట్టి మనం వాటిని భరించాల్సిన అవసరము లేదు.

## మనకి బదులుగా యేసయ్య

మన విమోచన కార్యములో యేసయ్య మనకి బదులుగా శిక్ష అంతటినీ,భరించారు. ఆయన మన స్థానాన్ని తీసుకొని, మనకి బదులుగా మన పాపాలని భరించలేదు గానీ,పాపము వల్ల కలిగే ప్రతిఫలన్నంతటినీ కూడా ఆయనే భరించాడు.

- **Iపేతురు2:24మనము పాపముల విషయమై చని పోయి, నీతివిషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మనపాపములను మ్రానుమీద మోసి కొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి.**

యేసయ్య సిలువలో మేకులు కొట్టబడక ముందు ఆయన కొరడాలలో బాధించబడ్డారు.

- **మత్తయి27:26 అప్పుడతడు వారు కోరినట్టు బరబ్బను వారికి విడుదల చేసి, యేసును కొరడాలతో కొట్టించి సిలువవేయనప్పగించెను.**

కొరడాల వల్ల ఆయన శరీరాన్నంతా ముక్క ముక్కలుగా చీల్చబడినది. ఆయన వ్యాధి,బాధ,రోగము యొక్క నొప్పి నంతటినీ తన శరీరములో భరించియున్నారు.

మన పక్షాన ఆయన చేసిన విమోచనా కార్యము పాపానికి ప్రాయశ్చిత్తము చెల్లించడము మాత్రమే కాదు గానీ పాపము వల్ల వచ్చే భౌతికమయిన శ్రమను అనుభవించ కుండా చేసింది.

### స్వస్థత- విమోచన కార్యములోని భాగము

విమోచన యొక్క సంపూర్ణ ప్రత్యక్షత రెండు విషయాలను తెలియజేస్తుంది.

- యేసయ్య మన రక్షకుడని నమ్ముట ద్వారా నిత్యమైన రక్షణ పొందుకుంటాము. యేసయ్య మనలను స్వస్థ పరిచే వాడని నమ్ముట ద్వారా మన శరీరములో ఆరోగ్యాన్ని/స్వస్థతను పొందుకుంటాము.

పతనమైన మానవ జాతిని దేవుని విమోచన ప్రణాళికలో స్వస్థత అనేది భాగంగా ఉందని క్రైస్తవులు గుర్తించాలి. యేసయ్య ఈ లోకానికి వచ్చినప్పుడు ఆయన మన పాపాల కొరకు,మరియు స్వస్థత కొరకు కూడా వెలను చెల్లించారు. మానవుడు సంపూర్ణమైన ఆరోగ్యాన్ని-భౌతికంగా, మానసికంగా మరియు భావోద్రేకపరంగా కూడా ఆనందించాలనేదే దేవుని ఉద్దేశ్యమై ఉంది. వీటన్నింటి యొక్క సంపూర్ణ లాభాలు పొందుకోవాలనుకుంటే వీటిని గూర్చి అవగాహన కలిగి దేవుని వాక్యం పైన విశ్వాసం ఉంచి వీటిని పొందుకోవాలి.

## విశ్వాసము (వర్సెస్ –పోటీగా) మన భాగాలు

### భావాల పైన ఆధారపడడం

స్వస్థత పొందుకోకుండా ఆటంకపరిచే ఒక పెద్ద ఆటంకం మన భావాల పైన ఆధారపడడమే. కొన్నిసార్లు ఇతరులు స్వస్థత

పొందడం ద్వారా మన విశ్వాసము విడుదల అయినప్పటికీ స్వస్థత నిమిత్తము మన విశ్వాసము దేవుని వాక్యము పైన ఆధారపడియుండాలి. అసలు వాక్యము ఏమి చెప్తుందో మనకు తెలియాలి.

యెషయా గ్రంథాన్ని మరల మనము చూస్తే

- **యెషయా53:1 మేము తెలియజేసిన సమాచారము ఎవడు నమ్మెను? యెహోవా బాహువు ఎవనికి బయలు పరచబడెను?**

ఈ ప్రశ్నకు మనలో మనం జవాబు చెప్పుకోవాలి. నేను దేవుని వాక్యాన్ని నమ్ముచున్నానా?

- నాకు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.
- నేను డాక్టరు రిపోర్టును నమ్ముచున్నానా?లేదా దేవుని రిపోర్టును నమ్ముచున్నానా?
- నేను నా సాంప్రదాయాలను/ స్థితిగతులను నమ్ము చున్నానా? లేదా దేవుడు మాట్లాడిన మాటను నా ఆత్మలో బయలుపరచబడిన మాటను నమ్ముచున్నానా?

మనం దేవుని వద్ద నుండి ఒక రేమా వాక్కును పొందుకుంటే మన ఆత్మలో విశ్వాసము గంతులు వేస్తుంది. డాక్టరు రిపోర్టు ఏమి చెప్పినా మన సాంప్రదాయాలు/ అనుభవిస్తున్న పరిస్థితులు లేదా గత కాలపు అనుభవాలు ఎలా ఉన్నప్పటికీ కూడా మనలో విశ్వాసం వచ్చి,ఆ విశ్వాసముతో దేవుడు తన వాక్యములో చెప్పిన దానిని నమ్ము తుంటాము.

క్రింద ఇవ్వబోయే పోలికలో మీరు ఒక గ్రాఫు పద్ధతిలో,భావాల మీద కలిగిన విశ్వాసానికి మరియు దేవుని వాక్యము పై కల్గిన విశ్వాసానికి మధ్య వ్యత్యాసాన్ని చూస్తారు.

## విశ్వాసము ద్వారా స్వస్థత

విశ్వాసము ద్వారా స్వస్థత –మనం దేవుని వాక్యాన్ని చదువుతూ, దానిని నమ్మి,ఆ ప్రకారము చేయుచున్నప్పుడు స్వస్థత పొందుతాము.
పౌలు రోమీయులకు రాస్తూ,

- **రోమా3:3-4 కొందరు అవిశ్వాసులైననేమి? వారు అవిశ్వాసులై నందున దేవుడు నమ్మతగినవాడు కాక పోవునా? అట్లన రాదు. నీ మాటలలో నీవు నీతి మంతుడవుగా తీర్చబడునట్లును నీవు వ్యాజ్యె మాడునప్పుడు గెలుచునట్లునుఅని వ్రాయబడిన ప్రకారము ప్రతి మనుష్యుడును అబద్ధికుడగును గాని దేవుడు సత్యవంతుడు కాక తీరడు.**

దేవుడు నమ్మదగినవాడు. ఆయన తాను చేసిన స్వస్థత వాగ్ధానాన్ని నెరవేర్చడానికి సిద్ధంగా ఉన్నారు. మనము మన స్వస్థతను పొందుకోవడానికి చేయాల్సిదంతా కేవలము నమ్మడమే.

- “అతడు పొందిన దెబ్బల ద్వారా నేను స్వస్థత పొందాను”.
- “అతడు పొందిన దెబ్బల ద్వారా నేను స్వస్థత పొందాను.”

## దేవుడు చెప్పాడు కాబట్టి నేను రక్షణ పొందాను!

"కొన్నిసార్లు, నేను రక్షణ పొందాను అని నాకు అనిపించదు- కానీ నేను దేవుని వాక్యాన్ని నమ్ముచున్నాను కాబట్టి నేను రక్షణ పొందాను."

- **Iయెహాను5:13 ఆయన ఎవడో స్వస్థతనొందినవానికి తెలియలేదు; ఆ చోటను గుంపు కూడియుండెను గనుక యేసు తప్పించుకొనిపోయెను.**

## దేవుడు చెప్పుచున్నాడు కాబట్టి నేను స్వస్థత పొందాను!

కొన్నిసార్లు నేను స్వస్థత పొందాను అని నాకు అనిపించదు- కానీ నేను దేవుని వాక్యాన్ని నమ్ము చున్నాను. కాబట్టి నేను స్వస్థత పొందానని నాకు తెలుసు.

- **యెషయా53:5 మన యతిక్రమక్రియలనుబట్టి అతడు గాయపరచబడెను మన దోషములనుబట్టి నలుగ గొట్టబడెను మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది.**

మనము చూచే దానిని బట్టి లేదా అనుభవించే దానిని బట్టి కాదు గానీ,మనకి న్యాయపూర్వకంగా చెందిన వాటిని మనము విశ్వాసంతో స్వీకరించాలి. ఇతరుల యొక్క అవిశ్వాసము మన స్వస్థతను దొంగిలించేటట్లుగా మనము అనుభవించకూడదు.

**కొంతమంది ఈ విధంగా అంటారు.**

- అందరూ స్వస్థత పొందడం దేవుని చిత్తమైతే ఇకను ఎందుకని ప్రజలందరూ స్వస్థత పొందలేదు.

**మనము కూడా అడగవచ్చు.**

- ప్రజలందరూ రక్షించబడడం దేవుని చిత్తమైతే

**ఎందుకని ప్రజలందరూ రక్షింపబడలేదు?**

- ఈ రెండు ప్రశ్నలకీ ఒకటే జవాబు
- వారునమ్మాలి.

మనము దేవుని వాక్యమందలి విశ్వాసముతో రక్షించబడ తాము అదే విధంగా దేవుని వాక్యమందలి విశ్వాసముతోనే స్వస్థత పొందుతాము.

## స్వస్థత అనేది విమోచనలో భాగమని అపోస్తులు నమ్మారు

అపోస్తులు రోగులను స్వస్థపరచి మరియు ఈ ప్రేరణతో కూడిన విషయాలను రాయడం బట్టి వారు తమ పనుల ద్వారా,స్వస్థత అనేది విమోచనలో భాగమని నమ్మారు.

### మత్తయి నమ్మాడు

యెషయా ప్రవక్త ప్రవచించిన దేవుని వాక్యాన్ని మత్తయి నమ్మాడు.

- **మత్తయి8:16-17 సాయంకాలమైనప్పుడు జనులు దయ్యములు పట్టిన అనేకులను ఆయనయొద్దకు తీసికొని వచ్చిరి. ఆయన మాటవలన దయ్యములను వెళ్ళగొట్టి రోగులనెల్లను స్వస్థపరచెను. అందువలన ఆయనే మన బలహీనతలను వహించు కొని మన రోగములను భరించెనని ప్రవక్తయైన యెషయాద్వార చెప్పబడినది నెరవేరెను.**

- **యెషయా53:4 నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను మన వ్యసనములను వహించెను అయినను మొత్తబడినవానిగాను దేవుని వలన బాధింపబడినవానిగాను శ్రమనొందిన వాని గాను మనమతనిని ఎంచితిమి.**

## పేతురు నమ్మాడు

పేతురు యెషయా చెప్పిన ప్రవచన మాటలు నమ్మారు.

- **Iపేతురు2:22 ఆయన పాపము చేయలేదు; ఆయన నోటను ఏ కపటమును కనబడలేదు.**

యేసుక్రీస్తు యొక్క పునరుత్థానం తర్వాత,అతడు దేవుని మాటను నమ్మి తన పరిచర్యలో మొట్టమొదటి సారిగా ఒక మనిషిని స్వస్థపరిచెను.

- **అపోస్తులు3:6 అంతట పేతురువెండి బంగారములు నా యొద్దలేవు గాని నాకు కలిగినదే నీ కిచ్చు చున్నాను; నజరేయుడైన యేసు క్రీస్తు నామమున నడువుమని చెప్పి;**

కుంటివాడు వలె మనము కూడా దేవుని వాక్యము నిజమని నమ్మాలి.

## దేవుని వాక్యము:

- **ఖచ్చితమైనది:-**

పేతురు దేవుని వాక్యాన్ని నమ్మడం మాత్రమే కాదు గానీ, తాను అనుకున్న దాని కన్నా లేదా అనుభవించిన దాని కన్నా,దేవుని వాక్యం చాలా ఖచ్చితమైనదని నమ్మారు.

- **IIపేతురు1:9ఇవి ఎవనికి లేకపోవునో వాడు తన పూర్వపాపములకు శుద్ధికలిగిన సంగతి మరచి పోయి, గ్రుడ్డివాడును దూరదృష్టిలేని వాడునగును.**

- **నిత్యము నిలుస్తుంది:-**

దేవుని వాక్యము సజీవమైనది మరియు నిలిచేది అని పేతురుకు తెలుసు. నేటికీ కూడా ఆ వాక్యము మన జీవితములో సజీవమైనది మరియు పనిచేయునది.

- **Iపేతురు2:23 ఆయన దూషింపబడియు బదులు దూషింపలేదు; ఆయన శ్రమపెట్టబడియు బెదిరింపక, న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తన్ను తాను అప్పగించుకొనెను.**

**నేను నమ్ముచున్నాను:-**

- దేవుని వాక్యం నుంచి ఈ విషయాలను స్పష్టంగా చూడాలి.
- నేను (**Iపేతురు2:24 మనము పాపముల విషయమై చనిపోయి, నీతివిషయమై జీవించునట్లు, ఆయన తానే**

**తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి.) ప్రకారం స్వస్థత పొందానా?**

- నేను **యెషయా53:5 మన యతిక్రమక్రియలనుబట్టి అతడు గాయపరచబడెను మన దోషములనుబట్టి నలుగగొట్టబడెను మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నదిప్రకారం స్వస్థత పొందానా?**
- అయితే నేను ఖచ్చితంగా స్వస్థత పొందాను.

మనము చేయాల్సిందల్లా దేవుని వాక్యాన్ని నమ్మడమే! ఒకవేళ నాసాంప్రదాయాలు, అనుభవాలు,మత నాయకులు, నేను చూచే విధానం మరియు నేను అనుభవించే పరిస్థితులు వేరే విషయాలు చెప్పినప్పటికీ,

- నేను నా స్వస్థతను విశ్వాసముతో పొందుకోవాలి.
- నేను విశ్వాస ప్రకారంగా మాట్లాడుతూ పనిచేయాలి.

నా విశ్వాసం పెరుగుతున్నప్పుడు,నేను ధైర్యంగా నా విశ్వాసాన్ని విడుదల చేసి,ఆ ప్రకారము చేసినప్పుడు నేను వెంటనే స్వస్థత పొందుతాను.

- కుంటివాని వలె,నా రోగ లక్షణాలు వెంటనే పోవొచ్చు లేదా,క్రమక్రమంగా పోవచ్చు. నేను కూడా నడుస్తూ, గంతులు వేస్తూ దేవుని స్తుతిస్తాను.

## నీవు నమ్ముతావా?

నువ్వు యెషయా చెప్పిన మాటను నమ్ము చున్నావా?నీవు దేవుని దగ్గరి నుంచి పొందుకునే సమయ

మిది. ఇప్పుడే నీ స్వస్థత బయలుపరచబడటం నీవు పొందుకోగలవు.

యెహోవా రాఫా- అని దేవుని నామాలలో ఒక నామాన్ని చూచియున్నాము. మన పక్షాన యేసయ్య పొందిన దెబ్బలు- శ్రమలు బట్టి,యెషయా ప్రవచనం బట్టి, అపోస్తులు సాక్ష్యం బట్టి మన జీవితం నిమిత్తం ఉన్న దేవుని ప్రణాళికలో స్వస్థత అనేది చాలా ప్రాముఖ్యమైనదిగా ఉంది.

- మన శరీరమునకు ఏది అనిపించినప్పటికీ కూడా, “అతడు పొందిన దెబ్బల ద్వారా నేను స్వస్థత పొందాను అని” దేవుని వాక్యం ప్రకటిస్తుంది.

ఈ ప్రత్యక్షత ఎప్పుడైతే నీ ఆత్మలోనికి వెళ్తుందో, స్వస్థత నీ శరీరంలో వెల్లడి చేయు విశ్వాసము వస్తుంది. “అతను పొందిన దెబ్బల ద్వారా నేను స్వస్థత పొందాను.” అని ధైర్యంగా ప్రకటించి,నీవు నీ శరీరాన్ని పరీక్షించు కుంటావు. నీవు ఇంతకు ముందు చేయలేని పనిని ఇప్పుడు చేసి పరీక్షించుకో,ధైర్యంతో విశ్వాసపు క్రియను చేయుచూ మరియు నీకు జరుగబోయే స్వస్థత కొరకు దేవుని స్తుతించడం ప్రారంభించు.

**గమనిక:**

ఈ పుస్తకములో బయలుపరచబడిన ప్రత్యక్షతలు నీ శరీరంలో కనిపించే లక్షణాలను ఆధారం చేసుకొని కాదు గానీ,మనము 2,000 సంవత్సరాల ముందే స్వస్థత పొందామని దేవుని వాక్యం చెబుతుంది. మనము ఇప్పుడు లేదా భవిష్యత్తులో స్వస్థత పొందుతాం అని కాదు గానీ,నీ

శరీరంలో ఇప్పుడే స్వస్థత బయలు పరచబడుతుంది” అనే సత్యాన్ని పలుమార్లు చెప్తాము.

బయలు పరచబడడం అంటే “స్పష్టంగా కనబడేది మరియు అర్ధమయ్యేది లేదా తెలుసుకునేది”.

## మీ పునఃరాలోచనకై కొన్ని ప్రశ్నలు

1. స్వస్థత నిమిత్తం దేవుడు తన ప్రజలతో కలిగి ఉన్న నిబంధన ఏమిటి? ఎందుకనేది ప్రాముఖ్యం?

2. యెషయా 53లో స్వస్థత గూర్చి ఉన్న ప్రత్యక్షతను మీ స్వంత మాటల్లో వివరించండి?

3. ఒకవేళ మీ శరీరంలో ఉన్న రోగలక్షణాలు దేవుని వాక్యంలో ఉన్న ప్రత్యక్షతా సత్యముతో అంగీకరించకపోతే దేవుడు ఎలాంటి పనిని చేస్తారని మీరు నమ్ము చున్నారు?

***

# పాఠం -3

# యేసయ్య–మన ఉదాహరణ

## మనిషిగా వచ్చారు

యేసయ్య ఈభూమి మీదకు వచ్చినప్పుడు తాత్కాలికముగా వచ్చినప్పుడు తాత్కాలికముగా తన దైవ లక్షణాలను ప్రక్కన పెట్టి,ఈ భూమి మీదకు వచ్చారు. ఆయన మనుష్య కుమారునిగా, రెండవ ఆదాముగా ఈ భూమి పైకి వచ్చారు. ఆయన ఈ భూమి పై చేసిన సమస్త మంత  మొదలు మానవుడైన ఆదాము ఏ రీతిగా చేయ బడినాడో,ఆ రీతిగానే, యేసయ్య పనిచేశారు. యేసయ్య పరిశుద్ధాత్మ వరాలను ఏ విధముగా ఉపయోగించారో నేటి విశ్వాసులు కూడా అదే విధముగా ఉపయోగించాలి.

యేసయ్య మానవునిగా వచ్చారని అపోస్తులుడైన పౌలు వ్రాసారు.

- **ఫిలిప్పీయులు2:7 మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసి కొనెను.**

# యేసయ్య మొదట చేసిన రెండవ అద్భుతాలు:

## **నీళ్ళను ద్రాక్షరసంగా మార్చుట:-**

ఆయన మీతో చెప్పినది చేయుడి.
యేసయ్య కానాను అనే ఊరులో జరిగిన వివాహములో నీళ్ళను ద్రాక్షరసంగా మార్చారు. ఇది ఆయన చేసిన మొదట అద్భుతము. వివాహములో ద్రాక్షరసం అయి పోయిందని, మరియు యేసయ్యకు చెప్పిన తరువాత,ఆమె పనివారకి చాలా ప్రాముఖ్యమైన మాటలు చెప్పింది.

- **యోహాను2:5 ఆయన తల్లి పరిచారకులను చూచి ఆయన మీతో చెప్పునది చేయుడనెను.**

యేసుక్రీస్తు యొక్క అద్భుతాలను మన జీవితములో అనుభవించాలంటే, ముందుగా మనం దేవుని స్వరం విని,ఆ మాట ఎంత బుద్ధిహీనంగా అనిపించినప్పటికీ కూడా మనం వెంటనే లోబడాలి. “ఆయన ఏదైతే చెప్పలేదో దానిసే చేయాలి!” ఇది పరిశుద్ధాత్మ దేవుడు మనలో చేయుటకు అనుమతి యిస్తుంది.

ఆ పనివారు యేసయ్య చెప్పిన మాటకు లోబడినవారు. వారు ఆ రాతి బానాలను నీళ్ళతో నింపి, విందు ప్రధాని యొద్దకు ఆనీళ్ళను తీసుకొని వెళ్ళారు. విందు ప్రధాని దానిని రుచి చూచినప్పుడు మీరు “మంచి ద్రాక్షరసాన్ని మొదట దాచుకొన్నారు” అని చెప్పారు.

విందు ప్రధాని యొద్దకు నీళ్ళను తీసుకొని వెళ్ళ మన్నప్పుడు వారు చాలా సులువుగా అనుమతించ వచ్చు. ఆ పని వారు యేసయ్యకు లోబడుట ప్రారంభించ లేదు,గానీ అది కఠినముగా ఉన్నప్పటికీ కూడా వారు దానిని కొనసాగించారు! మన జీవితములో అద్భుతాలు అనుభవించుటకు "ఆయన ఏమి చెప్పిన నేను దానిని చేస్తాను" అని మనం చెప్పాలి.

## కానునులోని ప్రధాని యొక్క కుమారుని స్వస్థపరచుట:

యేసయ్య చేసిన అద్భుతాలలో రెండవది స్వస్థత ఒక ప్రధాని వివాహ విందులో యేసయ్య చేసిన అద్భుతాన్ని గురించి విన్నారు. వినుట వలన విశ్వాసము కలిగింది. విశ్వాసమును బట్టి అతని చనిపోయిన కుమారుడు బ్రతికాడు.

- **యోహాను4:46-51 తాను నీళ్లు ద్రాక్షారసముగా చేసిన గలిలయలోని కానాకు ఆయన తిరిగి వచ్చెను. అప్పుడు కపెర్నహూములో ఒక ప్రధానికుమారుడు రోగియైయుండెను. యేసు యూదయనుండి గలిలయకు వచ్చెనని అతడు విని ఆయన యొద్దకు వెళ్లి, తన కుమారుడు చావ సిద్ధమైయుండెను గనుక ఆయనవచ్చి అతని స్వస్థపరచవలెనని వేడుకొనెను. యేసుసూచక క్రియలను మహత్కార్యములను చూడ కుంటే మీరెంతమాత్రము నమ్మరనిఅతనితో చెప్పెను. అందుకా ప్రధాని ప్రభువా, నాకుమారుడు చావకమునుపేరమ్మని ఆయనను**

**వేడుకొనెను. యేసు నీవు వెళ్లుము, నీ కుమారుడు బ్రతికి యున్నాడని అతనితో చెప్పగా ఆ మనుష్యుడు యేసు తనతో చెప్పిన మాట నమ్మివెళ్లిపోయెను.అతడింక వెళ్లుచుండగా అతని దాసులు అతనికి ఎదురుగా వచ్చి, అతని కుమారుడు బ్రతికియున్నాడని తెలియజెప్పిరి.**

ఆ మనుష్యుడు లేడు అనుకొన్న పద్దతిలో యేసయ్యను బలవంతము పెట్టడములో విఫలము అయ్యాడు. నా యింటికి వచ్చి నా కుమారుని స్వస్థపరచమని యేసయ్యను అడిగాడు. కానీ, యేసయ్య చెప్పిన మాటలయందు విశ్వాసముంచినప్పుడు అతడు తనకు కావలసిన స్వస్థత గురించిన అద్భుతాలను పొందుకున్నాడు! అనేక మంది తమ జీవితములో అద్భుతాలు పొందుకోలేకపోవుటకు గల కారణము వారు తమకు నచ్చిన పద్దతిలో యేసయ్య అద్భుతము చేయాలని కోరుకుంటారు. కొంత మంది ఫలాన వ్యక్తి ఫలాన రీతిగా ప్రార్ధన చేస్తే,లేదా ఫలాన స్థాలానికి వెళ్ళితేనే స్వస్థత పొందుకుంటారు. నమ్మలేరుగానీ వారు తమ విశ్వాసాన్ని దేవుని పైన మరియు ఆయన వాక్యము పైన విశ్వాసముంచరు.

మనం కూడా ఆ పనివారి వలె,మరియు ప్రధాని వలె యేసయ్య యొక్క స్వరం విన్నప్పుడు,ఆ మాట యందు విశ్వసముంచినప్పుడు మరియు ఆ మాట ప్రకారము చేసినప్పుడు మనం కూడా అద్భుతాలు పొందుకుంటాము.

## యేసయ్య ఎందుకు వచ్చారంటే:

❖ **మనలను విడుదల చేయుటకు:-**

యేసయ్య బంధించబడిన వారిని విడిపించుటయు బాధించబడు వారిని విడిపించుటకు పరిశుద్ధాత్మ చేత అభిషేకించబడి నారు. వ్యాధి,బలహీనత అనేవి ఎన్నటికీ దేవుని చిత్తం కాదు. ఎందుకంటే పరిశుద్ధాత్మ యొక్క అభిషేకము స్వస్థపరచి,విడుదల చేయుట;

❖ **లూకా4:18 ప్రభువు ఆత్మ నామీద ఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను చెరలోనున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగునని) ప్రకటించుటకును నలిగి;**

❖ **ప్రతీకాడిని విరగగొట్టుట:-**

యేసుక్రీస్తు వారి పరిచర్యలో బాధించబడేవారు, బంధించబడిన వారు విడిపించబడలేరని యెషయా ప్రవక్త ప్రవచించారు.

➢ **యెషయా58:6 దుర్మార్గులు కట్టిన కట్లను విప్పుటయు కాడి మాను మోకులు తీయుటయు బాధింపబడినవారిని విడిపించుటయు ప్రతికాడిని విరుగగొట్టుటయునే నేర్పరచు కొనిన ఉపవాసము గదా?**

❖ **సాతాను క్రియలను నాశనము చేయుటకు:**

యోహాను యొక్క ఉద్దేశ్యములో యేసయ్య లోకానికి ఎందుకు వచ్చారంటే,

- **యోహాను 1:3-8 కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగ లేదు. ఆయనలో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెనుఆ వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది గాని చీకటి దానిగ్రహింపకుండెను.దేవునియొద్దనుండి పంపబడిన యొక మనుష్యుడు ఉండెను; అతని పేరుయోహాను.అతని మూలముగా అందరు విశ్వసించునట్లు అతడు ఆ వెలుగును గూర్చి సాక్ష్యమిచ్చుటకు సాక్షిగా వచ్చెను.అతడు ఆ వెలుగై యుండలేదు గాని ఆ వెలుగునుగూర్చి సాక్ష్యమిచ్చుటకు అతడు వచ్చెను.**

- **సమృద్ధి అయిన జీవాన్ని యిచ్చుటకు:-**

సాతాను యొక్క క్రియలను నాశనము చేయుట ద్వారా యేసయ్య తన ప్రజలకు సమృద్ధి అయిన జీవాన్ని యిచ్చారు.

- **యోహాను 10:10 దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరిదేనికిని రాడు; గొఱ్ఱలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.**

- **అందరినీ స్వస్థపరచుటకు:-**

యేసుక్రీస్తు యొక్క స్వస్థత పరిచర్యలో ఆయన తన యొద్దకు వచ్చిన ప్రతి ఒక్కరిని స్వస్థపరచారని లేఖనాలు చెప్పుచున్నవి. బైబిల్ గ్రంథములో స్వస్థతను గూర్చి మరియు రక్షణ గురించి కొన్ని నియమాలు ఉన్నాయి. స్వస్థత పొందే వారిని మరియు తిరిగి జన్మించే వారికి కూడా ఒకే రకమైన పదాలు ఉపయోగించబడినాయి.

**రక్షణకు** **స్వస్థతకు**

| రక్షణకు | స్వస్థతకు |
|---|---|
| 1. అందరు | 1. అందరు |
| 2. ఎవరైతే | 2. ప్రతిఒక్కరూ |

ఈ క్రింద చెప్పబడిన లేఖనాలలో స్వస్థత అందరి కొరకు అని వ్రాయబడినది. ఈ లేఖనాలను చదువుచున్నప్పుడు అందరు మరియు ప్రతి ఒక్కరు అనే పదాలను ముఖ్యముగా చూడండి.

- **ప్రతివిధమైన:**

**మత్తయి9:35 యేసు వారి సమాజమందిరములలో బోధించుచు రాజ్య సువార్త ప్రకటించుచు, ప్రతివిధమైన రోగమును ప్రతి విధమైన వ్యాధిని స్వస్థపరచుచు, సమస్త పట్టణముల యందును గ్రామములయందును సంచారము చేసెను.**

- **వారందరూ:**

**మత్తయి14:36 వీరిని నీ వస్త్రపుచెంగు మాత్రము ముట్టనిమ్మని ఆయనను వేడుకొనిరి; ముట్టినవారందరును స్వస్థతనొందిరి.**

- **వారందరిని:**

**మత్తయి12:15 యేసు ఆ సంగతి తెలిసికొని అచ్చటనుండి వెళ్లి పోయెను. బహు జనులాయనను వెంబడింపగా**

❖ **అనేకులు:**

**మత్తయి8:16 సాయంకాలమైనప్పుడు జనులుదయ్యములు పట్టిన అనేకులను ఆయనయొద్దకు తీసికొని వచ్చిరి.**

❖ **అందరు:**

**లూకా6:19 ప్రభావము ఆయనలోనుండి బయలుదేరి అందరిని స్వస్థ పరచుచుండెను గనుక జనసమూహమంతయు ఆయనను ముట్ట వలెనని యత్నముచేసెను.**

❖ **వారందరిని:**

**అపోస్తులు10:38 అదేదనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెనను నదియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలు చేయుచు, అపవాదిచేత పీడిం;**

**ఆయన మారలేదు:**

యేసయ్య మారలేదని హెబ్రీ గ్రంథ కర్త తెలియచేశారు. ఆయన నేటికీ కూడా అదే రీతిగా ఉన్నారు.

- **హెబ్రీ13:8 యేసుక్రీస్తు నిన్న, నేడు, ఒక్కటేరీతిగా ఉన్నాడు; అవును యుగయుగములకును ఒక్కటే రీతిగా ఉండును.**

ఆయన ఈ భూమి పై ఉన్నప్పుడు స్వస్థపరుస్తే నేడు కూడా ఆయన స్వస్థపరుస్తాడు. ఆయన యొద్దకు విశ్వాసముతో వచ్చే ప్రతి ఒక్కరు స్వస్థత పొందుకోగలరు.

# యేసయ్య గొప్ప ఆజ్ఞను యిచ్చారు

**చివరి హెచ్చరికలు:**

యేసయ్య పరలోకానికి ఆరోహణమైయే ముందు చివరి సారిగా కొన్ని హెచ్చరికలు యిచ్చారు. దానిని మనం గొప్ప ఆజ్ఞగా పిలుస్తాం.

మార్కు యేసుక్రీస్తు విశ్వాసుల గురించి ఆ మాటను రచించారు.

- **మార్కు16:15-19మరియుమీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి.నమ్మిబాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును. నమ్మిన వారివలన ఈసూచక క్రియలు కనబడును; ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్లగొట్టుదురు; క్రొత్తభాషలు మాటలాడుదురు, పాములను ఎత్తిపట్టుకొందురు, మరణ కరమైనదేది త్రాగినను అది వారికి హానిచేయదు, రోగుల మీద చేతులుంచినప్పుడువారుస్వస్థతనొందుదురనివారితో చెప్పెను. ఈలాగు ప్రభువైన యేసు వారితో మాటలాడిన తరువాత పర లోకమునకు చేర్చుకొనబడి, దేవుని కుడి పార్శ్వమున ఆసీనుడయ్యెను.**

ఇది గొప్ప సలహా కాదు గాని ఖచ్చితముగా పాటించవలసిన ఆజ్ఞ.

**యేసయ్య మన మాదిరి:**

స్వస్థత మరియు విడుదల పరిచర్యకు వచ్చినప్పుడు యేసయ్యను మాదిరిగా నమ్ముటకు అనేక మంది యిబ్బంది పడతారు. ఆయన

దైవకుమారుడుగా శక్తి కలిగి ఉన్నాడు గాబట్టి ఈ కార్యాలు అన్నీ జరిగాయని వారు అనుకుంటారు. కానీ అది సత్యం కాదు.

యేసయ్య తన దైవత్వపు గుణ లక్షణాలన్నింటిని తాత్కాలికముగా ప్రక్కన పెట్టి ఈ భూమి పైకి కడపట ఆదాముగా,ఈ భూమి పై పరిచర్య చేయుటకు వచ్చారు గాబట్టి ఆయన మనకు సంపూర్ణమైన మాదిరిగా ఉండుటకు అర్హతగలవాడు.

ఆయన యెర్ధాను నదిలో బాప్తిస్మం పొందుకొని,పరిశుద్ధాత్మ ద్వారా అభిషేకించబడే సమయము వరకు ఆయన జీవితములో ఎటువంటి అద్భుతము జరగలేదు. పరిశుద్ధా వరాలను ఉపయోగించడము వలన శక్తివంతమైన పరిచర్యను చేశారు. పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందిన విశ్వాసులు కూడా అదే విధముగా జీవిస్తూ,పరిచర్య చేయాలి.

## పరిశుద్ధాత్మ ద్వారా అభిషేకించబడినారు:

తాను పరిశుద్ధాత్మ ద్వారా అభిషేకించబడినాను అని యేసయ్య చెప్పారు.

- **లూకా 4:18-19ప్రభువు ఆత్మ నామీద ఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను చెర లోనున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగునని) ప్రకటించుటకునునలిగి ప్రభువుహితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు. అని వ్రాయ బడిన చోటు ఆయనకు దొరకెను.**

**మూడు ముఖ్యమైన విషయాలు:**

- యేసయ్య బాధలో ఇవి అన్నీ ఉన్నాయి.
  i. బోధించుట
  ii. ప్రసంగించుట
  iii. స్వస్థత మరియు విడుదల పరిచర్య

- **మత్తయి9:38 గనుక తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడు కొనుడని తన శిష్యులతో చెప్పెను.**

**కొద్దిమందికే:**

యేసయ్య ఒక సమయములో ఒక పట్టణం,లేక ఒక గ్రామములో మాత్రమే ఉండి పరిచర్య చేశారు. ప్రతి పట్టణంలో ఉన్న మనుష్యులందరిని చేరుట ఆయనకు అసాధ్యమైనది. కోత ఎంతో విస్తారముగా ఉంది గాబట్టి,పనివారు పంపించబడాలని ప్రార్ధన చేయమని యేసయ్య తన శిష్యులకు చెప్పారు.

- **మత్తయి9:36-38 ఆయన సమూహములను చూచి, వారు కాపరిలేని గొఱ్ఱల వలె విసికి చెదరియున్నందున వారిమీద కనికరపడికోతవిస్తారమేగాని పనివారు కొద్దిగా ఉన్నారు. గనుక తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడని తన శిష్యులతో చెప్పెను.**

**యేసయ్య యితరులకు బాధ్యతను అప్పచెప్పారు (పరిచర్యను):**

యేసయ్య తన 12 మంది శిష్యులకు ఈ అసాధారణమైన పరిచర్య బాధ్యతను అప్పజెప్పినప్పుడు ఆ పరిచర్య విస్తరించింది. యేసయ్య కనపరిచిన దానిని వారును చేయాలి.

- **మత్తయి10:1&7-8 ఆయన తన పండ్రెండుమంది శిష్యులను పిలిచి, అపవిత్రాత్మలను వెళ్లగొట్టుటకును, ప్రతివిధమైన రోగమును ప్రతివిధమైన వ్యాధిని స్వస్థపరచుటకును, వారికి అధికారమిచ్చెను. వెళ్లుచు పరలోకరాజ్యము సమీపించి యున్నదని ప్రకటించుడి.రోగులను స్వస్థపరచుడి, చనిపోయిన వారిని లేపుడి, కుష్ఠరోగులను శుద్ధులనుగా చేయుడి, దయ్యములను వెళ్లగొట్టుడి. ఉచితముగా పొందితిరి ఉచితముగా ఇయ్యుడి.**

**పరిచర్య అప్పగించబడిన శిష్యులు:**

- బోధించాలి
- రోగులను స్వస్థపరచాలి
- కుష్టిరోగిని శుద్దీకరించాలి
- దురాత్మలను వెళ్లగొట్టాలి
- మృతులను లేపాలి

యేసయ్య ఎంత ప్రేమ మరియు కనికరముతో ఈ పరిచర్యను చేశారో, వారు కూడా అదే విధంగా ఈ పరిచర్యను యేసుక్రీస్తు వలె ఉచితంగా చేయాలి. ఈ పరిచర్య యేసుక్రీస్తుకు చేసే పరిచర్యగా ఉండాలి.

## 70మంది శిష్యులు:

12 మంది శిష్యులకు బాధ్యతను అప్పగించిన తర్వాత వారు ఎదుగుతూ ఉన్నప్పుడు యేసయ్య 70 మంది శిష్యులకు బాధ్యతను అప్పజెప్పారు.

- **లూకా10:1&9 అటుతరువాత ప్రభువు డెబ్బదిమంది యితరులను నియమించి, తాను వెళ్లబోవు ప్రతి ఊరికిని ప్రతి చోటికిని తనకంటె ముందు ఇద్దరిద్దరినిగా పంపెను.అందులో**

**నున్న రోగులను స్వస్థపరచుడిదేవుని రాజ్యము మీ దగ్గరకు వచ్చియున్నదని వారితో చెప్పుడి.**

- ఆ పరిచర్య బాధ్యత మారలేదు. ఆ 70 మంది;
- రోగులను స్వస్థపరచాలి
- దేవుని రాజ్య సువార్త ప్రకటించాలి

పరిచర్య పెరుగుతుంది. యేసయ్య తనను 12 మంది శిష్యుల జీవితంలో ఆ తర్వాత 70 మంది శిష్యుల జీవితములో విస్తరింప జేసు కున్నారు. ఖచ్చితంగా వారు నేర్చుకోవడానికి చాలా ఉన్నప్పటికీ, వారు ఎదుగుతూ ఉన్నారు. అన్నింటి కన్నా ప్రాముఖ్యంగా వారు యేసయ్యకు విధేయత చూపిస్తున్నారు. దాని ఫలితంగా వారు గొప్ప అద్భుతాలను,సంతోషాన్ని మరియు విజయాన్ని అనుభవించారు.

- **లూకా10:17 ఆ డెబ్బదిమంది శిష్యులు సంతోషముతో తిరిగి వచ్చి ప్రభువా, దయ్యములు కూడ నీ నామమువలన మాకు లోబడుచున్నవని చెప్పగా;**

**విశ్వాసులందరూ:**

గొప్ప ఆజ్ఞను బట్టి యేసయ్య తన విశ్వాసులందరినీ పంపించారు. తిరిగి జన్మించిన వారందరూ యేసుక్రీస్తు యొక్క నామములో గొప్ప ఆజ్ఞను నెరవేర్చడానికి వెళ్ళాలి.

- **మార్కు16:15-18 మరియుమీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్తనుప్రకటించుడి.నమ్మిబాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును. నమ్మిన వారివలన ఈసూచక క్రియలు కనబడును; ఏవనగా, నా**

**నామమున దయ్యములను వెళ్లగొట్టుదురు; క్రొత్తభాషలు మాటలాడుదురు, పాములను ఎత్తిపట్టుకొందురు, మరణకరమైనదేది త్రాగినను అది వారికి హానిచేయదు, రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను.**

**అపోస్తులు చనిపోయినప్పుడు,స్వస్థతలు ఆగిపోయాయా?**

లేదు! గొప్ప ఆజ్ఞ అనేది అది అపోస్తులులకి మాత్రమే కాదు గానీ విశ్వసించిన వారందరికీ అప్పుడు మరియు ఇప్పుడు ఉన్న విశ్వాసులందరూ ఈలోకానికి స్వస్థతను చేకూర్చాలి.

నేటి విశ్వాసులు యేసయ్యను ఒకరక్షకుని వలె మరియు స్వస్థపరిచే వాని వలే ప్రకటించాలి మరియు బోధించాలి. వారు సత్యాన్ని ప్రకటిస్తూ విశ్వాసముతో స్వస్థతా పరిచర్యను పొందుకోవాలి మరియు ఇతరులకి స్వస్థతా పరిచర్యను చేయాలి.

- విశ్వాసులు బయటికి పంపబడి;
- వెళ్ళి బోధించాలి
- దురాత్మలను వెళ్ళగొట్టాలి
- క్రొత్త భాషలు మాట్లాడాలి
- రోగుల పై చేతులుంచి స్వస్థపరచాలి.
- విశ్వసించు వారందరూ (అపోస్తులులు, ప్రవక్తలు,సువార్తికులు, సంఘకాపరులు,బోధకులకి మాత్రమే కాదు)

రోగుల పై చేతులుంచి స్వస్థపరచాలి. యేసయ్య చేసిన కార్యాలన్నింటినీ విశ్వాసులు అనుదినము చేయాలి.

- **యోహాను14:12 నేను తండ్రియొద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచు వాడును చేయును, వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.**

విశ్వాసులందరూ సువార్తను ప్రకటించి,దేవుడు తన వాక్కును అద్భుతాలు మరియు సూచక క్రియలతో నెరవేర్చాలని ఎదురు చూడాలి.

- **మార్కు16:20 వారు బయలుదేరి వాక్యమంతట ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడైయుండి, వెనువెంట జరుగుచు వచ్చిన సూచక క్రియలవలన వాక్యమును స్థిరపరచుచుండెను. ఆమేన్!**

పరిశుద్ధాత్మతో నిండుకొనిన విశ్వాసులందరూ సాక్షులుగా ఉండాలి. వారు తమ స్వంత పట్టములో ప్రారంభించి,ప్రపంచమంతా చేరుకోవాలి.

- **అపోస్తులు1:8 అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చు నప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేము లోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంత ముల వరకును;**
- **మత్తయి24:14 మరియు రాజ్యసువార్త సకల జనములకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటింపబడును; అటు తరువాత అంతము వచ్చును.**

దైవకుమారుడైన యేసయ్య మానవజాతికి విమోచనని చేకూర్చడానికి భూమి పైకి వచ్చారు. ఆ విమోచనలో స్వస్థత కూడా ఉంది. యేసయ్య తన వ్యక్తిగత పరిచర్యలో స్వస్థత పరిచర్యను ప్రారంభించారు. ఆ తరువాత శిష్యులకు తర్ఫీదు ఇచ్చి బాధ్యత అప్పగించడం ద్వారా విస్తరణ పద్దతి ప్రారంభించబడినది. ఆ ప్రక్రియ నేటికీ కూడా కొనసాగుతుంది. విశ్వాసులమైన మనము నశించి పోతున్న ఈ లోకానికి సువార్త తీసుకెళ్ళే భారము మన పైన ఉన్నది. విశ్వాసులందరూ యేసుక్రీస్తు చేసిన అదే కార్యాలను మనమూ చేయాలి.

## ప్రారంభ సంఘ నాయకులు స్వస్థతను కొనసాగించారు

యేసయ్య పరలోకానికి ఆరోహణమైపోయిన తర్వాత స్వస్థతఆగిపోయిందా?లేదు. శిష్యులు సువార్తనుప్ర కటించుచూ మరియు రోగులని స్వస్థపరుస్తూ ఆ పరిచర్యను కొనసాగించారు.

పేతురు, ఫిలిప్పు మరియు పౌలు పరిచర్యలను ఉదాహరణలుగా చూద్దాము.

- **పేతురు:**

యేసుక్రీస్తు నామములో పేతురు,కుంటివానితో మాట్లాడగా వాడు స్వస్థత పొందారు.

- **అపోస్తులు3:1-8 పగలు మూడు గంటలకు ప్రార్థన కాలమున పేతురునుయోహానును దేవాలయమునకు ఎక్కివెళ్లుచుండగా, పుట్టినది మొదలుకొనికుంటి వాడైన**

**యొక మనుష్యుడు మోసికొనిపోబడు చుండెను. వాడు దేవాలయములోనికి వెళ్లువారిని భిక్షమడుగుటకు కొందరు ప్రతిదినము వానిని శృంగారమను దేవాలయపు ద్వారము నొద్ద ఉంచుచు వచ్చిరి. పేతురును యోహానును దేవాలయములో ప్రవేశింపబోవునప్పుడు వాడు చూచి భిక్ష మడుగగా; పేతురును యోహానును వానిని తేరి చూచి మాతట్టు చూడుమనిరి.వాడు వారియొద్ద ఏమైన దొరుకునని కనిపెట్టుచు వారియందు లక్ష్యముంచెను.**

**అంతట పేతురువెండి బంగారములు నాయొద్ద లేవు గాని నాకు కలిగినదే నీకిచ్చుచున్నాను; నజరేయుడైన యేసు క్రీస్తు నామమున నడువుమని చెప్పి; వాని కుడిచెయ్యి పట్టుకొని లేవనెత్తెను; వెంటనే వాని పాదములును చీలమండలును బలము పొందెను; వాడు దిగ్గునలేచి నిలిచినడిచెను; నడుచుచు గంతులు వేయుచు దేవుని స్తుతించుచు వారితోకూడ దేవాలయములోనికి వెళ్లెను.**

## ❖ ఫిలిప్పు:

మొదట పరిచారకుడుగా ఉన్న ఫిలిప్పు తరువాత సువార్తికుడయ్యి, సమరములో ఉన్న ప్రజలకి యేసుక్రీస్తు యొక్క సువార్తను చెప్పినప్పుడు,అక్కడ అద్భుతాలు మరియు స్వస్థతలు జరిగాయి.

- **అపోస్తులు8:5-8 అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణమువరకును వెళ్లి క్రీస్తును వారికి ప్రకటించు చుండెను. జనసమూహములు విని ఫిలిప్పు చేసిన**

**సూచకక్రియలను చూచినందున అతడు చెప్పిన మాటల యందుఏకమనస్సుతోలక్ష్యముంచగా. అనేకులనుపట్టిన అపవిత్రాత్మలు పెద్ద కేకలువేసి వారిని వదలిపోయెను; పక్షవాయువు గలవారును కుంటివారును అనేకులు స్వస్థత పొందిరి. అందుకు ఆ పట్టణములో మిగుల సంతోషము కలిగెను.**

- **పౌలు:**

పౌలు ఒక కుంటివానికి యేసుక్రీస్తు యొక్క సువార్తను ప్రకటించగా అతడు స్వస్థత పొందాడు.

- **అపోస్తులు14:8-10 అతడు పుట్టినది మొదలుకొని కుంటివాడై యెన్నడును నడువలేక కూర్చుండి యుండు వాడు;అతడు పౌలు మాట లాడుట వినెను. పౌలు అతనివైపు తేరి చూచి, స్వస్థత పొందుటకు అతనికి విశ్వాసముండెనని గ్రహించి;నీ పాదములు మోపి సరిగా నిలువుమని, బిగ్గరగా చెప్పి నప్పుడు అతడు గంతులువేసి నడువ సాగెను.**

అతడు జ్వరముతో మరియు రక్తవిరోచనాలతో బాధ పడుతున్న వ్యక్తిని స్వస్థపరిచారు.

- **అపోస్తులు28:8-9 అప్పుడు పొప్లియొక్క తండ్రి జ్వరము చేతను రక్తభేదిచేతను బాధపడుచు పండుకొని యుండెను. పౌలు అతనియొద్దకు వెళ్లి ప్రార్థనచేసి, అతని మీద చేతులుంచి స్వస్థపరచెను. ఇది చూచి ఆ**

**ద్వీపములో ఉన్న కడమ రోగులుకూడ వచ్చి స్వస్థత పొందిరి.**

ఈ పైన చెప్పబడ్డ వచనాలన్నీ,అది సంఘనాయకులు స్వస్థత పరిచర్యను చేశారని తెలుస్తుంది.

## స్వస్థత సువార్తీకరణకు ద్వారము తెరుస్తుంది:

రక్షించబడని వారికి సువార్త ప్రకటించడానికి స్వస్థత ఒక ద్వారం తెరుస్తుంది. ఒకవ్యక్తి సువార్తకుస్పందించక ముందు ముందుగా మనము వారి యొక్క దృష్టిని సంపాదించాలి. ఈబాధాకరమైన లోకములో,స్వస్థత అనేది ఒక వ్యక్తి యొక్క దృష్టిని త్వరగా ఆకట్టి దేవుని యొక్క వాక్యాన్ని వారిలో స్థిరపరుస్తుంది.

## పునరుత్థానాన్ని వెంబడించిన అద్భుతాలు:

పునరుత్థానం తర్వాత మొట్టమొదటి సువార్త కూడిక అద్భుతంలోనే ప్రారంభించబడినది. శృంగారమనేదేవాలయము యొద్ద జరిగిన కుంటివాని యొక్క స్వస్థత సంఘానికి 5,000 మందిని చేకూర్చింది.

- **అపోస్తులు3:8-11వాడు దిగ్గున లేచి నిలిచి నడిచెను; నడుచుచు గంతులు వేయుచు దేవుని స్తుతించుచు వారితో కూడ దేవాలయములోనికి వెళ్లెను.వాడు నడుచుచు దేవుని స్తుతించుట ప్రజలందరు చూచి శృంగారమను దేవాలయపు ద్వారమునొద్ద భిక్షము**

**కొరకు కూర్చుండినవాడు వీడే అని గుర్తెరిగి,వానికి జరిగిన దానిని చూచి విస్మయముతో నిండి పరవశులైరి. వాడు పేతురును యోహానును పట్టుకొనియుండగా, ప్రజలందరు విస్మయమొందిసొలొమోనుదను మంటప ములో ఉన్న వారియొద్దకు గుంపుగా పరుగెత్తివచ్చిరి.**

- **అపోస్తులు4:4 వాక్యము వినినవారిలో అనేకులు నమ్మిరి. వారిలో పురుషుల సంఖ్య యించుమించు అయిదువేలు ఆయెను.**

పేతురు మరియు యోహాను చేసిన పనులను చూడండి.

- వాళ్ళు సామాన్యమైన పనికి వెళ్తుండగా సంఘము వెలుపల అసాధారణమైన అద్భుతము జరిగినది.
- వారు ఒక మనుష్యుని చూసి అతనితో మాట్లాడారు,స్వస్థత పరిచర్యను చేయడానికి వారు ఒక్కడుగు ముందుకు వేశారు.
- వారు డబ్బు అవసరతను బట్టి తమ ఆలోచనను మార్చుకోలేదు.
- వారు తాము కలిగియున్న దానినే ఇచ్చారు దేవుని వాక్యము మరియు యేసుక్రీస్తు నామములో ఉన్న శక్తి
- వారు అధికారముతో మాట్లాడారు.

### ❖ పద్దతి మారలేదు:

ప్రపంచాన్ని చేరే పద్దతి మారలేదు.

❖ **యేసయ్య ఈ విధంగా పరిచర్య చేశారు:**

- బోధించడము
- ప్రసంగిచడము
- స్వస్థపరచడము

❖ **12 మంది శిష్యులు ఈ విధంగా పరిచర్య చేశారు:**

- ప్రసంగించడము
- స్వస్థపరచడము
- శుద్ధీకరించడము
- మృతులను లేపడము
- దురాత్మలను వెళ్ళగొట్టడము

❖ **70 మంది పంపబడ్డారు:**

- రోగులను స్వస్థపరచడం
- “దేవుని రాజ్యము సమీపించిందని ప్రకటించడము”

❖ **మనము ఆజ్ఞాపించబడ్డాము:**

- వెళ్ళి బోధించాలి
- దురాత్మలను వెళ్ళగోట్టాలి
- క్రొత్త భాషలు మాట్లాడాలి
- రోగుల పై చేతులుంచి స్వస్థపరచాలి

నమ్మే వారికి మాత్రమే స్వస్థత అందుబాటులో లేదు గానీ మనము నశించిపోతున్న లోకంలోనికి వెళ్ళి స్వస్థతా పరి

చర్యను చేయడము ద్వారా,వారు దేవుని వాక్యము సత్యమని తెలుసుకొని రక్షించబడతారని యేసుక్రీస్తు యొక్క ఉద్దేశ్యము.

## మీ పునఃరాలోచనాకై కొన్ని ప్రశ్నలు

1. యేసుక్రీస్తు చేసిన మొదటి రెండు అద్భుతాల నుండి మీరు నేర్చుకున్న ప్రాముఖ్యమైన విషయాలేంటి?

2. మార్కు సువార్తలో ఇవ్వబడిన గొప్ప ఆజ్ఞ ఏమిటి? (కంఠస్థం చేయండి)?

3. నశించిపోతున్న లోకాన్ని చేరడానికి యేసుక్రీస్తు యొక్క పద్దతి ఏమిటి? మన యొక్క పద్దతి ఏమిటి?ఎందుకని?

***

# పాఠము-4

# పరిశుద్ధాత్మ దేవుడు మరియు ఆయన శక్తి

అపోస్తులుడైన పౌలు రాస్తూ

- **Iకోరంథీయులు2:4 మీ విశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారముచేసికొనక, దేవుని శక్తిని ఆధారము చేసికొని యుండవలెనని,**

ఖచ్చితంగా,దేవుడికున్న అదే శక్తిని మనమూ కలిగి యుండాలి. కానీ,ఆ శక్తి ఏమిటి?

**యేసుక్రీస్తు జీవితంలో ఉన్న స్వస్థతా శక్తి:**

యేసుక్రీస్తు యోర్దాను నదిలో బాప్తిస్మం పొందిన తర్వాత,పరిశుద్ధాత్మ దేవుడు ఆయన పైకి దిగివచ్చిన వెంటనే పరిశుద్ధాత్మ పరిచర్య మరియు శక్తి యేసుక్రీస్తు ద్వారా వెల్లడి అయ్యింది.

యేసుక్రీస్తులో ఉన్న శక్తి,స్వస్థత పొందగోరుచున్న వ్యక్తి ఆయనను విశ్వాసంతో ముట్టినపుడు వారిలోకి లేదా ఆయన వారిని ముట్టినప్పుడు ప్రభావము బయలు వెళ్ళింది. 12 సంవత్సరాలుగా రక్తస్రావం గల రోగంతో బాధపడుచున్న స్త్రీ జీవితంలో ఈ శక్తి పని చేయడం ఒక ఉదాహరణగా చూస్తాము.

**ఎవరు నన్ను తాకారు?**

- **మార్కు5:25-34 పండ్రెండేండ్లనుండి రక్తస్రావరోగము కలిగిన యొక స్త్రీ యుండెను. ఆమె అనేక వైద్యులచేత ఎన్నో తిప్పలు**

**పడి; తనకు కలిగినదంతయు వ్యయము చేసికొని, యెంత మాత్రమును ప్రయోజనములేక మరింతసంకట పడెను. ఆమె యేసునుగూర్చి వినినేను ఆయన వస్త్రములు మాత్రము ముట్టినబాగుపడుదుననుకొని,జనసమూహములో ఆయన వెనుకకు వచ్చి ఆయన వస్త్రముముట్టెను. వెంటనే ఆమె రక్తధార కట్టెను గనుక తన శరీరములోని ఆబాధ నివారణ యైనదనిగ్రహించుకొనెను. వెంటనే యేసు తనలోనుండి ప్రభావము బయలువెళ్లెనని తనలోతాను గ్రహించి, జన సమూహము వైపు తిరిగినా వస్త్రములు ముట్టిన దెవరని అడుగగా ఆయన శిష్యులు జనసమూహము నీ మీద పడు చుండుట చూచుచున్నావే; నన్ను ముట్టినదెవడని అడుగు చున్నావా? అనిరి.ఆకార్యము చేసిన ఆమెను కనుగొన వలెనని ఆయన చుట్టు చూచెను. అప్పుడా స్త్రీ తనకు జరిగినది యెరిగి, భయపడి, వణకుచువచ్చి, ఆయన ఎదుట సాగిలపడి, తన సంగతి యంతయు ఆయనతో చెప్పెను. అందుకాయన కుమారీ, నీవిశ్వాసము నిన్ను స్వస్థపర చెను, సమాధానము గలదానవై పొమ్ము; నీబాధ నివారణయై నీకు స్వస్థత కలుగుగాక అని ఆమెతో చెప్పెను.**

యేసుక్రీస్తులో నుంచి ప్రవహించిన ప్రభావము ఎంత స్పష్టమైనది మరియు నిజమైనది అంటే ఆయన ఆగి "ఎవ్వరు నా వస్త్రాలను ముట్టారు?"అని అడిగారు.

**డునామిస్ శక్తి:**

30వ వచనంలో 'శక్తి'అనే పదముకు గ్రీకు భాషలో 'డునామిస్'గా వాడబడినది. అంటే "దేవుని యొక్క శక్తి". గ్రీకు భాషలో డునామిస్

అనే పదము గొప్ప విస్ఫోటనపు శక్తిగా వివరించబడినది. వాస్తవానికి మనకు ఈ పదము బాగానే తెలుసు. ఎందుకంటే మన ఆంగ్ల భాష పదాలైన –డైనమిక్,డైనమో మరియు డైనమైట్ అనే పదాలు. ఈ పదము నుండే వచ్చాయి. యేసయ్యకి తన నుండి డైనమైట్ పవర్ వెళ్ళడి అయ్యిందని తెలుసు.
అదే గ్రీకు పదము అనేక మార్లు ఉపయోగించబడినది.

- **లూకా4:14అప్పుడు యేసు, ఆత్మ బలముతో గలిలయకు తిరిగి వెళ్లెను; ఆయననుగూర్చిన సమాచారము ఆ ప్రదేశమందంతటను వ్యాపించెను.**

యేసుక్రీస్తులో నుండి శక్తి వెల్లడి అయ్యిందని ఆయనకి తెలుసు. అది ఎంత వాస్తవమో మరియు శక్తివంతమైనది అంటే ముట్టుకోవడం ద్వారా అది ఇతరులకి వెళ్ళింది. తాకిడి అనేది ప్రవహించడానికి ఒక కేంద్రము.

- **లూకా6:19 ప్రభావము ఆయనలోనుండి బయలుదేరి అందరిని స్వస్థపరచుచుండెను గనుక జనసమూహ మంతయు ఆయనను ముట్ట వలెనని యత్నముచేసెను.**

యేసుక్రీస్తు బాప్తిస్మం సమయంలో స్వస్థతా శక్తి ఆయన మీదకు వచ్చింది. బాప్తిస్మమిచ్చు యోహాను దీని గూర్చి సాక్ష్యామిచ్చారు.

- **యోహాను5:19 కాబట్టి యేసు వారికి ఇట్లు ప్రత్యుత్తర మిచ్చెను తండ్రి యేది చేయుట కుమారుడు చూచునో, అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరడు; ఆయన వేటిని చేయునో, వాటినే కుమారుడును ఆలాగే చేయును.**

## స్వస్థతా శక్తి మరియు అపోస్తులుడైన పౌలు డునామిస్ శక్తి:

పౌలు పరిశుద్ధాత్మ యొక్క ప్రభావాన్ని మరియు ఆయన శక్తివంతమైన పరిచర్యను గూర్చి తెలియజేస్తున్నప్పుడు 'డునామిస్'అనే ఈ పదాన్ని ఉపయోగించారు.

- Iకోరంథీయులు2:4 **మీవిశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారము చేసికొనక, దేవుని శక్తిని ఆధారము చేసికొని యుండవలెనని,**

అపోస్తులుడైన పౌలు యేసుక్రీస్తు వలె అదే శక్తిని డునామిస్ శక్తితో, పరిశుద్ధాత్మ దేవుని శక్తితో పనిచేశారు. పౌలు యొక్క పరిచర్యలో ఈ డునామిస్ శక్తి వెల్లడి ఆగుతాను గూర్చి అనేకమైన పదాలను మనము చదివియున్నాము. పౌలు రోగుల మీద చేతులు ఉంచినప్పుడు,ఆయన చేతి రుమాలు మరియు నడికట్టు నుండి కూడా శక్తి వెల్లడి అయ్యింది.

- **అపోస్తులు19:11-12 మరియు దేవుడు పౌలుచేత విశేషమైన అద్భుతములనుచేయించెను; అతనిశరీరమునకు తగిలిన చేతి గుడ్డ లైనను నడికట్లయినను రోగులయొద్దకు తెచ్చి నప్పుడు రోగములు వారిని విడిచెను, దయ్యములు కూడ వదలి పోయెను.**

## మన మాదిరి:

- ఈ యొక్క ఉదాహరణ నుండి మనము అనేక విషయాలు నేర్చుకోగలము.

- దేవుని యొక్క శక్తి ఎంత ప్రభవమైనది మరియు నిజమైనది అంటే అది వస్త్రాల నుండి కూడా ప్రవహిస్తుంది.
- ఎప్పుడయితే పౌలు రోగుల యొద్దకి వెళ్లలేడో లేదా రొగులు ఆయన యొద్దకు రాలేని పరిస్థితిలో ఈ యొక్క స్వస్థతా పరిచర్యవిధానము ఉపయోగపడినది.
- ఆ వస్త్రము అనేది విశ్వాసము విడుదల అవ్వడానికి ఒక కేంద్రముగా ఉండేది.
- పౌలు నేరుగా వచ్చి చేతులు ఉంచినప్పుడు ఎంత ప్రభావము వెల్లడి అయ్యేదో ఇందులో కూడా అంత ప్రభావము వెల్లడి అగుతూ ఉండేది.
- పౌలు తన పరిచర్యలో దేవుని యొక్క స్వస్థతతో కూడిన డైనమైట్ శక్తితో పరిచర్య చేశాడు.

యేసయ్య,యేసయ్య వలె పౌలు యొక్క జీవితములో పరిశుద్దాత్మ యొక్క స్వస్థతా శక్తి పనిచేసింది మరియు ప్రజలు విశ్వాసముతో స్వస్థతను పొందుకున్నారు.

## <u>పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందిన విశ్వాసుల్లో ఉన్న స్వస్థతా శక్తి:</u>

**మనకి శక్తి ఉంది:**

“ఈ డైనమైట్ శక్తి యేసుక్రీస్తు యొక్క చేతుల్లో ఉందని నాకు తెలుసు,ఈ డైనమైట్ శక్తి గొప్ప అపోస్తులుడైన పౌలు చేతుల్లో ఉండని నాకు తెలుసు అని కొందరు అంటారు. కానీ ఆ విషయము నేడు నాతో చేయవలసిన పని ఏమిటి?నేను ఒక సామాన్యమైన విశ్వాసిని ఈ

అసాధారణమైన శక్తి నా జీవితం మరియు పరిచర్యలో పనిచేస్తుందని ఏ విధంగా ఆశించగలము?

ఈ జటిలమైన ప్రశ్నకు జవాబుగా యేసయ్య పరలోకానికి వెళ్ళక ముందు చెప్పిన చివరి మాటలను చూద్దాము.

- **అపోస్తులు1:8 అయినను పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చు నప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేము లోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును**

ఇక్కడ శక్తికి,డునామిస్ అనే అదే పదము వివరించబడినది. ఇదే పదము యేసయ్య మరియు పౌలు యొక్క పరిచర్యలో వెల్లడి అయిన స్వస్థతా శక్తికి ఉపయోగించబడినది. పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందిన విశ్వాసులమైన మనము,వారిలో ఉన్న అదే డైనమైట్ శక్తి మనలోనూ ఉంది.

దేవునికి సాక్షులమైన మనము మన ద్వారా ఇతరులకి స్వస్థతను చేకూర్చే ఈ డునామిస్ శక్తిని వారిలోకి విడుదల చేయాలి. మన ద్వారా రోగులకు స్వస్థతా పరిచర్యను చేకూర్చడము ద్వారా దేవుడు తన వాక్కును ఋజువు పరచుకుంటారు. మనము కూడా సువార్తను ప్రభావితముగా యోరుషలేముకు, యూదయకు మరియు సమరయకు, భూమిదిగంతముల వరకు తీసుకుని వెళ్ళ గలము.

## గొప్పశక్తి:

అపోస్తుల కార్యముల గ్రంథములో ఉన్నట్లు మనము దేవునికి గొప్ప సాక్షులుగా ఉండుటకు ఈ శక్తిని కలిగి ఉంటాము.

- **అపోస్తులు4:33 ఇదియుగాక అపొస్తలులు బహు బలముగా ప్రభువైన యేసు పునరుత్థానమును గూర్చి సాక్ష్యమిచ్చిరి. దైవకృప అందరియందు అధికముగా ఉండెను.**

- **అపోస్తులు6:8స్తెఫను కృపతోను బలముతోను నిండినవాడై ప్రజల మధ్య మహత్కార్యములను గొప్ప సూచక క్రియలను చేయుచుండెను.**

గొప్పకార్యాలను చేయుటకు తోడ్పడే దేవుని సామర్థ్యమయిన పరిశుద్ధాత్మ శక్తి మనలోనే నివసిస్తూ,మనకి మరియు మన ద్వారా ఇతరులకి కూడా గొప్ప కార్యాలను జరిగిస్తుంది.

## కొలువలేనంత గొప్ప శక్తి:

అనేక మంది పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందిన విశ్వాసులు మరలా మరలా అధికమైన శక్తిని పంపమని ప్రార్థిస్తూ ఉంటారు. ఒక వేళ దేవుడు ఆ ప్రార్ధనకు జవాబు ఇచ్చి మనము పొందుకున్న దాని కన్నా అధికమైన శక్తిని పంపిస్తే మనము పేలిపోతాము. మనలో ఇప్పటికే ఆ డైనమైట్ శక్తి పనిచేయుచున్నది. మనలో ప్రతీ ఒక్కరము కదలుచున్న డైనమైట్ కర్ర అయి ఉన్నాము.

- **ఎఫెసీయులు3:20మనలో కార్యసాధకమైన తనశక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించువాటన్నిటి కంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవునికి,**

అనేకమార్లు మనము స్వస్థతను కోరుకుంటున్నప్పుడు విశ్వాసముతో మనలో ఉన్న శక్తిని విడుదల చేయకుండా పై నుంచి

దేవుని శక్తిని పంపించమని వేడుకుని ఓడిపోయాము. ఎందుకంటే మనలో నివశిస్తున్న పరిశుద్దాత్మ దేవునిలో స్వస్థతా శక్తి అంతా ఉంది.

**అది ప్రవహించనీయండి:**

- **యోహాను7:38 నాయందు విశ్వాసముంచు వాడెవడో లేఖనము చెప్పినట్టు వాని కడుపులోనుండి జీవజలనదులు పారునని బిగ్గరగా చెప్పెను.**

దేవుడు మనుష్యులను లక్ష్యపెట్టువాడు కాదు. మనము పరిశుద్దాత్మతో బాప్తిస్మం పొందినప్పుడు యేసుక్రీస్తులో మరియు అపోస్తులు,పౌలులో ఉన్న అదే శక్తి మనలో కూడా ఉంది. ఈ స్వస్థతా శక్తి అనేది పరిశుద్ధాత్మ దేవుని శక్తి.

**వివరణ:**

కొన్ని తప్పుడు మతాలు మనలో ఉన్న శక్తి మానవ ఆత్మకు చెందిన శక్తి అని తప్పుగా బోధిస్తున్నాయి. మనము మన లోపల ఉన్న శక్తి కోసము మాట్లాడుతున్నప్పుడు మనలో ఉన్న పరిశుద్ధాత్మ కోసం సంబోధిస్తున్నాము. మన మట్టుకు మనం స్వస్థత పొందడం గానీ లేదా ఇతరుల వల్ల పొందే స్వస్థత యేసుక్రీస్తు నామములోనే జరుగుతుంది. మనలోపల పరిశుద్ధాత్మ దేవుడు జీవించకుండా మరియు యేసుక్రీస్తు నామములో ఉన్న అధికారాన్ని ఉపయోగించకుండా మనము ఏమీ చేయలేము.

**పరిశుద్ధాత్మ దేవుని శక్తిని పొందుకోవడము:**

పరిశుద్ధాత్మ బాప్తిస్మమనేది విశ్వాసులందరికీ వాగ్దానం చేయబడినది.

- **అపోస్తులు1:4-5 ఆయన వారిని కలిసికొని యీలాగు ఆజ్ఞాపించెను మీరు యెరూషలేమునుండి వెళ్లక, నావలన వినిన తండ్రి యొక్క వాగ్దానముకొరకు కనిపెట్టుడి; యోహాను నీళ్లతో బాప్తిస్మము ఇచ్చెను గాని కొద్ది దిన ములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెద రనెను.**

సాక్షిగా ఉండుటకు విశ్వాసులు శక్తిని పొందుకోవాలి. విశ్వాసులు చెప్పిన దేవుని వాక్యాన్ని అద్భుతాలు,సూచక క్రియలు మరియు మహాత్కార్యాలు ఋజువు పరుస్తాయి.

- **అపోస్తులు1:8 అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చు నప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేము లోను, యూదయసమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును;**

## ❖ యూదులు:

పెంతెకోస్తు పండుగనాడు పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందిన యూదులు మొట్టమొదటిసారిగా దేవుని శక్తిని పొందు కున్నారు.

- **అపోస్తులు2:1-4 పెంతెకొస్తను పండుగదినము వచ్చి నప్పుడు అందరు ఒక చోటకూడియుండిరి.అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి యొకధ్వని ఆకాశము నుండి అకస్మాత్తుగా, వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. మరియుఅగ్నిజ్వాలల వంటి నాలుకలు విభాగింప బడినట్టుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్శక్తి అనుగ్రహించినకొలది అన్యభాషలతో మాటలాడసాగిరి.**

❖ **సమరయులు:**

ఆ తరువాత సమరయులు దేవుని శక్తిని పొందుకున్నారు.

- **అపోస్తులు8:14-17 సమరయవారు దేవుని వాక్యము అంగీకరించిరని యెరూషలేములోని అపొస్తలులు విని, పేతురును యోహానునువారియొద్దకుపంపిరి.వీరు వచ్చి వారు పరిశుద్ధాత్మను పొందవలెనని వారికొరకు ప్రార్థన చేసిరి. అంతకు ముందు వారిలో ఎవనిమీదను ఆయన దిగి యుండలేదు, వారు ప్రభువైన యేసునామమున బాప్తిస్మము మాత్రముపొందియుండిరి.అప్పుడు పేతురును యోహానును వారిమీద చేతు లుంచగా వారు పరిశుద్ధాత్మను పొందిరి.**

❖ **అన్యులు:**

కైసరములో ఉన్న అన్యులు,మొట్టమొదటిగా అన్య జనాంగములో దేవుని శక్తిని పొందుకున్నారు.

- **అపోస్తులు10:44-46 పేతురు ఈ మాటలు ఇంక చెప్పు చుండగా అతని బోధ విన్నవారందరిమీదికి పరిశుద్ధాత్మ దిగెను.సున్నతి పొందినవారిలో పేతురుతోకూడ వచ్చిన విశ్వాసులందరు, పరిశుద్ధాత్మ వరము అన్యజనులమీద సయితము కుమ్మరింపబడుట చూచి విభ్రాంతినొందిరి. ఏలయనగా వారు భాషలతో మాటలాడుచు దేవుని ఘనపరచుచుండగా వినిరి.**

ఆ తర్వాత ఎఫెసీయులు దేవుని శక్తిని పొందుకున్నారు.

- **అపోస్తులు19:2-6 వారుపరిశుద్ధాత్ముడున్నాడన్న సంగతి యేమేమువినలేదనిచెప్పిరి.అప్పుడతడుఆలాగైతే మీరు దేనిని బట్టి బాప్తిస్మము పొందితిరని అడుగగా వారు యోహాను బాప్తిస్మమును బట్టియే అని చెప్పిరి.అందుకు పౌలు యోహాను తన వెనుక వచ్చువానియందు, అనగా యేసు నందు విశ్వాసముంచవలెనని ప్రజలతో చెప్పుచు, మారు మనస్సు విషయమైన బాప్తిస్మమిచ్చెనన చెప్పెను. వారు ఆమాటలు విని ప్రభువైన యేసునామమున బాప్తిస్మము పొందిరి. తరువాతపౌలు వారిమీద చేతు లుంచగా పరిశుద్ధాత్మ వారిమీదికి వచ్చెను. అప్పుడు వారు భాషలతో మాటలాడుటకును ప్రవచించుటకును మొదలు పెట్టిరి.**

## శక్తితో పరిచర్య చేయడము:

### ❖ మట్టి పాత్రలు:

మనము పరిశుద్ధాత్మ నిధి కల్గిన మట్టి పాత్రలము. అద్భుతాలు మరియు స్వస్థతలనేది మన యొక్క శక్తిని బట్టి వచ్చేది కాదు. గానీ అది మనలో ఉన్న పరిశుద్ధాత్మ దేవుని శక్తిని బట్టి జరుగుతుంది.

- **IIకోరంథీయులు4:7 అయినను ఆ బలాధిక్యము మా మూలమైనది కాక దేవునిదై యుండునట్లు మంటి ఘటములలో ఈ ఐశ్వర్యము మాకు కలదు.**

- **మలాకీ 3:8 మానవుడు దేవుని యొద్ద దొంగిలునా? అయితే మీరు నా యొద్ద దొంగిలితిరి; దేనివిషయములో మేము నీ**

**యొద్ద దొంగిలితిమని మీరం దురు. పదియవ భాగమును ప్రతిష్ఠితార్పణలను ఇయ్యక దొంగిలితిరి.**

- **పరిశుద్ధాత్మ శక్తినిస్తాడు:**

మనము స్వస్థతా వరాలలో పనిచేయాలంటే పరిశుద్ధాత్మ దేవుని శక్తితో నింపబడి ఆయన నడిపింపు ప్రకారము ముందుకు వెళ్ళాలి. మన స్వంత బలము పైన ఆధారపడి పనిచేస్తే ఓటమి పాలు అవుతాము.

- **జెకర్యా4:6 అప్పుడతడు నాతో ఇట్లనెనుజెరుబ్బాబెలు నకు ప్రత్యక్షమగు యెహోవా వాక్కు ఇదే; శక్తిచేత నైనను బలము చేతనై ననుకాక నా ఆత్మచేతనే ఇది జరుగునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను.**

- **పునరుత్థానపు శక్తి:**

మృతులలో నుండి యేసయ్యను లేపిన అదే పరిశుద్ధాత్మ శక్తి విశ్వాసుల యొక్క చేతుల ద్వారా ప్రవహిస్తుంది.

- **ఎఫెసీయులు1:19-20 మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క దేవుడైన మహిమ స్వరూపియగు తండ్రి, తన్ను తెలిసి కొనుట యందు మీకు జ్ఞానమును ప్రత్యక్షతయునుగల మనస్సు అనుగ్రహించునట్లు, నేను నా ప్రార్థనలయందు మిమ్మును గూర్చివిజ్ఞాపనచేయుచున్నాను.ఆయన ఆ బలాతిశయము చేత క్రీస్తునుమృతులలోనుండిలేపి, సమస్తమైన ఆధిపత్యము కంటెను అధికారముకంటెను శక్తి కంటెను ప్రభుత్వము కంటెను, ఈ యుగమునందుమాత్రమే;**

- **అపోస్తులు4:33 ఇదియుగాక అపొస్తలులు బహు బలముగా ప్రభువైన యేసు పునరుత్థానమును గూర్చి సాక్ష్యమిచ్చిరి. దైవకృప అందరియందు అధికముగా ఉండెను.**

- **అపోస్తులు5:12 ప్రజలమధ్య అనేకమైన సూచకక్రియలును మహత్కార్యములును అపొస్తలులచేత చేయబడుచుండెను. మరియు వారందరు ఏకమనస్కులై సొలొమోను మంటప ములో ఉండిరి.**

### ❖ వాక్కును ఋజువుపరుస్తుంది:

అది సంఘపు విశ్వాసుల యొక్క పరిచర్యలో దేవుని శక్తిని మరియు పరిశుద్ధాత్మ దేవుని క్రియలను వెల్లడి చేసే అనేక విషయాలు అపోస్తులుల కార్య గ్రంథమంతా నిండుకుని యుంది.
అపోస్తలుడైన పౌలు వ్రాస్తూ,

- **Iకోరంథీయులు2:4-5మీవిశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారముచేసికొనక, దేవునిశక్తిని ఆధారముచేసికొని యుండ వలెనని, నేను మాటలాడినను సువార్త ప్రకటించినను, జ్ఞాన యుక్తమైనతియ్యనిమాటలనువినియోగింపక,పరిశుద్ధాత్మయు దేవునిశక్తియు కనుపరచు దృష్టాంతములనే వినియోగించితిని.**

అపోస్తలుడైన పౌలు పరిచర్యలో అతని బోధ మరియు ప్రసంగము లేఖ్యముతో కూడిన వాదనా సామర్థ్యము లేదా ఇతరులను ఒప్పింపజేయగలిగే తన మానవ మేధస్సును బట్టి కాదు. అతని

లోపల ఉన్న అద్భుతమైన పరిశుద్ధాత్మ శక్తి వెల్లడి అవ్వడము చేత అతని పరిచర్య బహు ప్రభావితముగా ఉంది. స్వస్థత మరియు విడుదల కావల్సిన మనుష్యుల శరీరములోనికి పౌలు పరిశుద్ధాత్మ దేవుని యొక్క శక్తి ప్రవహించే విధంగా చేశాడు.

పౌలు ప్రకటించిన సువార్త అద్భుతమైన శక్తి వెల్లడి అగుట చేత ఋజువు చేయబడి తద్వారా ప్రజలలో విశ్వాసమును కలుగజేసింది.

- **మార్కు16:20 వారు బయలుదేరి వాక్యమంతట ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడై యుండి, వెనువెంట జరుగుచు వచ్చిన;సూచక క్రియలవలన వాక్యమును స్థిరపరచుచుండెను. ఆమేన్.**

## ❖ శక్తిని నిరాకరించడము:

అనేక మంది క్రైస్తవులు వారి జీవితములో పరిశుద్ధాత్మ శక్తిని ఎందుకు అనుభవించరు. అంటే వారు తమ జీవితములో వీటిని గూర్చి సరైన బోధ లేదా తప్పుడు బోధ వినియుంటారు. కాబట్టి వారు పరిశుద్ధాత్మ దేవుని శక్తిని తృణీకరిస్తారు.

- **IIతిమోతి3:5 పైకి భక్తిగలవారివలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించని వారునై యుందురు. ఇట్టివారికి విముఖుడవై యుండుము.**

## ❖ మనకోరకు:

పరిశుద్ధాత్మ బాప్తిస్మము మనము పొందుకున్నప్పుడు, యేసు క్రీస్తులో మరియు అపోస్తులలో ఉన్న అదే శక్తి మన జీవితములోనూ

పనిచేస్తుంది. మనము మనకున్న అల్ప విశ్వాసముతో లేదా పరిశుద్ధాత్మ దేవునికి సరైన రీతిలో సమర్పించుకోలేని కారణం బట్టి మనము పరిశుద్ధాత్మ దేవుని నియంత్రస్తున్నాము. మనము పై నుంచి వచ్చిన శక్తితో నింపబడ్డాము!

### ❖ పరిశుద్ధాత్మ ద్వారా నడిపించబడటం:

యేసయ్య తండ్రి ద్వారా నడిపించబడ్డారు. నిజమైన స్వస్థత ఎప్పుడూ పరిశుద్ధాత్మ దేవుని శక్తి ద్వారా మరియు యేసు క్రీస్తు యందలి విశ్వాసము ద్వారా పనిచేస్తుంది. అయిననూ అనేక కారణాలు బట్టి ప్రజలు పరిశుద్ధాత్మ దేవుని యొక్క స్వస్థతా శక్తిని పొందుకోరు. ఈ కారణాలన్నీ మరొక పాఠములో వివరంగా చదువుకుందాము.

యేసయ్య అందరినీ,ప్రతి ఒక్కరినీ స్వస్థపరిచారు కానీ తండ్రి ఏమి చేయుచున్నాడో తాను చూచి,తానూ అదే పనిని చేస్తున్నట్లుగా యేసయ్య చెప్పారు.

- **యోహాను5:19-20&30 కాబట్టి యేసువారికిఇట్లు ప్రత్యుత్తర మిచ్చెను తండ్రియేది చేయుట కుమారుడు చూచునో, అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరడు; ఆయన వేటిని చేయునో, వాటినే కుమారుడును ఆలాగే చేయును.తండ్రి, కుమారుని ప్రేమించుచు, తాను చేయువాటి నెల్లను ఆయనకు అగపరచు చున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మరియు మీరు ఆశ్చర్య పడునట్లు వీటికంటె గొప్పకార్యములను ఆయనకు అగపరచును.నా అంతట నేనే ఏమియు చేయలేను; నేను విను నట్లుగా తీర్పు తీర్చుచున్నాను. నన్ను పంపిన వాని చిత్తప్రకారమే చేయగోరుదును గాని నా యిష్ట ప్రకారము చేయగోరను గనుక నా తీర్పు న్యాయమైనది.**

30వ వచనంలో యేసయ్య తన స్వంత చిత్తాన్ని కాక తండ్రి చిత్తాన్ని వెదుకుచున్నట్లుగా చెప్పారు.

## యేసయ్య పరిశుద్దాత్మ ద్వారా నడిపించబడ్డారు

యేసయ్య స్వస్థత పరిచర్య చేస్తున్నప్పుడు ఆయన పరిశుద్ధాత్మ ద్వారా నడిపించబడ్డారని మనము యోహాను రాసిన సువార్తలో చూస్తాము. ఇక్కడ ఇవ్వబడిన ఉదాహరణలో స్వస్థతకావాల్సినవారు అనేకులు ఉన్నప్పటికీ కూడా యేసయ్య పరిశుద్ధాత్మ దేవునికి సున్నితత్వము కలిగి ఆయన ఒక మనిషి యొద్దకి నడిపించబడ్డారు.

- **యోహాను5:1-9 అటు తరువాత యూదుల పండుగ యొకటి వచ్చెను గనుక యేసు యెరూషలేమునకు వెళ్లెను. యెరూషలేములో గొఱ్ఱల ద్వారము దగ్గర, హెబ్రీ భాషలో బేతెస్ద అనబడిన యొక కోనేరు కలదు, దానికి అయిదు మంటపములు కలవు.ఆ యా సమయములకు దేవదూత కోనేటిలో దిగి నీళ్లు కదలించుట కలదు. నీరు కదలింపబడిన పిమ్మట, మొదట ఎవడు దిగునో వాడు ఎట్టి వ్యాధిగల వాడైనను బాగుపడును,గనుక ఆ మంటపములలో రోగులు, గ్రుడ్డివారు, కుంటివారు ఊచకాలుచేతులు గలవారు,గుంపులుగాపడియుండిరి.అక్కడ ముప్పది యెనిమిది ఏండ్లనుండి వ్యాధిగల యొక**

**మనుష్యు డుండెను.యేసు, వాడు పడియుండుట చూచి, వాడప్పటికి బహుకాలమునుండి ఆ స్థితి లోను న్నాడని యెరిగిస్వస్థపడగోరుచున్నావా అని వాని నడుగగా;ఆ రోగి అయ్యా, నీళ్లు కదలింప బడి నప్పుడు నన్ను కోనేటిలోనికి దించుటకు నాకు ఎవడును లేడు గనుక నేను వచ్చునంతలో మరి యొకడు నాకంటె ముందుగా దిగునని ఆయనకు ఉత్తరమిచ్చెను. యేసు నీవు లేచి నీ పరుపెత్తికొని నడువుమని వానితో చెప్పగా వెంటనే వాడు స్వస్థత నొంది తన పరుపెత్తికొని నడిచెను.**

మనము కూడా యేసయ్యవలె పరిశుద్ధాత్మ నడిపింపుటకు సున్నితత్వము కలిగి స్వస్థత పరిచర్యను చేయాలి. యేసయ్య పరిశుద్ధాత్మ ద్వారా ఒక వ్యక్తి యొద్దకు ఏ విధంగా నడిపించబడ్డారో మనము కూడా మన దినా జీవితములో పరిశుద్ధాత్మ దేవుడు స్వస్థత పొందు కోవడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తి యొద్దకు మనలను నడిపిస్తారు.

## విశ్వాసము ద్వారా విడుదలయిన స్వస్థతా శక్తి:

"ఒక వేళ నాలోనే స్వస్థతా శక్తి ఉంటే (డైనమైట్ శక్తి) ఉంటే, ఎందుకని నా వ్యక్తిగత జీవితములో నేను అద్భుతాలను అనుభనిచలేకపోతున్నాను?" మనము పరిశుద్ధాత్మ ద్వారా ఎలా నడిపించబడాలో అనే విషయాన్ని నేర్చు కోవాలి. మనము మన విశ్వాసపు స్విచ్ ను ఆన్

చేయడము ద్వారా మన ఆత్మలో ఉన్న డైనమైట్ శక్తి రోగుల యొక్క శరీరములోనికి ఏ విధంగా ప్రవహిస్తుందో అన్న విషయాన్ని మనము నేర్చుకోవాలి.

❖ **విశ్వాసపు స్విచ్:**

పెద్ద పెద్ద పట్టణాలలో మరియు భవనాలలో విద్యుత్ సరఫరా అనేది చాలా ఎక్కువగా ఉంటుంది. ఎక్కువ వోల్టేజ్ నిచ్చే శక్తివంతమైన జెనరేటర్లు (డైనమో) వైర్ల ద్వారా ట్రాన్స్ ఫార్మర్ లకి ఇవ్వబడుతుంది. అక్కడ నుండి అది పెద్ద పెద్ద భావనములకు చివరిగా లైట్లు ఉన్న స్విచ్ కు ఇవ్వబడుతుంది.

మనము కరెంటు శక్తితో చుట్టూ చుట్టబడినప్పటికీ కూడా సంపూర్ణ చీకటిలో కూర్చోవడము సాధ్యమే. ఎవరైనా స్విచ్ ఆన్ చేసి ఆ లైటుకి కరెంటు ప్రవహించి ఆ గది అంతా వెలుగులో నిండుకుంటే తప్ప ఆ గదిలోనికి వెలుతురు రాదు. విశ్వాసము కూడా ఒక స్విచ్ వంటిదే. 12 సంవత్సరాల నుంచి రక్తస్రావంతో బాధపడుతున్న స్త్రీ యొక్క స్వస్థతలో జరిగిన అద్భుత విషయములో దేవుడు ఈ తాళపు చెవిని బయలుపరిచారు.

- **మార్కు5:34 అందుకాయన కుమారీ, నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెను, సమాధానము గలదానవై పొమ్ము; నీ బాధ నివారణయై నీకు స్వస్థత కలుగు గాక అని ఆమెతో చెప్పెను.**

యేసుక్రీస్తులో ఉన్న డైనమైట్ శక్తి ఆవిడ శరీరములో ప్రవహించడానికి,ఆవిడ విశ్వసమే కారణము. విశ్వాసమనే స్వేచ్ఛ దేవుని శక్తిని ప్రవహించే విధంగా చేస్తుంది. అది స్వస్థత పొందే వ్యక్తితో పాటు వచ్చిన ప్రజల యొక్క విశ్వాసము లేదా స్వస్థతా పరిచర్యను జరిగించే ప్రజల యొక్క విశ్వాసము అయినా అయి ఉండవచ్చు.

- **విశ్వాసము వస్తుంది:**

విశ్వాసము అనేది ఏ విధంగా వస్తుంది?మరియు ఏ రీతిగా పనిచేస్తుంది?అని అర్ధము చేసుకోవడానికి ఈ స్త్రీ యొక్క కధను చూద్దాము.

- **మార్కు5:27 ఆమె యేసునుగూర్చి వినినేను ఆయన వస్త్రములు మాత్రము ముట్టిన బాగు పడుదుననుకొని,**

యేసుక్రీస్తు కోసము వినినప్పుడు రక్తస్రావం కలిగిన స్త్రీకి విశ్వాసం వచ్చింది. వినుట వలన విశ్వాసము కలుగును.

- **రోమా10:17 కాగా వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును.**

ఎన్ని వ్యతిరేకాలు ఉన్నప్పటికీ ఆవిడ ముందుకు సాగి పోతూ, బహుశా ఈ స్త్రీకి యేసయ్యను గూర్చి మరియు ఆయన అద్భుత కార్యాలు చేయు శక్తిని గూర్చి వ్యక్తిగతమైన ప్రత్యక్షత పొందుతుందేమో.

అవి ఆవిడ ఒక వైద్యుని నుంచి మరొక వైద్యునికి వెళ్ళిన ప్రతీసారీ ఎంతో నిరాశ చెంది,తన ధనాన్ని అంతా కోల్పోయి మరియు ఆరోగ్యపరిస్థితి ఇంకా విషమంగా తయారయ్యింది. కానీ ఎప్పుడయితే తన ఆత్మలోనికి విశ్వాసం వచ్చిందో తాను తన ఇంటిని విడిచి యేసయ్య యొద్దకు వెళ్ళింది. మోషే ధర్మశాస్త్రం ప్రకారము తాను ఒక "అపవిత్రురాలు" కాబట్టి మత సంబంధమైన నాయకులు ఆవిడని చూస్తే రాళ్ళతో కొట్టి చంపుతారని,వారి కుటుంబ సభ్యులు ఆ స్త్రీని యేసయ్య యొద్దకు వెళ్ళకుండా నియంత్రించి ఉండవచ్చు. ఎప్పుడయితే ఆవిడ ఆత్మలోనికి విశ్వాసం వచ్చిందో, ఆవిడని ఎవ్వరూ ఆపలేకపోయిరి. తన యొక్క కడు బలహీన స్థితిలో కూడా యేసయ్య చుట్టూ ఉన్న జన సమూహమును త్రోసుకుంటూ,యేసయ్యని పట్టుకోడానికి ఆతృత పడింది. ఆవిడ యేసయ్య యొద్దకు చేరగా,సమాజ మందిరపు అధికారి ఆయనతో పాటు నడుచుచున్నప్పటికీ కూడా,ఆవిడ ఆగలేదు.

విశ్వాసము మన ఆత్మలోనికి వచ్చినప్పుడు మనము కూడా ఈ స్త్రీ వలె ఆగజాలని వారమవుతాము. మన భావాలు గతకాలము యొక్క నిరాశలు మరియు మత సంబంధమైన ఆచారాలు కూడా మనలకు ఆపజాలవు.

## విశ్వాసము మాట్లాడుతుంది:

అపోస్తులుడైన పౌలు వ్రాస్తూ,

- **రోమా10:6 అయితే విశ్వాసమూలమగు నీతి యీలాగు చెప్పుచున్నదిఎవడు పరలోకములోనికి ఎక్కి పోవును? అనగా క్రీస్తును క్రిందికి తెచ్చుటకు;**

“నేను అందరూ వైద్యులను సంప్రదించాను,వారు నాకు సహాయం చేయలేకపోయిరి” అని ఆ స్త్రీ చెప్పలేదు. లేదా “యేసయ్య నన్ను స్వస్థపరచగలడని ప్రార్థిస్తున్నాను” అని కూడా చెప్పలేదు కానీ తను పొందుకున్న నూతనమైన విశ్వాసముతో ఒక ఖచ్చితమైన మాటను చెప్పింది. “నేను కేవలము ఆయన వస్త్రపు చెంగును మాత్రము ముడితే స్వస్థత పొందుతాను!”

**ఇప్పుడు విశ్వాసము:**

- విశ్వాసము ద్వారా తాను స్వస్థత పొందుతానని ఆ స్త్రీకి తెలుసు.
- విశ్వాసము వచ్చినప్పుడు,మనము భవిష్యత్తులో నిరీక్షించి ఎదురుచూసే విషయాలు ప్రస్తుత కాలానికి వస్తాయి.

- **హెబ్రీ11:1 విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్న వనుటకు రుజువునై యున్నది.**

హెబ్రీ గ్రంథ కర్త విశ్వాసపు నిర్వచనాన్ని,ఇప్పుడు అనే పదముతో ప్రారంభించాడు. అది నిజముగా విశ్వాసము అయితే అది ఇప్పుడును గూర్చి మాట్లాడుతూ ఉంది! యేసయ్యను ముట్టగానే తనకు స్వస్థత అవుతుంది అనే విషయము ఆ స్త్రీకి తెలుసు. విశ్వాసము తన ఆత్మలో

ప్రత్యక్షమయిన అద్భుతాన్ని ఎంత వాస్తవము చేసింది అంటే, తాను తన శరీరములో ఆ స్వస్థత యొక్క ప్రత్యక్షతను పొందుకోకమునుపే ఆవిడది జరిగిపోయింది అని నమ్మియుంది.

## విశ్వాసము పనిచేస్తుంది:

ఆ స్త్రీ తన విశ్వాసము పైన ఆధారపడి యేసుక్రీస్తు యొక్క వస్త్రపు చెంగును ముట్టుకుంది.

- ముట్టడమనేది శక్తిని పంపిణీ చేయడానికి ఒక కేంద్రంగా ఉంది.
- పొందుకోవడానికి వీలుగా తన విశ్వాసాన్ని విడుదల చేసింది.
- అది స్వస్థత ప్రభావమును తన శరీరములో ప్రవహించేటట్లుగా చేసింది.

విశ్వాసము ఎప్పుడూ,విశ్వాసపు క్రియలతో పాటు ఉంటుంది. అపోస్తులుడైన యాకోబు ఈ విధంగా రాశాడు.

- **యాకోబు2:20 వ్యర్థుడా, క్రియలులేని విశ్వాసము నిష్ఫలమైనదని తెలిసి కొనగోరుచున్నావా?**

రేమా వాక్కు ప్రత్యక్షత ద్వారా కలిగే విశ్వాసము నీ ఆత్మలోనికి వస్తే,భవిష్యత్తు కాలములో జరుగుతాయి అని నువ్వు నిరీక్షించే ప్రతీ విషయము ప్రస్తుత కాలములోనికి వస్తాయి. మనము పనిచేయడానికి ప్రారంభించగా మన విశ్వాసాన్ని ధైర్యంగా పలుకడము ప్రారంభిస్తాము.

దేవుని యొక్క శక్తివంతమైన డునామిస్,డైనమైట్ స్వస్థతా శక్తి ప్రవహించడానికి,అది పొందుకోవడానికైనా లేదా విడుదల చేయడానికైనా విశ్వాసము అనేది ఒక స్విచ్ లాగ పనిచేస్తుంది. మన విశ్వాసపు స్విచ్ ను ఆన్ చేయడము ద్వారా మనము మనలో ఉన్న డైనమైట్ శక్తి స్వస్థత కావల్సిన వారి శరీరములోనికి ప్రవహిస్తుంది.

## మీ పునరాలోచనకై కొన్ని ప్రశ్నలు

1. యేసయ్యలోనూ,పౌలులోనూ మరియు నీలో ఉన్న డునామీస్ శక్తిని వివరిస్తూ ఒక మూడు పారా గ్రాఫులను వ్రాయండి?

2. అద్భుతాన్ని చేయడములో దేవుని యొక్క డునామిస్ శక్తి మరియు విశ్వాసము కలిసికట్టుగా ఏ విధంగా పనిచేస్తుంది?

3. విశ్వాసము మన జీవితములో క్రియాశీలకలంగా ఎప్పుడూ పనిచేస్తుంది?

***

# పాఠము-5

## హస్తనిక్షేపణ ద్వారా కలుగు స్వస్థత

స్వస్థత పరిచర్య చేయుటకు అనేక మార్గాలు ఉన్నాయి. అయినప్పటికీ క్రొత్త నిబంధనలో హస్త నిక్షేపణ అనేది తరచుగా ఉపయోగించే పద్ధతి. మనము పరిశుద్ధాత్మ దేవుని స్వరము వినినప్పుడు,ఆ సమయములో మనము ఏ విధంగా పనిచేయాలన్న విషయము. ఆయన మనకి బోధిస్తాడు.

మనము రోగుల పైన చేతులుంచినప్పుడు,మనలో ఉన్న దేవుని శక్తి ఇతరులలోనికి ప్రవహించడానికి మనము ఒక కేంద్రాన్ని ఏర్పరచుచున్నాము. రెండు వైర్లను కలపడము ద్వారా కరెంటును ప్రవహింపజేసే పద్ధతి వలె ఉంటుంది. చేతులుంచడం,నూనెలో అభిషేకించడం,చేతి రుమాలు లేదా వస్త్రము గానీ విశ్వాసాన్ని విడుదల చేయాడానికి ఒక కేంద్ర బిందువు వలె ఉంటుంది.

తరువాత పాఠంలో స్వస్థతా పరిచర్యను చేసేటప్పుడు మనము పలుకవల్సిన విశ్వాసపు మాటలను చదువు తాము. అనేకసార్లు మనము ఒక రోగి మీద చేతులుంచే ముందు,మనము సమయము తీసుకుని స్వస్థత గురించి తెలియజేసే లేఖనాలను వివరిస్తూ లేదా అటువంటి స్వస్థత జరిగిన వారి యొక్క సాక్ష్యాలను చెప్తూ వారి యొక్క విశ్వాసము విడుదలయ్యేటట్లుగా చేయాలి.

**హస్త నిక్షేపణ కొరకు చెప్పబడిన బైబిలు ఆధారాలు:**

- హస్తనిక్షేపణ యొక్క వేరులు పాత నిబంధనలో కూడా ఉన్నాయి.
- హస్త నిక్షేపణ ద్వారా వాస్తవమైన మరియు నిజమైన దేవుని శక్తి ప్రవహిస్తుంది అనే విషయాన్ని మనము అర్థము చేసుకోవాలి.
-

## <u>పాతనిబంధన యొక్క ఉదాహరణలు:</u>

❖ **మేక మీదికి పాపము పంపించబడుతుంది:-**

లేవీయకాండం పుస్తకంలో మేక మీదికి పాపము పంపించబడునట్లుగా చూస్తాము.

➢ **లేవీయకాండము16:21-22 అప్పుడు అహరోను సజీవమైన ఆ మేక తలమీద తన రెండు చేతులు ఉంచి, ఇశ్రాయేలీయుల పాపములన్నియు, అనగా వారి దోషములన్నియు వారి అతిక్రమము లన్నియు దానిమీద ఒప్పు కొని, ఆ మేకతలమీద వాటిని మోపి, తగిన మనుష్యుని చేత అరణ్యము లోనికి దాని పంపవలెను.ఆ మేక వారి దోషము లన్నిటిని ఎడారి దేశమునకు భరించి పోవును. అతడు అరణ్యములో ఆ మేకను విడిచిపెట్టవలెను.**

- ❖ **జ్ఞానము బదిలీ చేయబడినది:-**

మోషే,యెహోషువ మీద హస్త నిక్షేపణ చేయగా,అతని మీదకి జ్ఞానాత్మ వచ్చింది.

- ➢ **ద్వితీయోపదేశకాండము34:9 మోషే తన చేతులను నూను కుమారుడైన యెహోషువమీద ఉంచి యుండెను గనుక అతడు జ్ఞానాత్మ పూర్ణు డాయెను; కాబట్టి ఇశ్రాయేలీయులు అతని మాట విని యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు చేసిరి.**

- ❖ **ప్రాథమిక సూత్రాలు:-**

యేసుక్రీస్తు యొక్క ప్రాథమిక సూత్రాలలో హస్త నిక్షేపణ కూడా ఒకటని హెబ్రీయులకు రాసిన పత్రికల్లో మనము చూస్తాము.

- ➢ **హెబ్రీ 6:1-2 కాబట్టి నిర్జీవక్రియలను విడిచి, మారు మనస్సుపొందుటయు, దేవునియందలివిశ్వాసమును బాప్తిస్మములనుగూర్చినబోధయు,హస్తనిక్షేపణమును, మృతుల పునరు త్థానమును, నిత్యమైన తీర్పును అను పునాదిమరలవేయక,క్రీస్తునుగూర్చిన మూలోపదేశము మాని, సంపూర్ణుల మగుటకు సాగిపోదము.**

హస్త నిక్షేపణ అనేది ఇప్పుడు ఒకరిలో ఉన్నది మరొకరికి బదిలీ చేయడానికి ఉపయోగించబడుతూ ఉండేది.

- ❖ **పరిశుద్ధాత్మను పొందుకున్నారు:-**

పౌలు ఎఫెసీ పట్టణంలోని విశ్వాసుల పై చేతులుంచి నప్పుడు వారు పరిశుద్ధాత్మ అభిషేకాన్ని పొందు కున్నారు.

- **అపోస్తులు19:6 తరువాత పౌలు వారిమీద చేతు లుంచగా పరిశుద్ధాత్మ వారిమీదికి వచ్చెను. అప్పుడు వారు భాషలతో మాటలాడుటకును ప్రవచించుటకును మొదలుపెట్టిరి.**

హస్త నిక్షేపణ ద్వారా ఇతరులలో ఉన్న ఆత్మీయ వరాలను ప్రజ్వలింపజేయమని పౌలు తిమోతికి చెప్పాడు.

**IIతిమోతి1:6 ఆ హేతువుచేత నా హస్తనిక్షేపణమువలన నీకు కలిగిన దేవుని కృపావరము ప్రజ్వలింప చేయవలెనని నీకు జ్ఞాపకము చేయుచున్నాను.**

ఈ అన్నీ ఉదాహరణలో హస్త నిక్షేపణ ద్వారా ఆత్మీయ వారాలు ఇతరులలోకి ప్రవహిస్తాయి అని లేఖనాలలో ఉంది.

- **తేలికగా ఎంచవద్దు:-**

హస్తనిక్షేపణ పరిచర్యను తేలికగా ఎంచకూడదు. మనకు పరిచర్య చేసేవారిని గుర్తించి,తెలుసుకుని వారిని గౌరవించాలి.

**Iథెస్సలోనీకయులు 5:12 మరియు సహోదరులారా, మీలో ప్రయాసపడుచు ప్రభువునందు మీకు పైవారైయుండి మీకు బుద్ధి చెప్పువారిని మన్ననచేసి;**

హస్తనిక్షేపణ ఎప్పుడూ పరిశుద్దాత్మ వరాలను ప్రేరేపించడానికి, పరిచర్య నిమిత్తము ప్రత్యేకపరచడానికి లేదా పరిచర్య ధర్మాన్ని గుర్తించడానికి హస్తనిక్షేపణను చేస్తూ ఉంటారు. ఇది భావో ద్రేకముతో చేయకూడదు కానీ పరిశుద్ధాత్మ నడిపింపు ప్రకారము మనము దీనిని చేయాలి.

- **Iతిమోతి5:22 త్వరపడి యెవనిమీదనైనను హస్త నిక్షేపణము చేయకుము. పరులపాపములలో పాలి వాడవై యుండకుము. నీవు పవిత్రుడవుగా ఉండునట్లు చూచుకొనుము.**

## యేసయ్య హస్త నిక్షేపణ ద్వారా పరిచర్య చేసారు

యేసయ్య ప్రజలకి స్వస్థత పరిచర్య చేయుచున్న ప్రతీసారి ఆయన ప్రజల యొద్దకు పెళ్ళి వారి పై చేతులుంచి,వారిని తాకి స్వస్థపరిచారు.

- **కుష్టు రోగి:-**

కుష్టురోగము భయంకరమైన అంటువ్యాధిగా ఆ దినాలలో భావించేవారు. అయినప్పటికీ ఆ కుష్ట రోగి యేసయ్యను స్వస్థపరచమని అడిగినప్పుడు యేసయ్య హస్తనిక్షేపణ ద్వారా,ముట్టిఅతనినిస్వస్థపరిచెను.

- **మార్కు1:40-41 ఒక కుష్ఠరోగి ఆయనయొద్దకు వచ్చి ఆయన యెదుట మోకాళ్లూనినీకిష్టమైతే నన్ను శుద్ధునిగా చేయగలవని ఆయనతో చెప్పి, ఆయనను వేడుకొనగా; ఆయన కనికరపడి, చెయ్యిచాపి వానిని ముట్టినాకిష్టమే; నీవు శుద్ధుడవు కమ్మని వానితో చెప్పెను.**

❖ **యాయీరు కుమార్తె:-**

యేసయ్య చనిపోయిన యాయీరు కుమార్తె యొద్దకు వెళ్లినప్పుడు ఆమె చేయి పట్టి (హస్త నిక్షేపణ) చేసి చని పోయిన ఆ భౌతిక శరీరములోనికి జీవాన్ని ప్రకటించెను.

- **మార్కు5:35-42 ఆయన ఇంకను మాటలాడు చుండగా, సమాజమందిరపు అధికారి యింట నుండి కొందరు వచ్చినీ కుమార్తె చనిపోయినది; నీవిక బోధకుని ఎందుకు శ్రమపెట్టుదు వనిరి. యేసు వారు చెప్పినమాట లక్ష్య పెట్టకభయ పడకుము, నమ్మిక మాత్రముంచుమని సమాజమందిరపు అధికారితో చెప్పి; పేతురు, యాకోబు, యాకోబు సహోదరుడగు యోహాను అనువారిని తప్ప మరి ఎవరినైనను తన వెంబడిరానియ్యక; సమాజమందిరపు అధికారి యింటికి వచ్చి, వారు గొల్లుగానుండి చాల యేడ్చుచు, ప్రలాపించుచు నుండుట చూచి; లోపలికి పోయి మీరేల గొల్లుచేసి యేడ్చు చున్నారు? ఈ చిన్నది నిద్రించు చున్నదే గాని చనిపోలేదని వారితో చెప్పెను. అందుకు వారు ఆయనను అపహసించిరి. అయితే ఆయన వారి నందరిని బయటకు పంపివేసి, ఆ చిన్న దాని తల్లి దండ్రులను తనతో ఉన్నవారిని వెంటబెట్టు కొని, ఆ చిన్నది పరుండి యున్న గదిలోనికి వెళ్లి; ఆ చిన్నదాని చెయిపట్టి తలీతాకుమీ అని ఆమెతో**

**చెప్పెను. ఆ మాటకు చిన్నదానా, లెమ్మని నీతో చెప్పు చున్నానని అర్థము. వెంటనే ఆ చిన్నది లేచి నడవ సాగెను; ఆమె పండ్రెండు సంవత్సరముల ప్రాయము గలది. వెంటనే వారు బహుగా విస్మయ మొందిరి.**

## ❖ చెవిటి మరియు మూగవాడు స్వస్థపరచబడటం:-

చెవిటి మరియు మూగ వ్యక్తిలో యేసయ్య రోగంతో పీడించ బడుతున్న ఆ శరీర భాగాన్ని ముట్టి ఆ వ్యక్తిని స్వస్థపరచి నట్లుగా మనము చూస్తాము. ఆయన తన వ్రేళ్ళను చెవిటి వాని యొక్క చెవిలో మరియు నాలుక పైన ఉంచి వానిని స్వస్థ పరిచెను.

- **మార్కు7:31-35 ఆయన మరల తూరు ప్రాంతములువిడిచి, సీదోనుద్వారా దెకపొలి ప్రాంతముల మీదుగా గలిలయ సము ద్రమునొద్దకు వచ్చెను. అప్పుడు వారు చెవుడుగల నత్తి వాని ఒకని ఆయనయొద్దకు తోడుకొనివచ్చి, వానిమీద చెయ్యి యుంచుమని ఆయననువేడుకొనిరి. సమూహములో నుండి ఆయన వానిని ఏకాంతమునకు తోడుకొనిపోయి, వాని చెవులలో తన వ్రేళ్లుపెట్టి, ఉమ్మివేసి, వాని నాలుక ముట్టి; ఆకాశమువైపు కన్నులెత్తి నిట్టూర్పు విడిచి ఎప్ఫతా అని వానితో చెప్పెను; ఆ మాటకు తెరవ బడు మని అర్థము. అంతట వాని చెవులు తెరవ**

**బడెను, వాని నాలుక నరము సడలి వాడు తేటగా మాటలాడుచుండెను.**

యేసయ్య రోగుల పై తన చేయిని ఉంచడం అనేది మనము గమనించవలసిన విషయము. అనేక సందర్భాలలో ఆయన స్వస్థత పొందవలసిన భాగములో ఆయన చేయి ఉంచి బాగుచేశారు. ఒక వేళ మన ఆచార సంబంధమైన ప్రార్ధన ఎప్పుడూ రోగి తల మీద చేయి ఉంచి, ప్రార్ధన చేయడమైతే మనము యేసుక్రీస్తు నుండి ఒక పాఠము నేర్చుకోవాలి.

## విశ్వాసులందరూ చేతులు ఉంచి పరిచర్య చేయడం ద్వారా స్వస్థతా కార్యాలను చేయాలి.

❖ **అపోస్తులుడైన పౌలు:-**

అపోస్తులుడైన పౌలు కూడా రోగుల మీద చేతులు ఉంచి స్వస్థపరిచారు.

➢ **అపోస్తులు28:8 అప్పుడు పొప్లి యొక్క తండ్రి జ్వరము చేతను రక్తభేదిచేతను బాధపడుచు పండుకొనియుండెను. పౌలు అతనియొద్దకు వెళ్లి ప్రార్థనచేసి, అతని మీద చేతులుంచి స్వస్థపరచెను.**

❖ **నేటి విశ్వాసులు:-**

యేసయ్య మరియు పౌలు అనేకులను స్వస్థపరిచారు. వారు స్వస్థతా పరిచర్య చేయుచున్నప్పుడు వారిని

తాకారు. విశ్వాసులమైన మనము రోగుల పై చేతులు ఉంచమని మనకి ఆజ్ఞాపించబడినది.

- **మార్కు 16:17-18 నమ్మినవారివలన ఈ సూచక క్రియలు కనబడును; ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్లగొట్టుదురు; క్రొత్తభాషలు మాట లాడుదురు, పాములను ఎత్తిపట్టుకొందురు, మరణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు, రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను.**

మార్కు సువార్తలో వ్రాయబడిన యేసుక్రీస్తు యొక్క చివరి మాటలు రోగుల పై ఆయనకున్న కనికరాన్ని మరియు ప్రేమను వ్యక్తపరుస్తుంది. నేడు మనము కూడా రోగుల పై చేతులు ఉంచాలి.

## రోగుల పై చేతులు ఉంచడానికి ఇవ్వబడిన ఆచరణాత్మక హెచ్చరికలు:

**గమనిక:**

రోగులకు స్వస్థతా పరిచర్య చేయడానికి ఇక్కడ కొన్ని అనుసరించవలసిన పద్ధతులను తెలియజేస్తున్నాము. మేము ఈ పద్ధతులనే ఖచ్చితంగా అనుసరించమని చెప్పడం లేదు గానీ,ఈ పద్ధతులు మాకును మరియు ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించిన వేలాది మందికి విజయాన్ని తీసుకుని వచ్చినది.

రోగుల పై చేతులు ఉంచడానికి మనం అనుసరించవలసిన ఖచ్చితమైన పద్దతులు ఉన్నాయి. ఇవి దేవుని వాక్యం పైన మరియు దీర్ఘసంవత్సరాల అనుభవముతో చెప్ప బడిన విషయాలు.

### ❖ ఎక్కడ నిలబడాలి:-

మన శరీరమంతటిలో దేవుని యొక్క స్వస్థతా శక్తి ఉంది. కాబట్టి మనము వీలైనంతమట్టుకు రోగి యెదుట నిలువ బడడానికై ప్రయత్నము చేయాలి. దీని ద్వారా ఎటువంటి ఆటంకాలు లేకుండా ఆ వ్యక్తి మన వైపే చూస్తూ మనం చెప్పే మాట పై దృష్టి పెట్టడానికై వీలవుతుంది. పరిశుద్దాత్మ నడిపింపును బట్టి వీలయితే ఒక చేయి లేదా రెండు చేతులను పరిశుద్ధాత్మ నడిపింపు ప్రకారము ఉపయోగించండి.

### ❖ అవసరాన్ని గుర్తించండి:-

ఏ నిర్ధిష్టమైన అవసరము కోసం వారు దేవుడు కార్యము చేస్తాడని నమ్ముచున్నారో అన్న విషయాన్ని ప్రజలను అడిగి తెలుసుకోండి. ఉదాహరణకు ఒక వీల్ చైర్ లో ఉన్న వ్యక్తి కాలు పనిచేయడం లేదని మనము అనుకుంటాము. గానీ ఆ వ్యక్తి తలనొప్పి బాగుపడుతుందని అని యేసయ్య దగ్గరికి వచ్చి ఉండవచ్చు.

మీ యొక్క ప్రశ్న తీరు,స్వస్థత పొందకోరుచున్న వ్యక్తి అద్భుతము జరుగుతుంది అనే విశ్వాసంతో మీకు జవాబు ఇచ్చేటట్లుగా మీ యొక్క ప్రశ్న ఉండాలి.

ఆ వ్యక్తి మీకు దీర్ఘమైన చెడు విషయాలు (వ్యతిరేక విషయాలు చెప్పే సమయాన్ని అతనికి ఇవ్వవద్దు). ఇలా చేయడం ద్వారా వారు “నా పరిస్థితి వ్యత్యాసమైనది దేవుడు నన్ను స్వస్థపరచుట ఆయనకి కష్టమని చెబు తున్నారు”. ఇలాంటి మాటలు చెప్పేటప్పుడు వారిని ఆటంకపరచండి. **“దేవుడు నీకు ఈ సమయంలో ఒక గొప్ప కార్యాన్ని చేస్తారని నీవు ఎదురు చూస్తున్నావా?”**అనే ప్రశ్నను అడగండి.

సున్నితంగా మరియు మంచి దృక్పథంతో ఉండి వారు అనుమానంతో మరియు అవిశ్వాసంతో చెప్పే వ్యతిరేక మాటలను,మాట్లాడకుండా వారిని నియత్రించండి. ఇది మీ విశ్వాసాన్ని నీరుకార్చి అద్భుతాన్ని జరగనివ్వదు. వారు మీకేది చెప్తున్నప్పటికీ కూడా దేవునికి ఇది చాలా సులువైన కార్యమే అని చెప్పి జవాబు ఇవ్వండి. ఇది మీ మనస్సును దేవుని యొక్క శక్తి పైన మరియు వారిని స్వస్థపరచాలనే దేవుని చిత్తము పైన మీ మనస్సును కేంద్రీకరిస్తుంది.

- **మత్తయి19:26 యేసు వారిని చూచిఇది మనుష్యులకు అసాధ్యమే గాని దేవునికి సమస్తమును సాధ్యమని చెప్పెను.**

వ్యతిరేక మాటలు అనుమానాన్ని కలిగిస్తాయి. స్ఫూర్తి దాయకపు మాటలు దేవుని పై విశ్వాసాన్ని కలిగిస్తుంది.

## స్వస్థత పొందాల్సిన భాగాన్ని ముట్టండి:

స్వస్థత పొందవలసిన భాగాన్ని నేరుగా ముట్టుట ద్వారా పరిశుద్ధాత్మ శక్తి ఆ భాగములోనికి ప్రవహిస్తుంది.

- **మత్తయి9:29 వారునమ్ముచున్నాము ప్రభువా అని ఆయనతో చెప్పిరి. అప్పుడాయన వారి కన్నులు ముట్టిమీ నమ్మిక చొప్పున మీకు కలుగు గాక అని చెప్పినంతలోఒ వారి కన్నులు తెరువ బడెను.**

ఇతరుల యొక్క జననాంగాలపైనా ఎప్పుడూ చేతులు వేయవద్దు. ఒకవేళ అవతల వ్యక్తి వేరే లింగానికి సంబంధించిన వారైతే మీరు నేరుగా వారి మీద చేతులు ఉంచక అదే లింగానికి సంబంధించిన వారి యొక్క సహాయాన్ని తీసుకుని,వారిని ఆ ప్రాంతం పైన చేతులు ఉంచమని చెప్పి మీరు వారి చేతులు పై మీ చేతులను ఉంచండి.

లేదా రోగిని ఆ భాగం పై చేతులు ఉంచమని చెప్పి మీరు వారి పై మీ చేతులు ఉంచండి. లేదా రోగ తల పై మీ చేతులు ఉంచండి.

**దేవుని యొక్క శక్తిని విడుదల చేయండి:-**

మీరు రోగి పై చేతులు ఉంచినప్పుడు దేవుని వాక్యములో ఉన్న వాగ్ధానం పై నమ్మిక ఉంచి అవతల వ్యక్తి స్వస్థత పొందుచున్నాడని మానసికమైన దృశ్యము కలిగి, ఉండండి. మీరు ధైర్యంగా దేవుని వాక్యాన్ని ప్రకటిస్తూ, మాట్లాడుతూ, పని చేస్తూ అద్భుతము జరగాలని ఎదురు చూస్తూ ఉంది మీలో ఉన్న పరిశుద్ధాత్మ శక్తిని అవతల వారి శరీరంలోనికి ప్రవహించనీయండి.

**అనేకులకు పరిచర్యను చేయండి:-**

ఒకపేళ పరిచర్య చేయించుకోవడానికి అనేక మంది ప్రజలు ఉండి,స్వస్థతా అభిషేకము బహుబలముగా ఉన్నప్పుడు మీరు వారి యొక్క సమస్యలను సమయం తీసుకుని వినకుండా వేగంగా ముందుకు వెళ్ళండి.

ప్రజలు మిమ్ములను ఆపి మీ దృష్టిని వారి పైకి రాబట్టుకోవాలని అనుకుంటారు. వారి సమస్యే అందరి కన్నా చాలా సమయం తీసుకుంటుందని వారు అనుకుంటారు కానీ ఇది కేవలము వారి యొక్క అవిశ్వాసము, అవిధేయత, వాక్యం పై అవగాహన లేకపోవడము మరియు గర్వము. ప్రజలు మీవిశ్వాసాన్ని నీరు కారనీయకుండా ఆ క్షణంలో మీకున్న బలమైన అభిషేకాన్ని ఆర్పనీయకుడి.

పరిశుద్ధాత్మ యొక్క బలమైన అభిషేకంతో వేగంగా వెళ్ళి కొద్ది సమయములోనే ఎక్కువ మంది పై మీ చేతులు ఉంచండి.

## మీ విశ్వాసాన్ని విడుదల చేయండి:

రోగుల పై మీ చేతులు ఉంచినప్పుడు,వారి స్వస్థత కొరకు మీ విశ్వాసాన్ని విడుదల చేయండి. గానీ, శక్తితో పడి పోవడం కోసమో లేదా ఆత్మ చేత క్రిందకి పడిపోవడం కోసమో కాదు. కొన్నిసార్లు ప్రజలు పరిశుద్ధాత్మ శక్తితో క్రిందకి పడిపోయినప్పటికీ కూడా స్వస్థత పొందారు. మరి కొంతమంది క్రిందకి పడకుండగానే స్వస్థత పొందుతారు. కొంత మంది కేవలము క్రింద పడిపోవాలని వస్తారు. కాబట్టి వారు దానినే పొందుకుంటారు. ఎప్పుడూ ఒక వ్యక్తి స్వస్థపరచబడాలని మీ విశ్వాసాన్ని విడుదల చేయండి.

**వీపు,మెడ మరియు నడుము భాగాన్ని స్వస్థపరచడము:-**

అనేకమంది వెన్నుపూస సమస్యలతో బాధపడుతూ, వెన్నుపూస మధ్య నరాలు, నలిగిపోవడం వల్ల, వెన్ను పూస అరిగిపోవడము వల్ల తీవ్రమైన నడుము నొప్పితో బాధపడుతున్నారు. పూసల మధ్య నలిగిపోయిన నరము మెదడు నుంచి మంచి సిగ్నల్ ను పొందుకోక పని చేయవల్సిన కండరానికి గానీ లేదా అవయవానికి గానీ నడుము నొప్పితో పాటు అనేకమైన సమస్యలను కలుగ జేస్తుంది.

నడుము నొప్పితో బాధపడేవారు,వెనక భాగంలో చేయి గానీ ఒకదాని కంటే,మరొక దాని కంటే పొట్టిగా ఉంటుంది. నడుము సరిచేయబడుతున్న సమయములో ఆ వ్యక్తి యొక్క చేతి వ్రేళ్ళు లేదా కాళ్ళ వ్రేళ్ళు సమానము అవుట

చేత దేవుని స్పష్టమైన స్వస్థతా శక్తి కనబడే రీతిలో వెల్లడి అవుతుంది.

## వెన్ను పై భాగాన్ని స్వస్థపరచడం:-

వెన్నుపై భాగాలకు పరిచర్య చేయుచున్నప్పుడు,ఆ వ్యక్తులని నిలుచుకోమని చెప్పి,కాళ్ళను దూరంగా పెట్టి, చేతులను విశ్రాంతి పొందే రీతిగా ఉంచమని,వాటిని దూరంగా చాచండి. తరువాత చేతులకు ఉన్న వ్రేళ్ళు ఒక దానితో ఒకటి మెల్లగా దగ్గరికి తీసుకునిరండి. సహజంగా ఒక చెయ్యి పొట్టిగా ఉంటుంది.

స్వస్థత పొందే వ్యక్తిని మరియు ఇతరులను కళ్ళు తెరచి చూడమనండి. చేతులు అంటకుండా ఆ వ్యక్తిని రెండు చేతులకి మధ్య అరఅంగుళము దూరంగా ఉండేటట్లు చూడండి. మీరు వారిని వారి చేతులు మీ చేతుల పై ఉంచమని చెప్పండి. (హస్త నిక్షేపణ)

దేవుని యొక్క శక్తిని విడుదల చేస్తూ, వెన్నుపూస నడుము, కండరాలు మరియు నరాలన్నీ స్వస్థత పొంది సరైన స్థానానికి వెళ్ళమని ఆజ్ఞాపించండి. అవి సరైన స్థానానికి వెళ్తున్నప్పుడు గమనించండి. అమరిక ముగిసిన తర్వాత వారి వెన్నును కదిపి పరీక్షించుకో మనండి. వారి నొప్పికి ఏమైనదో అని ధైర్యంగా అడగండి వెంటనే దేవుని నామానికి మహిమను చెల్లించండి.

**మెడను స్వస్థపరచుట:-**

మెడ స్వస్థత కావలసిన వ్యక్తికి పరిచర్య చేయడానికి,ఆ వ్యక్తి ముందు మీరు నిలువబడి,మీ రెండు చేతులను మెడ చుట్టూ ఉంచి,మీ చూపుడు వేలును తల భాగము క్రింద, మెడ దగ్గర వెన్నుపూస ప్రారంభమయ్యే స్థలములో ఉంచండి. దేవుని యొక్క శక్తిని విడుదల చేస్తూ, వెన్ను పూస, నడుము, కండరాలు మరియు నరాలన్నీ స్వస్థత పొంది సరైన స్థానానికి వెళ్ళమని ఆజ్ఞాపించండి. చాలా మెల్లగా వాళ్ళ మెడను అన్నీ వైపులకు త్రిప్పండి. మీ చేతులు తీసివేసి మెడను త్రిప్పమనండి. "నొప్పి ఏమైనదని"?అని ధైర్యంగా అడగండి వెంటనే వారితో కలిసి, దేవుని నామాన్ని మహిమ పరచండి.

**నడుము యొక్క స్వస్థత:-**

నడుము యొక్క ఎముకలు సరిగ్గా లేకపోవడం వల్ల అది నడుము భాగంలో సయాటికా భాగంలో మరియు కళ్ళు సరైన విధముగా ఉండవు. ఆ వ్యక్తి ముందు నిలువబడి ఆ వ్యక్తి యొక్క నడుము ఎముక మీద (పెల్విక్ ఎముక, ఎముకల గూడు క్రింద భాగంలో) చేయి ఉంచండి. ఒక వేళ ఆ వ్యక్తి వేరే లింగానికి సంబంధించిన వారైతే వారి చేయి మీద, వారి చేయిని అక్కడ ఉంచమని చెప్పి వారి చేయి పై మీ చేయిని ఉంచండి. విశ్వాసముతో దేవుని శక్తిని వారిలో ప్రవహించనీయండి.

నడుము ఎముకలను, సాక్రమ్ ఎముకను మీరు ఆజ్ఞాపించినప్పుడు వారి శరీరమంతా అటు ఇటు కదులుతూ అవయవాలన్నీ సరైన స్థానంలో అమర్చ

బడతాయి. మరల ఆ వ్యక్తిని అటు ఇటు కదలమని చెప్పి వారి శరీరాలను పరీక్షించండి. "నొప్పి ఏమైనది?"అని ధైర్యంగా అడగండి వెంటనే వారితో కలిసి దేవుని నామాన్ని మహిమపరచండి.

**అభిషేక నూనె రాయడం ద్వారా జరిగే స్వస్థత:-**

ఒక వ్యక్తి తల పైన నూనె పోయడం ద్వారా మీ వ్రేళ్లతో ఆ వ్యక్తి నుదుటి పైన నూనె రాయడం వల్ల నూనెతో అభిషేకించడం అనేది జరుగుతుంది.

**పెద్దలు నూనె రాసి ప్రార్థించాలి:-**

ఈ స్వస్థతా పద్దతిని సహజంగా సంఘపెద్దలు ఉపయోగిస్తూ ఉంటారు. సాతాను రోగంతో దాడి చేయడానికి పాపమనేది తెరవబడిన ద్వారంగా ఉన్నప్పుడూ, ఇది ఒక ప్రభావితమైన స్వస్థతా పద్దతి. ఒకవేళ పాపము కారణమైతే,స్వస్థత పొందుకోవడానికి పాపాన్ని ఒప్పుకుని,విడిచిపెట్టి మరియు దేవుని క్షమాపణ అడగాలి.

- **యాకోబు5:14-16 మీలో ఎవడైనను రోగియై యున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింప వలెను; వారు ప్రభువు నామమున అతనికి నూనె రాచి అతని కొరకు ప్రార్థన చేయవలెను. విశ్వాస సహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును, ప్రభువు అతని లేపును; అతడు పాపములు చేసిన వాడైతే పాపక్షమాపణ నొందును. మీ పాపములను**

**ఒకనితోనొకడు ఒప్పుకొనుడి; మీరు స్వస్థత పొందునట్లు ఒకనికొరకు ఒకడు ప్రార్థనచేయుడి. నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహు బలము గలదై యుండును.**

రోగిగా ఉన్న వ్యక్తి,సంఘ పెద్దను నూనె రాసి స్వస్థతా ప్రార్ధనను చేయమనే ప్రతీ వారికి ఈ వాగ్దానము ఇవ్వ బడినది.

**శిష్యులు నూనె రాసి ప్రార్థన చేశారు:-**

- **మార్కు6:13 అనేక దయ్యములు వెళ్లగొట్టుచు నూనెరాచి అనేకులగు రోగులను స్వస్థపరచుచు నుండిరి.**

**నేడు మనం నూనె రాసి ప్రార్ధన చేయాలి:-**

బైబిలు గ్రంథమంతటిలో నూనె పరిశుద్దాత్మకు గుర్తుగా ఉంది. ఒక వ్యక్తి పరిశుద్దాత్మ బాప్తిస్మం పొందు కున్నప్పుడు అతనిలోనే స్వస్థతా శక్తి అనేది ఉంటుంది. కాబట్టి ఇక మీదట సాదృశ్యంగా ఉన్న నూనెను ఉపయోగించాల్సిన అవసరము లేదు. అయినప్పటికీ తాకడానికి ఒక కేంద్రంగా ఉండి విశ్వాసాన్ని విడుదల చేయడంలో నూనె ఎంతగానో తోడ్పడుతుంది. నూనె రాయడంతో పాటు రోగి స్వస్థత పొందడానికి విశ్వాసంతో కూడిన ప్రార్ధన కూడా చేయాలి.

- **యాకోబు5:15 విశ్వాససహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును, ప్రభువు అతని లేపును; అతడు పాపములు చేసినవాడైతే పాపక్షమాపణ నొందును.**

నూనె రాయడం అనేది ఎప్పుడూ అనాలోచితంగా చేయకూడదు. ఆ కార్యాన్ని ఆసక్తితో,దేవుని పైన సంపూర్ణ విశ్వాసముతో దేవుని యొక్క శక్తిని విడుదల చేయాలి.

## బట్టలు మరియు చేతి రుమాలు ద్వారా జరిగే స్వస్థత:

**ఒక లేఖనము:-**

క్రొత్త నిబంధనలో కేవలము ఒకసారే అభిషేకించబడిన వస్త్రాన్ని ఉపయోగించేనట్లుగా బైబిలు గ్రంథములో ఉంది.

- **అపోస్తులు19:11-12 మరియు దేవుడు పౌలుచేత విశేషమైన అద్భుత ములను చేయించెను;అతని శరీరమునకు తగిలిన చేతి గుడ్డలైనను నడికట్ల యినను రోగుల యొద్దకు తెచ్చినప్పుడు రోగములు వారిని విడిచెను, దయ్యములు కూడ వదలిపోయెను.**

పరిశుద్ధాత్మ యొక్క స్వస్థతా శక్తి పౌలు దేహము నుండి అతనియొక్కచేతిరుమాలు,నడికట్టులోనికి ప్రవహించింది. రోగులు స్వస్థత పొందారు. దురాత్మలు పారి పోయాయి.

**నేటికీ ఉపయోగించవచ్చా?**

అభిషేకించబడిన వస్త్రాలను నేటికీ ఉపయోగించవచ్చా? ఒక మనిషిని విశ్వాసములోనికి తీసుకురావడానికి దేవుడు అనేకమైన పద్ధతులను ఉపయోగిస్తారు. దేవుని నియత్రించవద్దు! దేవుని స్వస్థతా శక్తి ఎంత వాస్తవమో

మరియు స్పష్టమైనద్ అంటే అది వస్త్రాల ద్వారా కూడా ప్రవహించగలదు.

దేవుడు స్వస్థపరుస్తాడని సంపూర్ణ నమ్మకమున్న, విశ్వాసం ఉన్న ఒక వ్యక్తి ద్వారా అయిన దేవుడు తన స్వస్థతా శక్తిని విడుదల చేస్తాడు. ఒక వ్యక్తి మరొక వ్యక్తి యొద్దకు వస్త్రాన్ని తీసుకుని వచ్చి అభిషేక ప్రార్ధన చేయ నన్నప్పుడు,ఇద్దరు,ముగ్గురు కలిసి ఆ వ్యక్తి యొక్క స్వస్థత కోసము ఏకీభవించి ప్రార్ధన చేసినప్పుడు ఆ వ్యక్తి స్వస్థత పొందుతారు. అప్పటికీ ఆ వ్యక్తి విశ్వాసముతో అభిషేక వస్త్రాన్ని రోగి పై ఉంచినప్పుడు,విశ్వాసము విడుదలయ్యి దేవుని యొక్క స్వస్థతా శక్తి పనిచేయడం ప్రారంభించబడుతుంది. దీనిని ఏ విధంగా ఉపయోగించాలి? పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందిన ఏ విశ్వాసి అయినా తనలో ఉన్న పరిశుద్ధాత్మునిలో స్వస్థతా శక్తి ఉందని నమ్మితే అతడు విశ్వాసముతో వస్త్రము పై చేతులుంచి తనలో ఉన్న దేవుని శక్తిని విడుదల చేయవచ్చు.సహజమైన వస్త్రాన్ని వాడడం చాలా మంచిది. (సింథటిక్, పేపరు వాడకపోవడం మంచిది)

దురాత్మలు మరియు బలహీనపరచు ఆత్మలు పని చేయునప్పుడు కూడా ఇదే పద్ధతిని ఉపయోగించ వచ్చును. అనేకసార్లు ఒక వ్యక్తి ఆత్మ నింపుదల కలిగిన వ్యక్తి యొద్దకు రాలేనంత బలహీనతలో ఉన్నప్పుడు లేదా పరిచర్య చేసే వ్యక్తి రోగి యొద్దకు వెళ్ళి పరిచర్య చేయలేనప్పుడు అభిషేక వస్త్రపు పద్ధతిని ఉపయోగించ వచ్చు.

నూనె రాసి ప్రార్ధన చేయడము మరియు అభిషేక వస్త్రము పెట్టి ప్రార్ధన చేయడం వాక్యానుసారమే మరియు అది నేటికి కూడా వర్తిస్తుంది.

## మీ పునఃరాలోచనకై కొన్ని ప్రశ్నలు

1. రోగికి స్వస్థతా పరిచర్య చేయుచున్నప్పుడు ముట్టుకోవడమనేది ఎందుకని ప్రాముఖ్యమైనది?

2. వ్యాధి ఉన్న స్థలములో చేతులు ఉంచి ప్రార్ధన చేయడం ఎందుకని మంచిది?

3. వాక్యానుసారంగా స్వస్థతా పరిచర్య చేయడంలో,ఎలాంటి పరిస్థితిల్లో నూనె రాసి ప్రార్ధన చేయాలి?

4. రోగులకు అభిషేక వస్త్రముతో ఎలాంటి పరిస్థితుల్లో పరిచర్య చేయాలి?

***

# పాఠము -6

# మనము మాట్లాడే మాటలు

విశ్వాసమనేది మనము మాట్లాడే మాటలను బట్టి విడుదల అవుతుంది లేదా ఆటంకపరచబడుతుంది. 4వ పాఠంలో విశ్వాసమనేది పరిశుద్ధాత్మ దేవునిలో ఉన్న డునామీస్ స్వస్థతా శక్తిని విడుదల చేసే స్విచ్. విశ్వాసమెపుడూ విశ్వాసంతో నిండిన మాటలనే కోరుకుని, అవిశ్వాసపు మాటలను తృణీకరిస్తుంది. రక్తస్రావము కలిగిన స్త్రీ పలికిన విశ్వాస సహితమైన మాటను కూడా ఉదాహరణగా చూసాము. “నేను బాగుపడుదును”.

మన విశ్వాసాన్ని సరైన దిశలో విడుదల చేయడంతో పాటు మనం పలుకవల్సిన నాలుగు వర్గాల విశ్వాసంతో నిండిన మాటలు ఉన్నాయి. దేవుని యొక్క స్వస్థతా శక్తి ఈ విధంగా విడుదల అవుతుంది.

- ❖ యేసుక్రీస్తు యొక్క నామాన్ని చెప్పడము
- ❖ బలహీనపరిచే ఆత్మని బయటకి వెళ్లగొట్టడం
- ❖ సృజనాత్మక అద్భుతాలను పలకడము
- ❖ దేవుని వాక్యాన్ని పలకడము

**యేసుక్రీస్తు యొక్క నామాన్ని పలకడము:-**

- యేసుక్రీస్తు యొక్క నామమును చెప్పడంలో ఏమైనా ప్రత్యేకత గానీ ప్రాముఖ్యత గానీ ఉందా?
- ఈ నామాన్ని పలకడంలో అసలు శక్తి ఏమైనా ఉందా?
- **“యేసు”అనే నామముకు వాస్తవ అర్థము ఒక ప్రార్థన “ప్రభువా, నన్ను రక్షించు”లేదా మనము చెప్పే ప్రకటన “యెహోవాయే రక్షకుడు”.**

- యేసుక్రీస్తు యొక్క నామాన్ని పలకడంలో శక్తి ఉంది.

**నామములో ఉన్న అధికారము:-**

యేసుక్రీస్తు యొక్క నామములో ఏ అధికారము ఉంది? భూమియు మరియు పరలోకంలో ఉన్న సర్వాధికారము ఉంది.

- **మత్తయి28:18 అయితే యేసు వారియొద్దకు వచ్చి పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధి కారము ఇయ్యబడియున్నది.**

**అన్ని నాముముల కన్నా పై నామము:-**

యేసుక్రీస్తు నామములన్నీ నామముల కన్నా పై నామము.

- **ఫిలిప్పీయులు2:5-11 క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగిన వాడై యుండి,దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని; మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై,తన్ను తాను తగ్గించుకొనెను. అందు చేతను పరలోకమందున్నవారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసునామమున వంగు**

**నట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొను నట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అను గ్రహించెను.**

ప్రతీ రోగానికి మరియు వ్యాధికి ఒక నామము ఉంది. క్యాన్సర్, కీళ్లవాతము, పక్షవాతము మొదలగునవి. ఈ రోగాలన్నింటి కంటే యేసయ్య నామము గొప్పది. మనము విశ్వాసముతో ఈ నామాన్ని పలికినప్పుడు, అవన్నీ యేసయ్య యెదుట సాగిలపడును.

**నామము ద్వారా స్వస్థత:-**

ప్రారంభ క్రైస్తవులు యేసుక్రీస్తు నామములో స్వస్థతను పలికారు. పేతురు మరియు యోహాను పుట్టుకతో కుంటి వాడైన బాగుచేసే ఉదాహరణని చూడండి. వారు ఈ స్వస్థతా కార్యాన్ని యేసుక్రీస్తు నామములోనే చేశారు.

- **అపోస్తులు3:4 పేతురును యోహానును వానిని తేరి చూచి మాతట్టు చూడుమనిరి.**

**ఆయన నామమందు విశ్వాసము:-**

పేతురు పరిశుద్ధాత్మ అభిషేకము క్రింద ఆ వ్యక్తి యేసుక్రీస్తు నామమందలి విశ్వాసముతో స్వస్థత పొందారని చెప్పారు.

- **అపోస్తులు3:16 ఆయన నామమందలి విశ్వాసము మూలముగా ఆయన నామమే మీరు చూచి యెరిగి యున్న వీనిని బలపరచెను; ఆయనవలన కలిగిన విశ్వాసమే మీ అందరియెదుట వీనికి ఈ పూర్ణ స్వస్థత కలుగజేసెను.**

## ఆ నామాన్ని ఉపయోగించినందుకు బెదిరించారు:-

ఈ స్వస్థతకి ఫలితంగా యూదా మతనాయకులు పేతురు మరియ యోహానుని రాత్రంతా చెరసాలలో వేసి ఆ నామాన్ని ఇక ఎన్నడూ మాట్లాడకూడదని హెచ్చరించారు. యూదా మత నాయకులు ఆ నామములో ఉన్న స్వస్థత గుర్తించారు.

పేతురు ఆ కుంటివాని యొక్క స్వస్థతను గూర్చి వారడిగిన ప్రశ్నకు ధైర్యముగా సమాధానము చెప్పారు.

- **అపోస్తులు4:10 మీరందరును ఇశ్రాయేలు ప్రజ లందరును తెలిసికొనవలసిన దేమనగా, మీరు సిలువ వేసినట్టియు, మృతులలోనుండి దేవుడు లేపినట్టియు నజరేయుడైన యేసు క్రీస్తు నామముననే వీడు స్వస్థత పొంది మీ యెదుట నిలుచుచున్నాడు.**

ఆ నామములో జరిగిన సూచక క్రియలు మరియు అద్భుతాలు. పేతురు మరియు యోహాను చెరసాల నుండి వారి ప్రజల యొద్దకు వెళ్ళి జరిగిన విషయాన్ని చెప్పినప్పుడు వారు తమ స్వరములు ఎత్తి దేవునికి ప్రార్ధన చేసిరి.. మరెన్ని అద్భుతాలు మరియు సూచక క్రియలు జరగాలని వారు ప్రార్ధించారు.

- **అపోస్తులు4:29-31 ప్రభువా, ఈ సమయమునందు వారి బెదరింపులు చూచి; రోగులను స్వస్థ పరచుటకును, నీపరిశుద్ధ సేవకుడైన యేసు నామము ద్వారా సూచక క్రియలను మహత్కార్యములను చేయుటకును నీ చెయ్యి చాచియుండగా, నీ దాసులు బహుధైర్యముగా నీ వాక్యమును బోధించునట్లు అను గ్రహించుము. వారు ప్రార్థన చేయ గానే వారు కూడి యున్న చోటు కంపించెను; అప్పుడు వారందరు పరి శుద్ధాత్మతో నిండినవారై దేవుని వాక్యమును ధైర్యముగా బోధించిరి.**

**ఆయన నామములో సమస్తమును చేయండి:-**

యేసుక్రీస్తు యొక్క నామములో సమస్తమును చేయాలని మనకి కొలస్సీ పత్రికలో చెప్పబడినది.

- **కొలొస్సయులు3:17 మరియు మాటచేత గాని క్రియ చేత గాని, మీరేమి చేసినను ప్రభువైన యేసుద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, సమస్తమును ఆయన పేరట చేయుడి.**

**ఆయన నామమందు నమ్మకముంచండి:-**

- **మార్కు16:17-18 నమ్మిన వారివలన ఈసూచక క్రియలు కనబడును; ఏవనగా, నానామమున దయ్యములను వెళ్లగొట్టుదురు; క్రొత్తభాషలు మాట లాడుదురు, పాములను ఎత్తి పట్టుకొందురు, మరణ కరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు,**

**రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందు దురని వారితో చెప్పెను.**

ఈ యొక్క వచనాలలో మూల గ్రీకు భాషలో మనము ఎటు వంటి విరామ చిహ్నాలు (పంచువేషన్ మార్కు) చూడము. మనము ఈ లేఖనాలను సూటిగా చదువవచ్చు. నమ్మిన వారి వలన ఈ సూచన క్రియలు కనబడును.

- ❖ వారు దయ్యాలను వెళ్ళగొడతారువారు క్రొత్త భాషలు మాట్లాడతారు.
- ❖ పాములను (సాతానుని) ఎత్తి పట్టుకుందురు మరణకరమైనది.
- ❖ ఏమి త్రాగినను, అని ఎంత మాత్రము హాని చేయవు
- ❖ వారు రోగుల పై చేతులుంచినప్పుడు, వారు స్వస్థత నొందుదురు.

అన్ని నామముల కన్నా పై నామమైన, యేసునామములో అధికారము ఉంది. ప్రారంభ సంఘక్రైస్తవులు విశ్వాసముతో యేసుక్రీస్తు యొక్క నామములో స్వస్థత పలికారు. చంపు తామని బెదిరించినప్పటికీ కూడా, పేతురు భయ పడకుండా స్వస్థత అనేది యేసుక్రీస్తు నామములో అని ఖచ్చితంగా చెప్పారు.

## బలహీనపరిచే ఆత్మలను వెళ్లగొట్టడం:-

### యేసుక్రీస్తు యొక్క పరిచర్య:-

యేసుక్రీస్తు యొక్క స్వస్థత పరిచర్యలో ప్రాముఖ్యమైన భాగము దయ్యాలను వెళ్లగొట్టడం ద్వారా జరిగినది. నేడు

కూడా అనేక మంది వ్యాధి మరియు రోగాల నుండి విడిపించ బడడానికి విశ్వాసులు, దొంగతనము, నాశనము మరియు హత్యచేయడానికి శత్రువు నియమించిన దూరాత్మల పైన అధికారము తీసుకోవదము ద్వారా జరుగుతుంది.

లూకా సువార్తలో బలహీనపరిచే ఆత్మ ద్వారా సాతాను బంధించిన ఒక స్త్రీ గూర్చి మనము చూస్తాము.

- **లూకా13:11-13 పదునెనిమిది ఏండ్లనుండి బలహీన పరచు దయ్యము పట్టిన యొక స్త్రీ అచ్చట నుండెను. ఆమె నడుము వంగిపోయియెంత మాత్రమును చక్కగా నిలువబడలేకుండెను. యేసు ఆమెను చూచి, రమ్మని పిలిచి అమ్మా, నీ బలహీనతనుండి విడుదల పొంది యున్నావని ఆమెతో చెప్పి; ఆమెమీద చేతులుంచ గానే ఆమె చక్కగా నిలువబడి దేవుని మహిమ పరచెను.**

యేసయ్య రోగమనే ఆత్మను, సాతాను యొక్క బంధకమని ఖచ్చితంగా గుర్తించారు.

- **లూకా13:16 ఇదిగో పదునెనిమిది ఏండ్లనుండి సాతాను బంధించిన అబ్రాహాము కుమార్తెయైన యీమెను విశ్రాంతిదినమందు ఈ కట్లనుండి విడిపింప దగదా? అని అతనితో చెప్పెను.**

బలహీనపరిచే ఆత్మ రోగాన్ని లేదా వ్యాధిని కలిగిస్తుంది. అది ఎలాంటి వ్యాధినయినా కల్గించవచ్చు.

**బాగుపడని రోగాలు:-**

దేవునితో బాగుపడని రోగాలనేవి ఏమీ లేవు. వైద్యులు నయము చేయలేని రోగాలన్నిటికీ మూల కారణము దూరాత్మ అయి ఉంటుంది. ఇలాంటి వారికి మనం పరిచర్య చేసినప్పుడు మనము బలహీనపరిచే ఆత్మతో లేదా ఆ రోగము యొక్క పేరును పలుకుతాము. ఉదాహరణకు క్యాన్సర్ అనే ఆత్మతో నేను మాట్లాడుచున్నాను.

బలహీనపరిచే ఆత్మ ద్వారా కలిగే కొన్ని రోగాలను ఇక్కడ మనము చూస్తాము.

- ఎయిడ్స్
- మద్యపానం, ధూమపానము, మాదక ద్రవ్యాలు
- ఎలర్జీ
- కీళ్లవాతము
- ఉబ్బసం
- గ్రుడ్డితనము
- క్యాన్సర్
- పక్షవాతము
- చెవిటితనము
- క్రుంగుదల
- చక్కెర వ్యాధి
- శుభ్రంగా లేకపోవడం
- కుష్ఠురోగము
- ల్యూకేమియా
- లూపస్

- ❖ రక్తం గడ్డకట్టడం
- ❖ కండరాలు పనిచేయకపోవడం
- ❖ ట్యూమర్

**బైబిలులో ఇవ్వబడ్డ ఉదాహరణలు:-**

- ❖ **చెవిటితనము మరియు మూగతనము- మార్కు9:25 జనులు గుంపుకూడి తనయొద్దకు పరుగెత్తి కొని వచ్చుట యేసు చూచి మూగవైన చెవిటి దయ్యమా, వానిని వదిలిపొమ్ము, ఇక వానిలో ప్రవేశింప వద్దని నీకు ఆజ్ఞాపించుచున్నానని చెప్పి ఆ అపవిత్రాత్మను గద్దించెను.**

- ❖ **మూగతనము - మత్తయి9:32-33 యేసును ఆయన శిష్యులును వెళ్లు చుండగా కొందరు, దయ్యముపట్టిన యొక మూగవాని ఆయన యొద్దకు తీసికొని వచ్చిరి. దయ్యము వెళ్లగొట్ట బడిన తరువాత ఆ మూగ వాడు మాట లాడగా జన సమూహములు ఆశ్చర్యపడి ఇశ్రాయేలులో ఈలాగు ఎన్నడును కనబడలేదని చెప్పు కొనిరి.**

- ❖ **మూర్ఛవ్యాధి - మత్తయి17:15-18 ప్రభువా, నా కుమారుని కరుణింపుము; వాడు చాంద్రరోగియై మిక్కిలి బాధపడుచున్నాడు; ఏలాగనగా అగ్నిలోను నీళ్లలోను తరుచుగా పడుచున్నాడు; నీ శిష్యుల యొద్దకు వానిని తీసికొని వచ్చితిని గాని వారు వానిని స్వస్థపరచలేక పోయిరని చెప్పెను. అందుకు యేసు విశ్వాసము లేని మూర్ఖతరమువారలారా, మీతో నేనెంత కాలము ఉందును? ఎంతవరకు మిమ్మును సహింతును? వానిని**

నాయొద్దకు తీసికొనిరండని చెప్పెను. అంతట యేసు ఆ దయ్యమును గద్దింపగా అది వానిని వదలి పోయెను; ఆ గడియనుండి ఆ చిన్నవాడు స్వస్థత నొందెను.

- ❖ గ్రుడ్డి మరియు మూగ - మత్తయి 12:22 అప్పుడు దయ్యము పట్టిన గ్రుడ్డివాడును మూగవాడునైన యొకడు ఆయనయొద్దకు తేబడెను. ఆయన వానిని స్వస్థపరచి నందున ఆ మూగవాడు మాటలాడు శక్తియు చూపును గల వాడాయెను.
- ❖ కీళ్లవాతము - లూకా 13:11-12 పదునెనిమిది ఏండ్ల నుండి బలహీన పరచు దయ్యము పట్టిన యొక స్త్రీ అచ్చట నుండెను. ఆమె నడుము వంగిపోయి యెంత మాత్రమును చక్కగా నిలువబడలేకుండెను. యేసు ఆమెను చూచి, రమ్మని పిలిచి అమ్మా, నీ బలహీనతనుండి విడుదల పొంది యున్నావని ఆమెతో చెప్పి

**బంధించుట మరియు విడుదల చేయుట:-**

బలహీనపరిచే ఆత్మలతో వ్యవహరించేటప్పుడు, ప్రభావితమైన సేవ చేయుటకు మనకి అధికారము మరియు హెచ్చరికలు కూడా ఇవ్వబడినాయి.

- ➢ మత్తయి16:19 పరలోకరాజ్యముయొక్క తాళపుచెవులు నీ కిచ్చెదను, నీవు భూలోకమందు దేని బంధించుదువో అది పరలోక మందును బంధింపబడును, భూలోకమందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడునని అతనితో చెప్పెను.

❖ **బంధించడము:-**

బంధించడము అంటే నియంత్రించడము, కొట్టివేయడము, లేదా పనిచేసే సామర్థ్యాన్ని ఆటంకపరచడము.

ఉదాహరణకు

- “సాతానా ఈ వ్యక్తి శరీరం పై ఉన్న అధికారాన్ని బంధిస్తున్నాను”.
- “క్యాన్సర్ అనే ఆత్మని బంధిస్తున్నాను”.

❖ **విడుదల చేయుట:-**

విడుదల చేయడం అంటే ఒక మనిషిని రోగ బంధకాల నుంచి విడుదల చేయడమే.

➢ **లూకా13:12 యేసు ఆమెను చూచి, రమ్మని పిలిచి అమ్మా, నీ బలహీనత నుండి విడుదల పొంది యున్నావని ఆమెతో చెప్పి**

❖ **దూరాత్మను పారద్రోలడం:-**

**మనకివ్వబడిన గొప్ప ఆజ్ఞలలో దూరాత్మలని వెళ్లగొట్టడం కూడా ఒక భాగమే.**

➢ **మార్కు16:17 నమ్మినవారివలన ఈ సూచక క్రియలు కన బడును; ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్ల గొట్టుదురు; క్రొత్త భాషలు మాటలాడుదురు,**

➢ **మత్తయి9:33 దయ్యము వెళ్లగొట్టబడిన తరువాత ఆ మూగ వాడు మాటలాడగా జనసమూహములు ఆశ్చర్యపడి**

**ఇశ్రాయేలులో ఈలాగు ఎన్నడును కనబడలేదని చెప్పుకొనిరి.**

**ఉదాహరణ:- క్యాన్సర్ - ఒక వ్యక్తికి క్యాన్సర్ ఉంటే ఆ వ్యక్తి శరీరములో సాతాను క్యాన్సర్ అనే విత్తనాన్ని పెట్టింది. క్యాన్సర్ ను స్వస్థ పరచడానికి కొన్ని ఉపయోగపడే సలహాలు చదవండి.**

- **ముందుగా సాతానుని యేసుక్రీస్తు నామములో బంధించండి.**
- **క్యాన్సర్ అనే ఆత్మలను బంధించి, దానిని యేసుక్రీస్తు నామములో బయటకి రమ్మని అజ్ఞాపించండి.**
- **క్యాన్సర్ లేదా ట్యూమర్ అనే విత్తనాన్ని, శపించి, అది చనిపోమని, అజ్ఞాపించండి.**

**మనం దేవుని వాక్యమనే గొడ్డలిని క్యాన్సర్ వేరు పై ఉంచాలి.**

- **మత్తయి 3:10 ఇప్పుడే గొడ్డలి చెట్లవేరున ఉంచబడియున్నది గనుక మంచి ఫలము ఫలిం పని ప్రతి చెట్టును నరకబడి అగ్నిలో వేయబడును.**

క్యాన్సర్ అనేది ఖచ్చితంగా మంచి ఫలము కాదు. మనము ధైర్యంగా అది వేరుతో సహా ఎండిపోయి, చనిపోవాలని అజ్ఞాపించవచ్చు.

వ్యాధి గల ప్రాంతము పైన మీ చేతులు ఉంచి, విశ్వాసంతో స్వస్థతా శక్తిని విడుదల చేసి సృజనాత్మక అద్భుతాన్ని యేసుక్రీస్తు నామములో పలికి చనిపోయిన భాగము లేదా అవయవము. యేసు క్రీస్తు నామములో మరల బ్రతకాలని ఆజ్ఞాపించండి.

**రోగమనే పర్వతంతో మాట్లాడడము:-**

అనేకసార్లు పుట్టుకలో ఉన్న లోపాలు, యాక్సిడెంటులు, సర్జరీలు మరియు క్షీణింపజేసే వ్యాధుల వల్ల శరీరంలో కొన్ని అవయవాలు ఉండవు. మనము ఆ రోగ పర్వతముతో మాట్లాడి దేవుని యొక్క సృజనాత్మక శక్తితో క్రొత్త అవయవాలు ఏర్పడాలని ఆజ్ఞాపించి, వీరికి స్వస్థతా పరి చర్యను చేయవచ్చు.

- **మార్కు11:23 ఎవడైనను ఈ కొండను చూచినీవు ఎత్త బడి సముద్ర ములో పడవేయబడు మని చెప్పి, తన మనస్సులో సందే హింపక తాను చెప్పినది జరుగునని నమ్మిన యెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.**

ఆ రోజు ముందు యేసయ్య, అంజూరపు చెట్టును శపించారు. ఆ తరువాత శిష్యులు ఆ మార్గము గుండా వెళ్తుండగా ఆ చెట్టు చనిపోవడం చూసి ఆశ్చర్యపోయారు. 23వ వచనములో యేసయ్య వారికి వివరిస్తూ “అంజూరపు చెట్టు చిన్నదే, మీరు పర్వతము తొలగిపోవాలని ఆజ్ఞాపించావచ్చు”.

మన జీవితంలో ఉన్న భౌతికమైన, శరీరకమైన, ఆత్మీయమైన మరియు భావోద్రేకపు పర్వతాలు ఉంచవచ్చు. పర్వతము స్థిరత్వము మరియు శక్తిని గూర్చి మాట్లాడుతుంది. కానీ దేవుడు మరియు ఆయన వాక్యము ఎటువంటి పర్వతము కంటే బలమైనవి మరియు శక్తివంతమైనవి.

❖ **ఆజ్ఞాపించు:-**

**“ఎవ్వరైతే చెప్తారో”అని యేసయ్య చెప్పారు గానీ ఎవరైతే”** ప్రార్థించి దేవుని చేయమని అడుగుతారో”అని చెప్పలేదు. చెప్పడం అంటే ఆజ్ఞాపించడం.

పరిశుద్ధాత్మ పొందుకున్న తర్వాత శిష్యులు రోగుల కొరకు ప్రార్థించినట్లు ఎక్కడా లేదు. వారు దేవుని శక్తితో రోగులకు పరిచర్య చేశారు. అదే స్వస్థత శక్తి మనలోనూ ఉంది.

❖ **రోగులను స్వస్థపరచండి:-**

అనేకసార్లు రోగుల నిమిత్తము మన ప్రార్థన ఈ విధంగా ఉంటుంది. “మనము నిర్లక్ష్యముగా ఉన్న దేవునిని స్వస్థపరిచి మరియు చిన్న మార్పును కలుగజేయమని అడుక్కుంటూ ఉంటాము”. మనము దేవుడు ఏదో పని చేయమని ఆడగకూడదు. దేవుడు మనకిచ్చిన ఆయన శక్తి ద్వారా ఆ కార్యాన్ని చేయాలి.

- **మార్కు16:18 పాములను ఎత్తిపట్టుకొందురు, మరణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు, రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను.**

- **మత్తయి10:8 రోగులను స్వస్థపరచుడి, చనిపోయిన వారిని లేపుడి, కుష్ఠరోగులను శుద్ధులనుగా చేయుడి, దయ్యములను వెళ్లగొట్టుడి. ఉచితముగా పొందితిరి ఉచితముగా ఇయ్యుడి.**

❖ **అధికారాన్ని తీసుకోండి:-**

దేవుడు మానవుడికి అధికారమను మరియు పరిపాలనను ఇచ్చారు. (ఏలుబడి)

- **ఆదికాండము1:26 దేవుడు మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము; వారు సముద్రపు చేపలను ఆకాశపక్షులను పశువులను సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను.**

మనము యేసయ్య చేసినట్లుగానే శక్తితో మరియు అధికారముతో మాట్లాడాలి ఎందుకంటే ఆయన మనకు వాటిని ఇచ్చియున్నారు. కాబట్టి

- **లూకా4:32 ఆయన వాక్యము అధికారముతో కూడినదై యుండెను గనుక వారాయన బోధకు ఆశ్చర్యపడిరి.**
- **లూకా10:19 ఇదిగో పాము లను తేళ్లను త్రొక్కుటకును శత్రువు బలమంతటిమీదను మీకు అధికారము అను గ్రహించియున్నాను; ఏదియు మీ కెంతమాత్రమును హానిచేయదు.**

యేసయ్య మనకిచ్చిన వర్తమానము మరియు అధికారము ఇకను శక్తి కలిగియుంది.

❖ **వాక్కును పలకండి:-**

మనం రోగమనే వృక్షంతో మాట్లాడవచ్చు.

- **లూకా17:6 ప్రభువుమీరు ఆవగింజంత విశ్వాసము గలవారైతే ఈ కంబళిచెట్టును చూచినీవు వేళ్లతోకూడ పెల్లగింపబడి సముద్రములో నాటబడుమని చెప్పు నప్పుడు అది మీకు లోబడును.**

యేసయ్య పేతురు అత్తగారిలో ఉన్న జ్వరాన్ని గద్దించారు. ఆయన దాని పైన అధికారాన్ని తీసుకున్నారు.

- **లూకా4:39 ఆయన ఆమె చెంతను నిలువబడి, జ్వరమును గద్దింపగానే అది ఆమెను విడిచెను; వెంటనే ఆమె లేచి వారికి ఉపచారము చేయసాగెను.**

ఉదాహరణకు, మన శరీరాన్ని మామూలుగా ఉండమని ఆజ్ఞాపించవచ్చు.

- రక్తపోటు- మామూలుగా ఉండును గాక!
- యేసుక్రీస్తు నామములో కిడ్నీలు సామాన్యంగా పని చేయమని అజ్ఞాపిస్తున్నాను!
- మనము సృజనాత్మకమైన అద్భుతాలను పలుకవచ్చు.
- ఈ శరీరంలోకి క్రొత్త గుండె కల్గును గాక!
- ఈ ప్రేళ్ళు పెరగాలని అజ్ఞాపిస్తున్నాము.
    - **మార్కు3:1&3&5 సమాజమందిరములో ఆయన మరల ప్రవేశింపగా అక్కడ ఊచచెయ్యి గలవాడు ఒకడుండెను; ఆయననీవు లేచిన మధ్యను నిలువు మని ఊచచెయ్యిగలవానితో చెప్పి; ఆయన వారి హృదయ కాఠిన్యమునకు దుఃఖపడి, కోపముతో వారిని**

**కలయచూచినీ చెయ్యిచాపుమని ఆ మనుష్యునితో చెప్పెను; వాడు తన చెయ్యి చాపగా అది బాగుపడెను.**

**ధైర్యంతో మరియు శక్తివంతంగా మాట్లాడండి:-**

మనము క్రొత్త నిబంధనలో జరిగిన స్వస్థతలను చూస్తూ ఉంటే, మనము ఒక తీవ్రమైన ధ్వనితో పలుకబడిన మాటలనే చూస్తాము.

- **యోహాను11: 43 ఆయన ఆలాగు చెప్పిలాజరూ, బయటికి రమ్మని బిగ్గరగా చెప్పగా;**
- **అపోస్తులు 3:6 అంతట పేతురువెండి బంగారములు నాయొద్ద లేవు గాని నాకు కలిగినదే నీ కిచ్చు చున్నాను; నజరేయుడైన యేసు క్రీస్తు నామమున నడువుమని చెప్పి;**

పౌలులుసత్రలో ఉన్న ఒక కుంటివానికి పరిచర్య చేశాడు.

- **అపోస్తులు 14:9-10 అతడు పౌలు మాట లాడుట వినెను. పౌలు అతనివైపు తేరి చూచి, స్వస్థత పొందుటకు అతనికి విశ్వాసముండెనని గ్రహించి; నీ పాదములు మోపి సరిగా నిలువుమని, బిగ్గరగా చెప్పి నప్పుడు అతడు గంతులువేసి నడువ సాగెను.**

మనకి స్వస్థత కోసం ధైర్యంగా పలుకబడిన మాటలు ఉదాహరణలుగా ఉన్నాయి. ఇవి మన సాంప్రదాయాలకి వ్యతిరేకంగా ఉన్నప్పటికీ కూడా దేవుని వాక్యాన్ని వెంబడిద్దాం.

**దేవుని వాక్యాన్ని పలుకుదాము:-**

దేవుని ప్రజలకి స్వస్థతను తీసుకురావడంలో మనము పలికే మాట చాలా ప్రాముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. మన మాట జీవాన్ని లేదా మరణాన్ని, రోగాన్ని లేదా ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. మనము దేవుని వాక్యాన్నే పలకాలి. దేవుని వాక్యమే స్వస్థతను తీసుకొని వస్తుంది.

**జీవము లేదా మరణము:-**

జీవమరణములు నాలుక, వశములో ఉన్నాయని రాజైన సొలోమోను చెప్పాడు.

- **సామెతలు18:21 జీవమరణములు నాలుక వశము దాని యందు ప్రీతిపడువారు దాని ఫలము తిందురు**

అనేకమంది తాము పలికే మాటలను బట్టి తమను తాము మరియు ఇతరులని కూడా చంపివేస్తున్నారు. ఇతరులు దేవుని వాక్యము పైన విశ్వాసముతో ఆరోగ్యముగా జీవించడం నేర్చుకుంటున్నారు.

**రక్షణను ఒప్పుకోండి:-**

హృదయంతో నమ్మి, రక్షణను నోటితో ఒప్పుకోవాలి.

- **రోమా10:8-10 అదేమని చెప్పుచున్నది? వాక్యము నీ యొద్దను, నీ నోటను నీ హృదయములోను ఉన్నది; అది మేము ప్రకటించు విశ్వాసవాక్యమే. అదేమనగా యేసు ప్రభువని నీనోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయ**

**మందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు. ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును.**

సంపూర్ణ రక్షణలో స్వస్థత మరియు విడుదల ఇమిడి ఉంది. మన హృదయంతో నమ్మి, మన రక్షణ కొరకు నోటితో ఒప్పుకోవాలి. స్వస్థత కొరకు కూడా హృదయంతో నమ్మి నోటితో ఒప్పుకోవాలి.

**వాక్యాన్ని పలకండి:-**

శతాధిపతి వచ్చి తన దాసుని యొక్క స్వస్థత నిమిత్తము యేసయ్యను వేడుకున్నప్పుడు, అతనికి మాటలలో ఉన్న అధికారముతో ఉన్న శక్తి ఏంటో, తెలుసు. అందుకే యేసయ్యను "మాట మాత్రము సెలవిమ్ము", న దాసుడు స్వస్థత పొందుతాడు".

- **మత్తయి8:5-10&13 ఆయన కపెర్నహూములో ప్రవేశించినప్పుడు ఒక శతాధిపతి ఆయనయొద్దకు వచ్చి; ప్రభువా, నా దాసుడు పక్షవాయువుతో మిగుల బాధపడుచు ఇంటిలో పడియున్నాడని చెప్పి, ఆయనను వేడుకొనెను.యేసు నేను వచ్చి వాని స్వస్థ పరచెదనని అతనితో చెప్పగా; ఆ శతాధిపతిప్రభువా, నీవు నా యింటిలోనికి వచ్చుటకు నేను పాత్రుడను కాను; నీవు మాటమాత్రము సెలవిమ్ము, అప్పుడు నా దాసుడు స్వస్థపరచబడును. నేను కూడ అధికారమునకు లోబడినవాడను; నా చేతిక్రింద సైనికు**

**లున్నారు; నేను ఒకని పొమ్మంటే పోవును, ఒకని రమ్మంటే వచ్చును, నా దాసుని ఈ పని చేయుమంటే చేయును అని యుత్తరమిచ్చెను. యేసు ఈ మాట విని ఆశ్చర్యపడి, వెంట వచ్చుచున్నవారిని చూచి ఇశ్రాయేలులో నెవనికైనను నేనింత విశ్వాస మున్నట్టు చూడ లేదని నిశ్చయముగా మీతో చెప్పు చున్నాను. అంతట యేసుఇక వెళ్ళుము; నీవు విశ్వసించిన ప్రకారము నీకు అవునుగాకని శతాధిపతితో చెప్పెను. ఆ గడియలోనే అతనిదాసుడు స్వస్థతనొందెను.**

యేసయ్య మాట్లాడితే తన సేవకుడు బాగవుతాడని అనే శతాధిపతి యొక్క విశ్వాసాన్ని చూసి యేసయ్య అతనిని ఎంతగానో మెచ్చుకున్నారు. శతాధిపతికి అధికారం మాత్రమే కాదు గానీ, మాట పలకడం యొక్క ప్రాముఖ్యత కూడా తెలుసు. మనము మాట మాత్రము (విశ్వాసంతో కూడిన) పలికితే, మన ఆవిశ్వాసము, అనుమానము మరియు చుట్టూ ఉన్న విషయాలను మాట్లాడము.

**వాక్యాన్ని వినండి:-**

దేవుడు మనలను వాక్యము వినమని ఆజ్ఞాపించాడు.

- **సామెతలు4:20-22 నా కుమారుడా, నా మాటలను ఆలకింపుము నా వాక్యములకు నీ చెవి యొగ్గుము.నీ కన్నుల యెదుటనుండి వాటిని తొలగిపోనియ్య కుము నీ హృదయమందు వాటిని భద్రము చేసి కొనుము. దొరికినవారికి అవి జీవమును వారి సర్వశరీరమునకు ఆరోగ్యమును ఇచ్చును.**

**వాక్యాన్ని పంపించి:-**

దేవుడు తన వాక్కును పంపి స్వస్థపరుస్తాడని, కీర్తన గ్రంథంలో చూస్తాము.

- **కీర్తన107:20 ఆయన తన వాక్కును పంపి వారిని బాగుచేసెను ఆయన వారు పడిన గుంటలలోనుండి వారిని విడిపిం చెను.**

మనము మాటను పలికి పంపుతాము. మనము యేసయ్య కలిగిన అధికారాన్ని కలిగియున్నాము. విశ్వాసముతో మరియు అధికారంతో మాట్లాడుట ద్వారా దేవుని వాక్యాన్ని పంపుతున్నాము.

**వృధాగా తిరిగిరాదు:-**

దేవుడు పలికిన మాట కార్యము చేయకుండా, వృధాగా తిరిగిరాదని దేవుడు వాగ్దానము చేశారు.

- **యెషయా55:10-11 వర్షమును హిమమును ఆకాశము నుండి వచ్చి అక్కడికి ఏలాగు మరలక భూమిని తడిపి విత్తువానికి విత్తనమును భుజించు వానికి ఆహారమును కలుగుటకై అది చిగిర్చి వర్ధిల్లు నట్లు చేయునో ఆలాగే నా నోట నుండి వచ్చు వచనమును ఉండును. నిష్ఫలముగా నా యొద్దకు మరలక అది నాకు అనుకూలమైనదాని నెర వేర్చును నేను పంపిన కార్యమును సఫలము చేయును.**

దేవుని మాట ఒక ఉద్దేశ్యంతో, ఇవ్వబడి మరియు ఓటమితో తిరిగిరాదని మనకి స్పష్టంగా తెలుసు. దేశములకు స్వస్థతను

చేకూర్చడమనేది ఆయన ప్రణాళికలో భాగము. నేడు మనము దేవుని యొక్క చేతులము మరియు నోరు అయి ఉన్నాము. కాబట్టి మనము ఆయన స్వరమును విని, రక్షణ వాక్యములు పలికి మరియు ఆయన ప్రజలకు స్వస్థతను తీసుకునివద్దాము.

## మీ పునఃరాలోచనకై కొన్ని ప్రశ్నలు

1. మీరు ఒక రోగికి యేసుక్రీస్తు నామములో స్వస్థత పరిచర్య చేసినప్పుడు ఏమి జరుగుతుందని ఎదురుచూస్తారు? ఎందుకని వివరించండి?

2. డాక్టరు నయం కానీ రోగ్యమని చెప్పిన వ్యక్తికి లేదా క్యాన్సర్ తో చనిపోతాడాని చెప్పిన వ్యక్తికి మీరు ప్రార్ధన చేయడానికి పిలువబడితే, అతనికి స్వస్థతా పరిచార్యను ఏ విధంగా చేస్తారు?

3. స్వస్థత పరిచర్యలో శక్తివంతంగా మాట్లాడుట గూర్చి అయిదు ఉదాహరణలు లేఖనాల నుండి ఇవ్వండి?

***

# పాఠము -7

# మన క్రియలు మరియు ప్రార్ధన ద్వారా స్వస్థత

మన గతపాఠాలలో, దేవుని వాక్యాన్ని అర్ధంచేసుకోవడం ఎంత ప్రాముఖ్యమైనదో చూచాము, ఎందుకంటే అది రోగులను స్వస్థపరచడముతో సంబంధమ కలిగి ఉంది. అయిన ప్పటికీ మానాకెంత వాక్యము తెలిసినప్పటికీ కూడా, మన పనిఅయిన కార్యము చేయకపోతే స్వస్థత జరుగదు. మనము మన విశ్వాసాన్ని పలకాలి. మనము పనిని జరిగించాలి. రోగుల యొద్దకు వెళ్ళాలి.

**దేవుని భాగము- మన భాగము:-**

- అద్భుతాలు జరుగడానికి మనము మన పనిని చేయాలి మరియు దేవుడు తన పనిని తాను చేస్తాడని ఎదురుచూడాలి.
- నోవహు ఓడ కట్టాడు-దేవుడు భూమి పైకి జలప్రళయం పంపించారు.
- మోషే కర్రను చూపాడు- దేవుడు ఎర్ర సముద్రాన్ని పాయలుగా చేశాడు.
- యెహోషువ యెరికో చుట్టూ తిరిగారు- దేవుడు గోదాలను కూల్చాడు.
- ఎలిషా కొమ్మను నీటిలో విసిరాడు- దేవుడు గొడ్డలి తలను నీటిలో తేల్చాడు.

**దేవుని భాగము:-**

స్వస్థత పరిచర్య చేయడంలో మనం చేసే భాగముంది. మరియు ఆ పనికి అనుసంధానంగా దేవుడు చేసే కార్యము ఉంది. ఏ రెండు మెట్ల పద్దతినీ అర్ధం చేసుకోవడం చాలా ప్రాముఖ్యం. మనము యేసయ్య

యొక్క మాటలను విశ్వసించి మరియు విశ్వాసంతో పనిని జరిగిస్తే దేవుడు తన భాగంగా అద్భుతాన్ని కనపరుస్తాడు.

## సమస్తము సాధ్యమే:-

"దేవునితో సమస్తము సాధ్యమే అని"యేసయ్యతో చెప్పడం సులువే!

- ❖ **లూకా18:27; ఆయన మనుష్యులకు అసాధ్యములైనవి దేవునికి సాధ్యములని చెప్పెను.**
- ❖ **మార్కు10:27 యేసు వారిని చూచి, ఇది మనుష్యులకు అసాధ్యమే గాని, దేవునికి అసాధ్యము కాదు; దేవునికి సమస్తమును సాధ్యమే అనెను.**

"విశ్వసించు వారికి సమస్తము సాధ్యమే"అనే మాటను అంగీకరించడం చాలా కష్టము.

- ➢ **మార్కు9:23 అందుకు యేసు (నమ్ముట) నీవలననైతే, నమ్ము వానికి సమస్తమును సాధ్యమే యని అతనితో చెప్పెను.**

ప్రకృతి సంబంధంగా, ఇది అసాధ్యంగా కనబడవచ్చు. కానీ దేవుడు చేయమని చెబితే అది మన శక్తితో కాదు గానీ దేవుని శక్తితో చేయడం సాధ్యమే. మనం చేయలేని పనిని దేవుడు చేయమని ఎప్పుడూ చెప్పడు.

- ➢ **మత్తయి17:20 అందుకాయనమీ అల్పవిశ్వాసము చేతనే; మీకు ఆవగింజంత విశ్వాసముండిన యెడల ఈ కొండను చూచి ఇక్కడ నుండి అక్కడికి పొమ్మనగానే అది పోవును;**

## మన భాగము:-

### విధేయతను చూపించడము:-

రోగుల పై చేతులు ఉంచమని యేసయ్య ఆజ్ఞాపించారు. మనము భయముతో ఈ ఆజ్ఞకు ఎప్పుడూ అవిధేయత చూపించకూడదు.

- **Iసమూయేలు15:22 అందుకు సమూయేలుతాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడుగైకొనుటవలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు దహన బలులను బలులను అర్పించుటవలన ఆయన సంతోషించునా? ఆలోచించుము, బలులు అర్పించుటకంటె ఆజ్ఞను గైకొనుటయు, పొట్టేళ్ల క్రొవ్వు అర్పించుటకంటె మాట వినుటయు శ్రేష్ఠము.**

మన జీవితములో స్వస్థతలను మరియు అద్భుతాలను అనుభవించా లంటే, దేవుని వాక్యంలో ఇవ్వబడిన ఆజ్ఞలకు మరియు హెచ్చరికలకు విధేయతను చూపించాలి. పరిశుద్ధాత్మ దేవుడు మనకు ఒక విషయాన్ని చెప్పినప్పుడు, మానవసంబంధంగా అది ఎంత బుద్ధి హీనముగా ఉన్నప్పటికీకూడామనముపెంటనేలోబడాలి.

### “చేయగలను"అనే మనస్సును పెంపొందించుకోండి:-

మనము మన విశ్వాసాన్ని పెంపొందింపజేసుకుంటే దేవుడు చెప్పిన ఏ పనినైనా చేయవచ్చు.“నేనుచేయలేను", అనే మాటను చెప్పడము ఆపి “నేను చేయగలను" అనిచెబుతూదేవునివాక్యంతోఅంగీకరించండి.

- **ఫిలిప్పీయులు4:13 నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను.**

**భయాన్ని జయించడము:-**

అపజయమును గూర్చిన భయము మరియు సిగ్గు దేవుని దగ్గర నుంచి వచ్చినది కాదు. మన జీవితములో దేవుడు ఉద్దేశించిన కార్యాలను చేయకుండా నియంత్రిస్తుంది. దేవునికి లోబడకుండా మనలను ఆటంకపరచడానికి భయము అనే ఆత్మతో అసాధారణమైన భయాన్ని కలిగిస్తాడు.

- **IIతిమోతి1:7; దేవుడు మనకు శక్తియుప్రేమయు, ఇంద్రియ నిగ్రహమును గల ఆత్మనే యిచ్చెను గాని పిరికితనము గల ఆత్మ నియ్యలేదు.**

దేవుని వాక్యం పై స్పందించడానికి మనము అపజయము గూర్చిన భయానికి మరియు అద్భుతము జరుగకపోతే మన పేరు పోతాడనే భయాన్ని విడిచిపెట్టాలి. యేసయ్య తన ఖ్యాతిని మనకిచ్చినప్పుడు మన ఖ్యాతి కోసం మనమెందుకు చింతించాలి?

- **ఫిలిప్పీయులు2:7 మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను.**

“ఒకవేళ ఏమి జరుగకపోతే"అని అడగడం మానేసి, “నేను లోబడితే వారు అద్భుతం పొందుకుంటారు"అని చెప్పుకోండి.
విశ్వాసముతో పనిచేయాలి గానీ, భావోద్రేకాలతో కాదు.

**<u>యేసయ్య ధైర్యంగా పరిచర్య చేశారు</u>:-**

యేసయ్య ఎప్పుడూ ధైర్యంతో జరిగించిన పనిని చూసి స్వస్థపరిచారు.

- **చేయిచాపు:-**

ఊచ చేయి కలిగిన వానిని చేయలేని కార్యాన్ని చేయమనడముతో యేసయ్య ఆ వ్యక్తిని స్వస్థపరిచారు.

- **మత్తయి12:10 వారాయన మీద నేరము మోపవలెనని విశ్రాంతి దినమున స్వస్థపరచుట న్యాయమా? అని ఆయనను అడిగిరి.**

- **మత్తయి12:13; ఆ మనుష్యు నితోనీ చెయ్యి చాపుమనెను. వాడు చెయ్యి చాపగా రెండవదానివలె అది బాగుపడెను.**

అదే కథను మనము

- **మార్కు3:1-5 సమాజమందిరములో ఆయన మరల ప్రవేశింపగా అక్కడ ఊచచెయ్యి గలవాడు ఒకడుండెను. అచ్చటి వారు ఆయన మీద నేరము మోపవలెననియుండి, విశ్రాంతి దినమున వానిని స్వస్థపరచునేమో అని ఆయనను కనిపెట్టు చుండిరి. ఆయననీవు లేచి న మధ్యను నిలువుమని ఊచ చెయ్యి గలవానితో చెప్పి; వారిని చూచి విశ్రాంతి దినమున మేలు చేయుట ధర్మమా కీడు చేయుట ధర్మమా? ప్రాణరక్షణ ధర్మమా, ప్రాణహత్య ధర్మమా! అని అడిగెను; అందుకు వారు ఊర కుండిరి. ఆయన వారి హృదయ కాఠిన్యమునకు దుఃఖపడి, కోపముతో వారిని కలయచూచినీ చెయ్యిచాపుమని ఆ మనుష్యునితో చెప్పెను; వాడు తన చెయ్యి చాపగా అది బాగు పడెను.** మరియు

- **లూకా6:6-10 (మరియొక విశ్రాంతిదినమున ఆయన సమాజ మందిరములోనికి వెళ్లి బోధించుచున్నప్పుడు, అక్కడ ఊచ కుడి చెయ్యిగలవాడొకడుండెను. శాస్త్రులును పరిసయ్యులును ఆయన మీద నేరము మోపవలెనని, విశ్రాంతిదినమున స్వస్థపరచు**

**నేమో అని ఆయనను కనిపెట్టుచుండిరి; అయితే ఆయన వారి ఆలోచన లెరిగి, ఊచచెయ్యిగల వానితో నీవు లేచి మధ్యను నిలువుమని చెప్పగా, వాడు లేచి నిలిచెను. అప్పుడు యేసు విశ్రాంతిదినమున మేలుచేయుట ధర్మమా కీడుచేయుట ధర్మమా? ప్రాణరక్షణ ధర్మమా ప్రాణ హత్య ధర్మమా? అని మిమ్ము నడుగుచున్నానని వారితో చెప్పి; వారినందరిని చుట్టు కలయజుచినీ చెయ్యి చాపుమని వానితో చెప్పెను; వాడాలాగు చేయగానే వాని చెయ్యి బాగుపడెను.)**లో కూడా చూస్తాము. ఈ లేఖనాలు పనిని గూర్చి మాట్లాడుతాయి. యేసయ్య ఆ మనుష్యుని ఒక పనిని చేయమన్నారు. ఆ మనిషి యేసయ్య చెప్పినట్లు తన చేయిని చాపినప్పుడు అతడు స్వస్థతను పొందుకున్నాడు.

- **వెళ్ళికడుక్కో:-**

యేసయ్య గుడ్డివానిని షిలోహు కోనేరు వద్దకు వెళ్ళి కడుక్కోమని చెప్పారు.

- **యోహాను9:6-7 ఆయన ఇట్లు చెప్పి నేలమీద ఉమ్మివేసి, ఉమ్మితో బురద చేసి, వాని కన్నులమీద ఆ బురద పూసి; నీవు సిలోయము కోనేటికి వెళ్లి అందులో కడుగు కొనుమని చెప్పెను. సిలోయమను మాటకు పంపబడిన వాడని అర్థము. వాడు వెళ్లి కడుగుకొని చూపు గలవాడై వచ్చెను.**

యేసయ్య బంకమట్టిని చేసినప్పుడు లేదా దానిని కళ్ళకు రాసినపుడు అతను స్వస్థత పొందాడా లేదా షిలోహు కొనేరులో కడుక్కున్నప్పుడు

స్వస్థత పొందాడా? ఆ మనుష్యుడు యేసయ్యను విశ్వసించి, ఆయన చెప్పిన పనికి విధేయత చూపించినప్పుడు స్వస్థత పొందాడు.

- **"పరుపు ఎత్తికొని నడువు":-**

"లేచి నీ పరుపు ఎత్తికొని నడువుము"అని యేసయ్య పక్షవాతంతో ఉన్న మనిషితో చెప్పారు.

- **మార్కు2:11-12 పక్షవాయువు గలవానిని చూచినీవు లేచి నీ పరు పెత్తి కొని యింటికి పొమ్మని నీతో చెప్పుచున్నాననెను. తక్షణమే వాడు లేచి, పరుపెత్తికొని, వారందరియెదుట నడచి పోయెను గనుక, వారందరు విభ్రాంతినొంది మనమీలాటి కార్యములను ఎన్నడును చూడలేదని చెప్పుకొనుచు దేవుని మహిమపరచిరి.**

ప్రకృతి సంబంధంగా ఆ మనుష్యుడు లేచి తన పరుపు ఎత్తుకుని నడవడము అసాధ్యము. కానీ దేవుడు చెప్పిన మాట ఏమిటో అతడు విని ఆ ప్రకారము చేసినప్పుడు అతడు స్వస్థత పొందాడు.

**<u>శిష్యులు ఈ ఉదాహరణను పాటించారు:-</u>**

యేసయ్య ఇచ్చిన స్వస్థత పద్ధతిని పేతురు మరియు యోహాను పాటించారు. కుంటివానిని లేచినడువమని ఆజ్ఞాపించారు.

- **అపోస్తులు 3:6-7 అంతట పేతురువెండి బంగారములు నాయొద్ద లేవు గాని నాకు కలిగినదే నీ కిచ్చుచున్నాను; నజరేయుడైన యేసు క్రీస్తు నామమున నడువుమని చెప్పి; వాని కుడిచెయ్యి పట్టుకొని లేవనెత్తెను; వెంటనే వాని పాదములును చీల మండలును బలము పొందెను.**

## విశ్వాసము + క్రియ:-

క్రియలు లేని విశ్వాసము మృతతుల్యమని యాకోబు చెప్పారు.

- **యాకోబు2:14 నా సహోదరులారా, క్రియలు లేనప్పుడు ఎవడైనను తనకు విశ్వాసము కలదని చెప్పినయెడల ఏమి ప్రయో జనము? అట్టి విశ్వాసమతని రక్షింపగలదా?**

- **యాకోబు2:17-18 ఆలాగే విశ్వాసము క్రియలులేనిదైతే అది ఒంటిగా ఉండి మృతమైనదగును.అయితే ఒకడు నీకు విశ్వాస మున్నది, నాకు క్రియలున్నవి; క్రియలు లేకుండ నీ విశ్వాసము నాకు కనుపరచుము, నేను నా క్రియలచేత నా విశ్వాసము నీకు కనుపరతునని చెప్పును.**

- **యాకోబు 2:20 వ్యర్థుడా, క్రియలులేని విశ్వాసము నిష్ఫలమైనదని తెలిసికొనగోరుచున్నావా?**

మనము దేవుని వాక్కు పై స్పందించాలి.
ఎందుకంటే క్రియలు లేని విశ్వాసము మృతతుల్యము. మన విశ్వాసము క్రియల్లోనికి వెళ్లినప్పుడు దేవుని స్వస్థతా శక్తి పని చేయడానికి మనము అనుమతిస్తాము. దేవుని యొక్క స్వస్థతా శక్తిని ప్రవహింపజేయనిస్తే రోగము పారిపోతుంది.

స్వస్థతా పరిచర్యలో విశ్వాసము మరియు పని కూడా చాలా ప్రాముఖ్యమైనది. కొన్ని సార్లు స్వస్థత చేసే పరిచారకుడు మరికొన్ని సార్లు స్వస్థత పొందుకోవాలనుకునే వాడు దేవుని మాటలకు విధేయతను చూపించాలి.

**<u>పనిచేయడానికి సలహాలు:-</u>**

మీరు స్వస్థతా పరిచర్యను చేసిన వెంటనే, వారు ఇంతకు ముందు చేయలేని పనిని ఇప్పుడు చేయమని చెప్పండి.

ఉదాహరణకు

- "చేయి ఎత్తండి", "వంగండి", "పరీక్షించుకోండి".
- "నొప్పి ఏమయింది"అని ధైర్యంగా అడగండి.
- మీరు దేవుని వాక్యము సత్యమయిందని నమ్ముతారు! దాని ప్రకారము పని చేయండి! దేవుని వాక్యం పైన పనిచేయండి. మీ విశ్వాసపు కొలపరిమాణమును బట్టి పనిచేయండి.
- విశ్వాసము క్రియారూపకంలో పనిచేస్తుంది.
- దేవుని స్వస్థతా శక్తి విడుదల అవుతుంది.
- ఆ మనిషి స్వస్థత పొందుతారు.

**హెచ్చరిక:-**

మనము ఎప్పుడూ ఆ వ్యక్తికి మందులు ఆపేయమని లేదా ఆ పరికరాన్ని తీసేయమని ఎప్పుడూ చెప్పకూడదు. విశ్వాసము ఎక్కడ ఉందో లేదా ఆటంకాలు ఎక్కడ ఉన్నాయో అన్న విషయము మనకు తెలియదు. కాబట్టి వారు తమ స్వస్థతను పొందుకోలేకపోవచ్చు.

మనము అనుకూలంగా మాట్లాడి వారిలో విశ్వాసము పెరిగేట్లుగా చేయాలి. వారికి పరికరాన్ని తీసేసే విశ్వాసం ఉంటే అది చాలా అద్భుతమైన విషయము.

**<u>గమనిక:-</u>**

వైద్యులు ఇచ్చే వాటికి మీరు వ్యతిరేకమైన సలహాలు ఇస్తే అప్పుడు గానీ లేదా భవిష్యత్తులో గానీ మీ పైన చట్టరీతిగా నేరము మోపి చెరసాలలో వేయవచ్చు.

## ప్రార్ధనను మరియు స్వస్థతను అర్ధం చేసుకోవడం:-

- **తప్పుడు అవగాహన:-**

కొంతమంది రోగులకు స్వస్థతా పరిచర్యను చేయడంలో భాగమైన ప్రార్ధన గూర్చి తప్పుగా ఆర్ధము చేసుకుంటారు. స్వస్థపరచడానికి నిర్లక్ష్యము మరియు ఇష్టము లేని దేవునికి మనము ప్రార్థిస్తూ మరికొంతమంది అడుక్కుంటున్నామని భావిస్తారు. ఒక వ్యక్తిని స్వస్థ పరచుటకు దేవునికి మంచి కారణాలను చెప్తారు. ఉదాహరణకు “క్రైస్తవ సమాజములో అతడు చాలా మంచి నాయకుడు"- ప్రభువా అతడు చాలా మంచివాడు, నీవతనిని ఖచ్చితంగా స్వస్థపరచాలి.

దేవుడు రోగులను స్వస్థపరచడానికి నిర్లక్ష్యం కలిగిలేడు! ఆయన తన భాగాన్ని 2,000 సంవత్సరాల క్రితమే చేశారు. యేసయ్య తన శరీరంలో పొందిన దెబ్బల ద్వారా మన బాధను మరియు రోగాన్ని అనుభవించారు.

ఇప్పుడు ఆయన చేసిన పనిని మనలను చేయమంటున్నారు. రోగులను స్వస్థపరచుడి; మృతులను లేపుడి మరియు రోగుల పై చేతులుంచినప్పుడు వారు స్వస్థత పొందుదురు.

మన సాంప్రదాయ పద్దతుల్లో రోగుల కోసము కొన్ని వాక్యాలను ప్రార్ధనగా చెబుతూ ఉంటాము. కానీ దేవుడు రోగులను స్వస్థ పరచమని చెప్పారు.

- **యాకోబు5:14-15 మీలో ఎవడైనను రోగియై యున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను; వారు ప్రభువు నామమున అతనికి నూనె రాచి అతని కొరకు ప్రార్థన చేయ వలెను. విశ్వాససహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును,**

**ప్రభువు అతని లేపును; అతడు పాపములు చేసినవాడైతే పాపక్షమాపణ నొందును.**

సంఘు పెద్దలు వచ్చి రోగులకు నూనె రాసి విశ్వాస సహితమైన ప్రార్ధన చేస్తే వారు స్వస్థత పొందుతారనే ఉదాహరణ తప్ప పెంతెకోస్తు పండుగ తర్వాత స్వస్థతా ప్రార్ధన తర్వాత స్వస్థతలు జరిగాయని ఎక్కడా రాయ బడిలేదు.

**<u>ప్రార్ధన యొక్క నిర్వచనము:-</u>**

మన కొరకు దేవుడు ఏదో చేయాలని అడుక్కునే విధంగా ప్రార్ధన ఉండకూడదు. దేవుని వాక్యం పైన విశ్వాసాన్ని, దేవుడు తన వాక్కును జరిగిస్తాడనే సామర్ధ్యతను మరియు దేవుని వాక్యాన్ని ఆయన చేస్తాడని అంగీకరించడమే ప్రార్ధన.

మనము దేవుని వాక్యాన్ని ప్రార్ధించినప్పుడు మన నిరీక్షణ విశ్వాస మవుతుంది మరియు మన విశ్వాసము, నిండిన క్రియల ద్వారా దేవునికి విధేయులమవుతాము. మనము విశ్వాసాన్ని వ్యక్తపరుస్తూ ప్రార్ధిస్తే దేవుడు ఇప్పటికే మన కొరకు అనుగ్రహించిన వాటిని మనము పొందుకుంటాము. మనము యేసయ్య చేసిన కార్యాలను చేయడము ప్రారంభిస్తాము. ప్రార్ధన అనేది మన విశ్వాసాన్ని అనుకూల పరిస్థితుల్లోనికి నడిపిస్తుంది.

ప్రార్ధన అనేది దేవుని వాక్యము పట్ల విశ్వాసాన్ని, వ్యక్తపరచడము, పరిచర్య సమయానికి సిద్ధపడే వీలుగా దేవుడు చెప్పే విషయాన్ని వినడం అప్పుడు దేవుడి వాక్యానికి విధేయత చూపిస్తూ మనం రోగులను స్వస్థపరుస్తాము.

## <u>అంగీకారముతో కూడిన ప్రార్ధన:-</u>

- **ఇద్దరు అంగీకరించాలి:-**

అంగీకారముతో కూడిన ప్రార్ధన అనేది అర్ధము చేసుకుని ఈ ప్రాముఖ్యమైన సూత్రాన్ని రోగులను స్వస్థపరచడములో ఉపయోగించుకోవాలి.

**మత్తయి18:19-20 మరియు మీలో ఇద్దరు తాము వేడుకొను దేనిని గూర్చియైనను భూమి మీద ఏకీభవించిన యెడల అది పరలోక మందున్న నా తండ్రి వలన వారికి దొరకునని మీతో చెప్పు చున్నాను. ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని చెప్పెను.**

- **అంగీకారము:-**

మీరు అంగీకరించినప్పుడు మీరు అవతల వ్యక్తితో సంపూర్ణ సమ్మతితో ఉంటున్నారు. ఇద్దరు ఏకీభవించి స్వస్థత కొరకు యేసు క్రీస్తు నామములో ప్రార్ధన చేసినప్పుడు, దేవుడు అక్కడ ఉన్నాడు. కాబట్టి మీ ప్రార్ధనకు ఖచ్చితంగా జవాబు వస్తుంది.

మనము ఇతరులతో ఏకీభవించి ప్రార్ధన చేసినప్పుడు ఆ ప్రార్ధన బహుశక్తివంతంగా ఉంటుంది.

- **యెహోషువ23:10 మీ దేవుడైన యెహోవా మీకిచ్చిన మాట చొప్పున తానే మీకొరకు యుద్ధము చేయువాడు గనుక మీలో ఒకడు వేయి మందిని తరుమును;**

- **ద్వితీయోపదేశకాండం32:30 తమ ఆశ్రయదుర్గము వారిని అమ్మివేయని యెడల యెహోవా వారిని అప్పగింపనియెడల**

**ఒక్కడు ఎట్లు వేయిమందిని తరుమును? ఇద్దరు ఎట్లు పది వేల మందిని పారదోలుదురు?**

మనకు మరొకరు కావాలి. ఒకరు వేయి మందిని తరిమితే ఇద్దరు పదివేల మందిని తరుముతారు. ఐక్యతతో కూడిన ప్రార్ధన మన సామర్ధ్యాన్ని 10 రెట్లు పెరుగుతుంది.

సాధ్యమైనప్పుడు మనము రోగంతో ఉన్న వ్యక్తికి విశ్వాసాన్ని బలపరచడానికి దేవుడి వాక్యాన్ని బోధించి మనతో పాటు అంగీకరించే స్థాయికి వారిని తీసుకురావాలి.

కొన్ని పరిస్థితుల్లో బైబిలు సత్యాలను అర్థం చేసుకోలేనటువంటి అనారోగ్యకరమైన స్థితిలో లేదా దేవుని వాక్యాన్ని కూడా వినలేని స్థితిలో ఉన్నప్పుడు, అలాంటి పరిస్థితిలో ఆ వ్యక్తి కొరకు ఇద్దరు విశ్వాసులు రోగిగా ఉన్న వ్యక్తి కొరకు అంగీకరించి ప్రార్ధన చేయ వచ్చు.

మనము కలిసి ఆంగికరించినప్పుడు మన విశ్వాసము విస్తరిస్తుంది మరియు మన యొక్క పరిచర్య ప్రభావంతో వ్యాపిస్తుంది.

## <u>విశ్వాసపు ప్రార్ధన:-</u>

### ➢ దేవుని వాక్యమందలి విశ్వాసము:-

ప్రార్ధన అనేది పరిచర్యలో ఒక ప్రాముఖ్యమైన భాగము. మన ప్రార్ధన ప్రభావంగా ఉండాలి గానీ, జ్ఞానము లేకుండా చెప్పే మాటలుగా ఉండ కూడదు. విశ్వాసంతో చేసే ప్రార్ధన శక్తివంతమైన ఫలితాలకు తాళపు చెవి.

దేవుని సత్యాలతో ఆజ్ఞాలతో మరియు ప్రమాణాలతో అంగీకరించి చేసే ప్రార్ధనే విశ్వాసపు ప్రార్ధన. విశ్వాసపు ప్రార్ధన అదృశ్య మండలంలో ఉన్న దాన్ని చూచి అది జరిగిపోయినదని నమ్ముతారు. విశ్వాసంతో కూడిన ప్రార్ధన నెరవేర్పును తీసుకుని వస్తుంది.

- **యాకోబు5:14-15 మీలో ఎవడైనను రోగియై యున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను; వారు ప్రభువు నామమున అతనికి నూనె రాచి అతనికొరకు ప్రార్థన చేయ వలెను. విశ్వాససహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థ పరచును, ప్రభువు అతని లేపును; అతడు పాపములు చేసిన వాడైతే పాపక్షమాపణ నొందును.**

- **మార్కు11:22-24 అందుకు యేసు వారితో ఇట్లనెనుమీరు దేవుని యందు విశ్వాసముంచుడి. ఎవడైనను ఈ కొండను చూచి నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడుమని చెప్పి, తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మిన యెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. అందుచేత ప్రార్థన చేయు నప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొందియున్నామని నమ్ముడి; అప్పుడు అవి మీకు కలుగునని మీతో చెప్పు చున్నాను.**

- **విశ్వాసానికి శత్రువులు:-**

నూతన పరచబడని మెదడులోనే (మనస్సు) విశ్వాసము యొక్క బలమైన శత్రువులు ఉంటారు. మనము ఒకే సమయంలో ఆత్మలోనూ మరియు జ్ఞానంలోనూ పనిచేయలేము.

- **క్షమించకపోవడము:-**

మన జీవితములో క్షమాపణ లేకుండా (ఇతరులని క్షమించ కుండా) ప్రభావితమైన విశ్వాసపు ప్రార్ధన చేయలేము. క్షమించకపోవడ మనేది, దేవునికి మరియు మనకి కూడా అడ్డుగా ఉంటుంది. మనము ఇతరులని క్షమించకుండా మరియు విశ్వాసాన్ని ఒకే సమయంలో కలిగి ఉండలేము.

- **మార్కు11:25 మీకు ఒకనిమీద విరోధ మేమైనను కలిగి యున్న యెడల, మీరు నిలువబడి ప్రార్థన చేయునప్పుడెల్లను వాని క్షమించుడి.**

- **అపనమ్మకము:-**

అపనమ్మకము అనేది విశ్వాసానికి వ్యతిరేకమైనది. విశ్వాసపు ప్రార్థన "మీరడిగిన దానికి పొందుకున్నారని నమ్ముతారు. అవిశ్వాసము దేవుడు ఎప్పుడో ఇచ్చిన దానిని కూడా పొందకుండా ఆపుతుంది.

నిజమైన విశ్వాసము ఎవరి సాక్ష్యం మీద ఆధారపడదు. సాక్ష్యాలనేవి ఖచ్చితంగా ఒక వ్యక్తి యొక్క విశ్వాసాన్ని ప్రోత్సహిస్తుంది. నిజమైన విశ్వాసం ఎప్పుడూ దేవుని వాక్యం పై ఆధారపడి ఉంటుంది.

- **అనుమానం:-**

అనుమానంగా సత్యానికి వ్యతిరేకం దేవుడు నిన్ను స్వస్థపరచడం దేవుని చిత్తము అని నీవు నమ్మకుండా అనుమానిస్తే విశ్వాసంతో కూడిన ప్రార్థన నిన్ను స్వస్థపరచలేదు. దేవుని వాక్యానికి వ్యతిరేకంగా చేసే బోధ నీకు, అవిశ్వాసాన్ని మరియు

అనుమానాన్ని కలిగిస్తుంది. క్షమించకపోవడం, అవిశ్వాసం మరియు అనుమానం ఇవ్వన్నీ వ్యక్తి యొక్క మెదడులో ఉంటాయి.

మనం రోగిగా ఉండడము దేవుని చిత్తమయితే స్వస్థత కోసము విశ్వాస సహితమైన ప్రార్థన చేయడము తప్పులవుతుంది. అలాగే వైద్యుని యొక్క సహాయము లేదా మందులు తీసుకోవడము కూడా తప్పులవుతుంది.

మనలను శిక్షించుటకు దేవుడు మనలని రోగిగా ఉంచాలనుకుంటే లేదా పాఠము నేర్పడానికి లేదా  ఆయన నామానికి మహిమను తీసుకు రావడానికి అప్పుడు మనం రోగిగా ఉండుటకు అంగీకరించి, మరియు  దేవుని చిత్తాన్ని ఆటంకపరిచే దేనినీ చేయకూడదు?

దేవునికి స్తోత్రం! ఆయన కొరకు మనం రోగంతో బాధపడాలి అని అనుకోలేదు. ఆయన మన కొరకు వ్యాధిని, బాధనూ మరియు రోగాన్ని అనుభవించి ఉన్నారు.

## జవాబు వెంటనే వస్తుంది?

విశ్వాసపు ప్రార్థనలో స్పష్టంగా కనబడే జవాబు వెంటనే వస్తుంది? మనము విశ్వాస సహితమైన ప్రార్థన చేసినప్పుడు కనబడే జవాబు వెంటనే రాకపోతే మనము జవాబు పొందుకున్నామని ఇకను నమ్మాలి. దేవుడి వాక్యము సత్యమై నిలుస్తుంది. మనము అనుమానించక దానిని నమ్మాలి. దేవుని సంపూర్ణంగా నమ్మడం చేత క్రమక్రమంగా రోగలక్షణాలు తొలగిపోతాయి. అనేకసార్లు అద్భుతము అనేది వెంటనే జరగదు గానీ, కొంతకాలము అయిన తర్వాత అద్భుతము అనేది జరుగుతుంది.

స్వస్థత జరగడంలో విశ్వాసపు ప్రార్ధన ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. మనము దేవుని వాక్యముతో, అంగీకరించి మరియు అది సత్యమని ఆ ప్రకారం పనిచేసినప్పుడు, గొప్ప పర్వతాలు కదులుతాయి.

శరీరంలో ఉన్న కొన్ని రోగలక్షణాలను చూసి కంగారుపడటం కంటే దేవా, నీ వాక్యము సత్యమైనదని దేవుని స్తుతించండి. ఆ లక్షణాలు ఎంత తక్కువగా మారినప్పటికీ కూడా ఆ చిన్న మార్పును బట్టి దేవుని స్తుతించండి. మీ యొక్క నమ్మకాన్ని కోల్పోవద్దు. దేవుని యందు విశ్వాసం ఉంచి సంపూర్ణమైన అద్భుతం జరిగేంతవరకు ఆయనను విశ్వసించండి.

## వాక్యాన్ని ప్రార్ధించండి:-

### ❖ నిర్వచనము:-

వాక్యాన్ని ప్రార్ధన చేయడమంటే ఒక లేఖనాన్ని తీసుకుని దానిని మరల ప్రభువుకు తెలియజేయడమే. కానీ ఆ లేఖనాన్ని వ్యక్తిగత మైనదిగా మార్చుకోండి. ఆయన చెప్పిన దానిని ఆయన చేయడానికి మనకు విశ్వాసాన్ని విడుదల చేస్తుంది.

- తండ్రీ **యెషయా3:5 (ప్రజలలో ఒకడిట్లును మరియొకడట్లును ప్రతి వాడు తనపొరుగువానిని ఒత్తుడుచేయును.పెద్దవానిపైని బాలుడును ఘనునిపైని నీచుడును గర్వించితిరస్కారముగా నడుచును.)**లో యేసయ్య నా అతిక్రమము నిమిత్తమై గాయ పరచబడ్డాడు. నా దోషములను బట్టి నలుగగొట్టబడెను. నా సమాధానార్ధమైన శిక్ష అంతయు ఆయన మీద పడెను. యేసయ్య పొందిన దెబ్బల ద్వారా నాకు స్వస్థత కలుగు

తుంది. ఇప్పుడు మీరు రాసిన దానిని నేను సంపూర్ణముగా నమ్ముచున్నాను. నేను స్వస్థత పొందాను!

మీరు ప్రార్థన చేయడానికి దేవుని యొద్దకు వెళ్ళేటప్పుడు ఆయన వాక్కుని కూడా తీసుకుని వెళ్ళండి.

- **ఎఫెసీయులు6:17-18 మరియు రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మఖడ్గమును ధరించు కొనుడి. ఆత్మ వలన ప్రతి సమయము నందును ప్రతి విధమైన ప్రార్థనను విజ్ఞాపనను చేయుచు, ఆ విషయమై సమస్త పరిశుద్ధుల నిమిత్తమును పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపనచేయుచు మెలకువగా ఉండుడి.**

దేవుని ఆత్మ ఖడ్గము ఆయన వాక్యమే. మనము దేవుడిచ్చిన ఆయుధాన్ని తీసుకుని సాతానుని ఓడిద్దాము. మనము దేవుని వాక్యాన్ని ప్రార్థిస్తుండగా ఆయనతో అంగీకరిస్తూ ప్రార్థన చేయు చున్నాము. కాబట్టి మనము ఖచ్చితత్వము కలిగి ఉంటాము.

## ప్రభావితమైన ప్రార్థన:-

యేసుక్రీస్తు యొక్క పనులను చేయడానికి మరియు రోగులకు స్వస్థతా పరిచర్యను చేయడానికి మనము విశ్వాసముతో దేవుని వాక్యాన్ని ప్రభావితమైన ప్రార్థనగా చేసి స్వస్థత కొరకు ఆయనతో అంగీకరించాలి.

- **మార్కు1:3 ఆయన పెందలకడనే లేచి యింకను చాలా చీకటి యుండగానే బయలుదేరి, అరణ్యప్రదేశమునకు వెళ్లి, అక్కడ ప్రార్థన చేయుచుండెను.**

- **యాకోబు5:16 మీ పాపములను ఒకనితోనొకడు ఒప్పుకొనుడి; మీరు స్వస్థత పొందునట్లు ఒకనికొరకు ఒకడు ప్రార్థనచేయుడి. నీతి మంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహు బలము గలదై యుండును.**

## నడిపింపు కొరకు ప్రార్ధన:-

మనము ఎలా ప్రార్ధన చేయాలి లేదా స్వస్థతా పరిచర్యను ఏ విధంగా చేయాలనే నడిపింపు కొరకు సమయం తీసుకుని ప్రార్ధన చేస్తే అది మన కొరకు మరియు ఇతరుల కొరకు కూడా చాలా ప్రభావితముగా ఉంటుంది. మెలిగే దీవిలో పౌలు  చేసిన పరిచర్య దీనికి ఉదాహరణగా ఉంది.

- **అపోస్తులు28:8 అప్పుడు పొప్లియొక్క తండ్రి జ్వరముచేతను రక్త భేది చేతను బాధపడుచు పండుకొని యుండెను. పౌలు అతని యొద్దకు వెళ్లి ప్రార్థనచేసి, అతనిమీద చేతులుంచి స్వస్థపరచెను.**

పౌలు తన ప్రార్ధన ముగించిన తర్వాత స్వస్థతా పరిచర్య చేశాడని ఎందుకని బైబిలు గ్రంథములో అంత స్పష్టముగా ఉంది. అతని ప్రార్ధన దేవుని యొద్ద నుండి ప్రభావితమైన స్వస్థతా పరిచర్యను చేయుటకు కావాల్సిన స్పష్టమైన నడిపింపును పొందుకునే విధంగా ఉంది. విధేయతతో పౌలు అతని మీద చేతులుంచినపుడు అతడు స్వస్థత పొందాడు.

## మీ పునఃరాలోచనకై కొన్ని ప్రశ్నలు

1. రోగులను స్వస్థపరచడంలో మన యొక్క పని మరియు దేవుని యొక్క పని ఏమిటో వివరించండి?

2. ప్రార్థనలో దేవుని వాక్యంతో ఏ విధంగా ప్రార్థించాలో అనే విషయాన్ని వివరించండి?

3. అంగీకారంతో కూడిన ప్రార్థన మరియు విశ్వాసంతో చేసే ప్రార్థనను వివరించండి. మరియు సరైన ప్రార్థనతో రోగులకు ప్రభావితమైన స్వస్థతా పరిచర్యను ఏ విధంగా చేయగలరు అనే విషయాన్ని వివరించండి.?

***

# పాఠము -8

# లోపల నుండి బయట జరిగే స్వస్థత

దేవుని వాక్యము సత్యాన్ని - ఆరోగ్యము మరియు మన శరీరాలకు స్వస్థతను బయలుపరుస్తుంది. మన శరీరము యొక్క స్వస్థత మరియు ఆరోగ్యమనేది మన ఆత్మ యొక్క స్వస్థత మరియు ఆరోగ్యము పైన ఆధారపడియుంది. ఆరోగ్య నిపుణులు చేసిన అధ్యయనంలో క్షమించకపోవడం, ద్వేషించడము ఇతరుల పై చేదును హృదయంలో కలిగి ఉండడమనేది మన శరీరంలో కీళ్లవాతాన్ని, క్యాన్సర్ ను మరియు ఇతర వ్యాధులను కలిగిస్తుంది.

**ద్వారాన్ని మూయండి:-**

మన మనస్సులో లేదా భావోద్రేకాలలో ఉండే వ్యతిరేక వైఖరి సాతానుకి ద్వారము తెరచి మన భౌతిక శరీరము పైన దాడి చేయడానికి వాడికి అనుమతినిస్తుంది.

- **ఎఫెసీయులు4:26-27 కోపపడుడి గాని పాపము చేయకుడి; సూర్యుడస్తమించు వరకు మీ కోపము నిలిచియుండకూడదు. అపవాదికి చోటియ్యకుడి;**

కొన్నిసార్లు భౌతికమైన రోగంలో కనబడే లక్షణమనేది మన ఆత్మలో ఉన్న గాయమును బట్టి అది కలుగు తుంది. మనలకు గాయపరచి, తృణీకరించి, మోసము చేసిన వారిని క్షమించుట వల్ల, దేవుని వాక్యముతో మన మనస్సును నూతనపరచు కోవడం వల్ల దేవుని స్వస్థత శక్తితో మన ప్రాణాలు తిరిగి సమకూర్చుకోవడంతో

మనము ద్వారాలను మూసి సాతాను మన శరీరము పై చేసే న్యాయపూర్వకమైన దాడిని ఆపవచ్చు.

క్షమించకపోవడం మరియు వ్యతిరేకమైన ఆలోచనలనేది వ్యతిరేకమైన పైఖరి అనేది ఒక వ్యక్తి జీవితంలో స్వస్థత బయలుపరచబడకుండా ఒకఆటంకంగా ఉండి పోతుంది. తమ్మును గాయపరచిన వారిని క్షమించక పోతే వ్యక్తి పొందుకున్న శారీరక స్వస్థతను కూడా కోల్పోయే అవకాశము ఉంది.

ఒక మనిషి దేవునికి వీధేయతని చూపించి తన యెడల తప్పిదము చేసిన మనిషిని క్షమించిన తర్వాత ఆ వ్యక్తి స్వస్థతను కాపాడుకోవడం సులువుగా ఉంటుంది. దీనినే మనము లోపల నుండి బయటకు స్వస్థతను పొందు కోవడంగా పిలుస్తాము.

అపోస్తులుడైన యోహాను వ్రాస్తూ

- **IIIయోహాను1:2 ప్రియుడా, నీ ఆత్మ వర్ధిల్లు చున్న ప్రకారము నీవు అన్ని విషయములలోను వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించు చున్నాను.**

## ప్రాణాన్ని అర్థము చేసుకోవడము:-

మన భౌతికమైన ఆరోగ్యము మరియు ఆశీర్వాదము ప్రాణము యొక్క ఆరోగ్యం పైన ఆధారపడియుంది. కాబట్టి మనము ప్రాణాన్ని అర్థము చేసికోవడం చాలా ప్రాముఖ్యమైన పని.

- ప్రాణమనే మనలోని భాగము మన జ్ఞానేంద్రియాల తోనూ మరియు అవి మానసిక మరియు భావోద్రేక మండలాలలో పొందుకునే విషయాల పైన ఇది ఆధారపడి ఉంటుంది. మన ప్రాణము వీటితో నిర్మించబడినది.
- మన బుద్ధి కారణము మరియు ఆలోచనలు చేసే భాగము.
- భావోద్రేకాలు మన మానసిక వైఖరిని బట్టి పంచేంద్రియాలకు స్పందించడము.
- చిత్తము - ఏ పని చేయాలని మనము స్వతహాగా తీసుకునే నిర్ణయము.

## ప్రాణ- ఆత్మ - దేహము:-

మన ప్రాణాన్ని అర్ధం చేసుకోవడానికి మనికి, మన ఆత్మకు మరియు శరీరానికి మధ్య ఉన్న వ్యత్యాసం ఏమిటో తెలియాలి. మనము ఈ యొక్క మూడు విషయాల కలయికతో చేయబడి వీటిలోని ఒక్కొక్క భాగమంతా కలిసి మనలను సంపూర్ణ జీవుడుగా చేస్తూ ఉంది.

మనము తిరిగి జన్మించక ముందు మనము ఆత్మీయంగా చనిపోయిన స్థితిలో ఉన్నాము. ఎందుకంటే పాపమును బట్టి వారి ఆత్మ పనిచేయలేని స్థితిలోనికి వచ్చియుంది. రక్షణ పొందిన క్షణమప్పుడు మనము యేసుక్రీస్తులో నూతన సృష్టి అయి ఆక్షణమే ఆత్మీయంగా బ్రతికియున్నాము. మన శరీరమనేది మన ప్రాణమునకు మరియు ఆత్మకు ఒక గృహముగా ఉంది.

వివరముగా చెప్పాలంటే, మనము ఒక ఆత్మయై ఉన్నాము. మనకు ఒక ప్రాణము ఉంది. మనము ఒక దేహములో జీవిస్తున్నాము.

తిరిగి జన్మించిన మన ఆత్మలో దేవుని యొక్క జీవము ఉంది. మనము మన ఆత్మ భాగములోనే దేవుని యొక్క గ్రహింపు కలిగి, ఆయనను ఆరాధిస్తూ ఆయనతో సహవాసము కలిగియుంటాము. నూతన సృష్టి అయిన మనము, మన ఆత్మలు నిందారహితముగా, నీతిగా, పరిశుద్ధంగా మరియు చివరి క్షణము వరకు అవి ఈ రీతిగానే ఉంటుంది.

**మన ప్రాణానికి రక్షణ:-**

గతంలో కలిగిన ఎన్నో గాయాలతో కూడిన అనుభవాలను బట్టి మన ప్రాణాలు శరీరము వలె స్వస్థత పొందుకోవాలి. మన మనస్సులు దేవుని వాక్యము చేత నూతనపరచబడాలి. మన భావోద్రేకాలు, మనలను గాయపరిచిన వారిని మనము క్షమించుట ద్వారా మరియు దేవుని స్వస్థతా శక్తిని పొందు కోవడము ద్వారా మన భావోద్రేకాలు స్వస్థత పొందుతాయి. యేసుక్రీస్తు యొక్క ప్రభువు అనే అధికారానికి మన చిత్తాన్ని సమర్పించుకొని, లోబడాలి.

పేతురు దీనినే విశ్వాసము యొక్క శిష్యరికపు ప్రక్రియ అని మన ప్రాణానికి రక్షణ అని చెప్పారు.

- **Iపేతురు1:9 అనగా ఆత్మరక్షణను పొందుచు, చెప్పన శక్యమును మహిమా యుక్తమునైన సంతోషము గలవారై ఆనందించుచున్నారు.**

ఇది దేవుని కోసము వేరు చేయబడి, మన ప్రాణాన్ని మరియు దేహాన్ని ఆత్మ వలె సంపూర్ణ స్థితిలోనికి తీసుకురావడానికి అనుభవించే శుద్ధీకరణ ప్రక్రియ.

- **Iథేస్సలోనికయులు5:23 సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధ పరచును గాక. మీఆత్మయు, జీవమును శరీరమును మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడ యందు నిందా రహితముగాను, సంపూర్ణము గాను ఉండునట్లు కాపాడబడును గాక.**

## ప్రాణమునకు కలిగే బాధలు:-

- **సమస్యకు గల మూలాలు:-**

మన ప్రాణమునకు విరోధముగా పోరాడి సమస్యలు కలుగచేయు మూలాలు ఎన్నో తల్లిదండ్రులు, తోబుట్టువులు, జీవిత భగస్వామ్యం యొక్క కుటుంబ సభ్యులు ఎవరు సంపూర్ణులు కారు. మనం ఎదుగు తున్నప్పుడు, శారీరకముగా గానీ, మానసికముగా గానీ, లైంగికముగా గానీ, ఏదో ఒక రీతితో మరియు స్థాయితో బాధించబడినాము. అనేకసార్లు తృణీకరించ బడినాము అనే భావము మనలను ఎన్నోసార్లు

గాయాలకు గురి చేశాయి. కొంతమంది ప్రేమను అనుభవించక లేదా కుటుంబ సభ్యులు మరియు స్నేహితుల చేతనే మోసగించబడ్డారు.

దావీదు ఈ విధముగా వ్రాసారు.

- **కీర్తన34:19 నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు వాటి అన్నిటిలోనుండి యెహోవా వానిని విడిపిం చును.**
- **యాకోబు5:13 మీలో ఎవనికైనను శ్రమ సంభవించెనా? అతడు ప్రార్థన చేయవలెను; ఎవని కైనను సంతోషము కలిగెనా? అతడు కీర్తనలు పాడ వలెను.**

- **తల్లిదండ్రుల యొక్క మొండి వైఖరి:-**

తల్లిదండ్రుల యొక్క మొండి వైఖరి, పిల్లల యొక్క ప్రాణము పై దాడి చేసిన సంఘటన జరిగినప్పుడు మరియు భవిష్యత్తులో కూడా సమస్యలు కలిగిస్తుంది.

- **ఎఫెసీయులు6:4 తండ్రులారా, మీ పిల్లలకు కోపమురేపక ప్రభువు యొక్క శిక్షలోను బోధ లోను వారిని పెంచుడి.**

- **అనైక్యత:-**

అనైక్యత ప్రాణము పై దాడి చేసి బృందాములో ఉన్న వారికే కాదు గానీ చుటూ ఉన్న వారికి కూడా సమస్యలను తీసుకొని వస్తుంది.

- **సామెతలు6:32-34 జారత్వము జరిగించువాడు కేవలము బుద్ధి శూన్యుడు ఆకార్యము చేయు వాడు స్వనాశనమును కోరువాడే; వాడు దెబ్బ లకును అవమానమునకును పాత్రుడగును వానికి కలుగు అపకీర్తియెన్నటికిని తొలగి పోదు. భర్తకు పుట్టు రోషము మహా రౌద్రముగలది ప్రతికారము చేయు కాలమందు అట్టి వాడు కనికర పడడు.**

- **పాపపు కోరికలు:-**

ప్రేమ, కమకత్వము, ఐశ్వర్యము మరియు హోదాలు యివి అన్నీ ప్రాణాలకు శత్రువులు.

- **Iపేతురు2:11 ప్రియులారా, మీరు పరదేశులును యాత్రికులునై యున్నారు గనుక ఆత్మకు విరోధముగా పోరాడు శరీరాశలను విసర్జించి,**

- **పాపపు కోరికలు:-**

పాపపు కోరికలు కూడా ప్రాణానికి రోగాన్ని కలిగిస్తుంది.

- **గలతీయులు5:19-21 శరీరకార్యములు స్పష్టమై యున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆట పాటలు మొదలైనవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని**

**చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించు కొనరని మీతో స్పష్టముగా చెప్పు చున్నాను.**

## ❖ ఆయననాప్రాణాన్నిసేదతీరుస్తాడు:-

ఇప్పటి వారము మనం భౌతిక శరీరము యొక్క స్వస్థతను గురించి మాట్లాడుతూ వచ్చాం. కానీ మన ప్రాణానికి స్వస్థత ఉందా?

## ❖ దావీదు యొక్క ప్రార్ధన:-

దావీదు తన ప్రాణానికి స్వస్థత గలగాలని ప్రార్ధన చేశాడు.

- **కీర్తన41:4 యెహోవా నీ దృష్టియెదుట నేను పాపము చేసి యున్నాను నన్ను కరుణింపుము నా ప్రాణమును స్వస్థపరచుము అని మనవి చేసి యున్నాను.**

**గమనిక:-**

దావీదు స్వంత పాపమే అతని ప్రాణాన్ని పాడు చేసింది.

- **కీర్తన6:1-4; యెహోవా, నీ కోపముచేత నన్ను గద్దింపకుమునీఉగ్రతతోనన్నుశిక్షింపకుము. యెహోవా, నేను కృశించి యున్నాను, నన్ను కరుణించుము యెహోవా, నా యెముకలు అదరుచున్నవి, నన్నుబాగుచేయుము; నా ప్రాణము బహుగా అదరుచున్నది.యెహోవా, నీవు ఎంత వరకు కరుణింపక యుందువు? యెహోవా, తిరిగి రమ్ము, నన్ను విడిపింపుమునీ కృపనుబట్టి నన్ను రక్షించుము.**

ప్రతి పరిస్థితిలో మనం దేవుని సమాధానం కలిగి ఉండాలని తెలియచేసేది **కీర్తన 23వ అధ్యాయము.** ప్రాణము తిరిగి సమకూర్చబడుటలో మనం దావీదుతో పాటు కలిసి సంతోషించవచ్చు.

- **కీర్తన 23:1-3; యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు. పచ్చిక గల చోట్లను ఆయన నన్ను పరుండజేయు చున్నాడు శాంతికరమైన జలముల యొద్దనన్ను నడిపించు చున్నాడు. నా ప్రాణమునకు ఆయన సేదదీర్చు చున్నాడు తన నామమును బట్టి నీతి మార్గములలో నన్ను నడిపించుచున్నాడు.**

### ❖ తృప్తినొందిన ప్రాణము:-

ప్రాణము తృప్తిపడుట గురించి ఒక ప్రత్యేకమైన వాగ్ధానము ఉంది.

- **యెషయా58:10-11 ఆశించినదానిని ఆకలిగొనిన వాని కిచ్చి శ్రమ పడినవానిని తృప్తిపరచినయెడల చీకటిలో నీ వెలుగు ప్రకాశించును అంధకారము నీకు మధ్యాహ్నము వలె నుండును. యెహోవా నిన్ను నిత్యము నడిపించును క్షామకాలమున ఆయన నిన్ను తృప్తిపరచి నీ యెముకలను బల పరచును నీవు నీరు కట్టిన తోట వలెను ఎప్పుడును ఉబుకుచుండు నీటి ఊటవలెను ఉండెదవు.**

మనం స్వార్థము లేకుండా యితరులకు సహాయము చేయాలని ప్రయత్నిస్తే, మన చీకటి అంత వెలుగు అవుతాదని యోషయా ప్రవక్త చెప్పారు. దేవుడు మన ప్రాణాలను బలపరచి, తృప్తిపరచి దాని యొక్క ప్రతి అక్కరను తీరుస్తారు.

❖ **యేసయ్య గాయపడిన హృదయాన్ని స్వస్థపరుస్తారు:-**

యేసయ్య గాయపడిన హృదయాన్ని స్వస్థపరచి ఈ విధముగా అన్నారు.

- **లూకా4:18 ప్రభువు ఆత్మ నా మీదఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను చెరలోనున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికిచూపును, (కలుగునని) ప్రకటించుట కును నలిగి;**

## అంతరంగములో జరుగుచున్న యుద్ధము:-

❖ **ఆత్మ:-**

మనం రక్షించబడక ముందు ఆత్మీయముగా చని పోయిన వారం. మన ప్రాణం మరియు శరీరము మన జీవితాన్ని పరిపాలించింది. మనం తిరిగి జన్మించిన తరువాత, ఆత్మమూలముగా జన్మించాము. మనం ఒక నూతన సృష్టి. సజీవముగా ఉన్న ఆత్మే మనం. మన ప్రాణాలు స్వస్థత పొందే వరకు మరియు యేసుక్రీస్తు యొక్క ప్రభుత్వానికి మన చిత్తాలను పరిపూర్ణంగా లోబడెంతవరకు మనలో నిరంతరము ఉంటుంది.

దేవుడు ఆత్మ అయి ఉన్నాడు. మనం ఆత్మలో జీవిస్తూ, ఆత్మనుసారంగా నడుచుటయే దేవునితో సహవాసం కలిగి ఉండుటకు ఏకైక మార్గం.

- **యోహాను 4:26 యేసునీతో మాటలాడు చున్న నేనే ఆయనని ఆమెతో చెప్పెను.**
- **యోహాను4:3 అయినను యేసే బాప్తిస్మమియ్య లేదు గాని ఆయన శిష్యులిచ్చు చుండిరి.**
- **యోహాను4:5 యాకోబు తన కుమారుడైన యోసేపు కిచ్చిన భూమి దగ్గరనున్న సమరయలోని సుఖారను ఒక ఊరికి వచ్చెను.**
- **యోహాను4:6 అక్కడ యాకోబు బావి యుండెను గనుక యేసు ప్రయాణమువలన అలసియున్న రీతినే ఆబావి యొద్ద కూర్చుండెను; అప్పటికి ఇంచు మించు పండ్రెండు గంటలాయెను.**
- **IIకోరంథీయులు5:17 కాగా ఎవడైనను క్రీస్తు నందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను;**

- **శరీరము:-**

మనం ఆత్మ మూలముగా తిరిగి జన్మించినప్పటికీ మరియు ఆత్మీయముగా జీవిస్తున్న నూతన సృష్టి అయినప్పటికీ, అయినను మన శరీరాలు మరియు ప్రాణము మన జీవితాన్ని పరిపాలన చేయాలని

ప్రయత్నము చేస్తూ ఉంటుంది. మనం ఆత్మానుసారము జీవిస్తానని నిర్ణయము తీసుకోవాలి.

- **గలతీయులు5:16-17 నేను చెప్పునదేమనగా ఆత్మాను సారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరుశరీరేచ్ఛనునెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మశరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయ కుందురు.**
- **గలతీయులు5:24-25 క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దానియిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసియున్నారు. మనము ఆత్మనను సరించి జీవించు వారమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా నడుచుకొందము.**

మనం మన చిత్తాన్ని యేసుక్రీస్తు యొక్క ప్రభుత్వానికి సంపూర్ణముగా సమర్పించుకొన్నప్పుడు, పాపానికి చని పోవుట అనే ప్రక్రియను ప్రారంభిస్తాము. మనం ఆత్మాను సారంగా జీవించి నడవడానికి వీలుగా మన సొంత కోరికలు మరియు తలంపులతో ఉన్న శరీరాన్ని శిలువ వేస్తున్నాము.

❖ **జ్ఞానం:-**

ఎవరి మనస్సైతే యేసుక్రీస్తు ద్వారా నూతనపరచబడదో వారి యొక్క మెదడులో ఉన్న జ్ఞానానికి సంబంధించిన భాగం ఎన్నటికీ ఆత్మీయమైన విషయాలను అర్ధము

చేసుకోలేము. వారు ప్రకృతి సంబంధమైన మనస్సుతో బుద్దిహీనులుగా ఉంటారు.

- **Iకోరంథీయులు2:13-14 మనుష్యజ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మసంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించు చున్నాము. ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయములను అంగీ కరింపడు, అవి అతనికి వెఱ్ఱితనముగా ఉన్నవి, అవి ఆత్మానుభవము చేతనే వివేచింపదగును గనుక అతడు వాటిని గ్రహింప జాలడు.**

ఆత్మకు సంబంధించిన విషయాలు ఆత్మీయముగా ఉంటాయి గానీ మానసికముగా (మానవ జ్ఞానం) అర్థము చేసుకోలేము.

## రూపాంతరము చెందుట మరియు నూతన పరచబడుట:-

మనము ఆత్మానుసారంగా ఉండాలి అంటే, మనస్సు నూతనపరచబడాలి.

- **రోమా12:1-2 కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమునుదేవునికిఅనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది. మీరు ఈలోక**

**మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అను కూలమును, సంపూర్ణ మునైయున్న దేవుని చిత్త మేదో పరీక్షించి తెలిసి కొనునట్లు మీమనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి.**

పరిశుద్ధాత్మ యొక్క రూపాంతర పరిచే శక్తి కాకుండా మానసిక పరివర్తన మరియు మంచి మాటలతో మనిషి యొక్క మనస్సు ఎప్పుడూ నూతన పరచబడలేదు. మానవుడి యొక్క ఆలోచనతో గత కాలంలో మనము పొందిన గాయాలను ఏ రీతిగా వ్యవహరించినప్పటికీ కూడా, మన మనస్సు నూతనపరచబడలేదు. పరిశుద్ధాత్మ యొక్క అసాధారణమైన రూపాంతర కార్యమును బట్టే

- మనస్సు రూపాంతర పరచబడుతుంది.
- మన మనస్సు దేవుని వాక్యము ద్వారానే రూపాంతరపరచ బడుతుంది.
- దేవుని వాక్యాన్ని అనుదినము చదివి, అర్థము చేసుకుని దానిని ధ్యానించాలి.
- అభిషేకించబడిన బోధకుల యొక్క, దేవుని వాక్యంతో నిండుకొనిన, పరిశుద్ధాత్మ యొక్క ప్రత్యక్షతను మరియు శక్తిని తెలిపే బోధకుని యొక్క ప్రసంగాలను వినండి.
- వాక్యాన్ని నీవు ఎంతగా ధ్యానించాలంటే నీకున్న సమస్య కంటే వాక్యము నిజమవ్వాలి.

ఉదాహరణకు, మనకి భయమైనప్పుడు

- **IIతిమోతి 1:17 అతడు రోమాకు వచ్చినప్పుడు నా సంకెళ్లను గూర్చి సిగ్గుపడక శ్రద్ధగా నన్ను వెదకి, కనుగొని, అనేక పర్యాయములు ఆదరించెను.**

- వాక్యాన్ని వ్యక్తిగత పరచుకుంటూ చెప్పాలి.
- దేవుడు నాకు పిరికితనపు ఆత్మను ఇవ్వలేదు గానీ, ప్రేమ, శక్తి మరియు స్వస్థబుద్ధిని ఇచ్చారు.
- మనము దేవుని వాక్యాన్ని చదివి ధ్యానిస్తే, మన ఆత్మ ద్వారా పరిశుద్ధాత్మ దేవుడు తన ఆలోచనలను బయలు పరుస్తారు.

- **యెషయా55:8-9 నా తలంపులు మీ తలంపుల వంటిని కావు మీత్రోవలు నా త్రోవలవంటిని కావు ఇదే యెహోవా వాక్కు; ఆకాశములు భూమికిపైన ఎంత యెత్తుగా ఉన్నవో మీ మార్గముల కంటె నా మార్గములు మీ తలంపులకంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి.**

## <u>ప్రాణానికి స్వస్థత :-</u>

### స్వస్థత కొరకు విశ్వాసం:-

దేవుడు తన ఆలోచనలను మనకు బయలుపరచి నప్పుడు, విశ్వాసము మన ఆత్మలో గంతులు వేస్తుంది. మన ప్రాణాన్ని స్వస్థపరచి మరియు సేదతీర్చే దేవుని శక్తిని విశ్వాసము విడుదల చేస్తుంది.

- ఇక మీదట నేను నేరారోపణ మరియు అవమానం క్రింద ఉండను కానీ, యేసయ్య ద్వారా, దేవుని యొక్క నీతి నాలో ఉంది.
- నేను భవిష్యత్తులో స్వస్థత పొందుతానని నిరీక్షించుట లేదు. "అతని, పొందిన దెబ్బల ద్వారా నేను స్వస్థపరచబడ్డాను" అని దేవుని వాక్యం చెబుతూ ఉంది. స్వస్థతా కార్యం ఇప్పుడు బయలు పరచబడుతుందని నేను నమ్ముచున్నాను.
- దేవుని వాక్యానుసారంగా మనస్సు మరియు శరీరం కేంద్రీకరించినప్పుడు, నా ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నేను ఆరోగ్యముతో మరియు అన్నీ విషయాలలో వర్ధిల్లాలి అనేదే నా నిమిత్తము దేవుని యొక్క ఆకాంక్ష అయి ఉన్నది.

మనము మనకును మరియు ఇతరులకును ప్రభావితమైన సేవ చేయాలి. అంటే అది విశ్వాసంతో మరియు పరిశుద్ధాత్మ శక్తి ద్వారా మాత్రమే జరుగు తుంది.

## దేవుని క్షమాపణ స్వస్థతను చేకూరుస్తుంది:-

### ❖ రక్షించబడేటప్పుడు:-

మనము పశ్చాత్తాపము మరియు యేసుక్రీస్తు నందలి విశ్వాసము ద్వారా తిరిగి రక్షించబడేటప్పుడు, వ్యక్తి గతంగా పశ్చాత్తాపము పొందినప్పుడు మన పాపాలన్నీ

క్షమించబడి మనము తిరిగి జన్మిస్తాము. మనము దేవుని యొక్క నీతిని పొందుకుంటాము.

అజ్ఞానంతో అనేక మంది వారు క్షమించబడ్డారని తెలియక ఇకను, అపరాధి భావముతో మరియు నేరారోపణతో బాధపడుతూ ఉన్నారు.

- **IIకోరంథీయులు5:21 ఎందుకనగా మనమాయన యందు దేవుని నీతిఅగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగాచేసెను.**

- **రోమా8:1 కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసు నందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు.**

- **రక్షణ పొందిన తరువాత:-**

మనము రక్షణ పొందిన తరువాత పాపము చేస్తే ఆ పాపాన్ని దేవుని యొద్ద ఒప్పుకుని దానిని విడిచిపెట్టి దేవుని తట్టు తిరగాలి.

- **Iయోహాను1:9; మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.**

ఇది చాలా అద్భుతమైన వచనము. మనము పాపము చేస్తే మనము ఆ పాపాన్ని దేవుని యొద్ద ఒప్పుకోవాలి మరియు దేవుడు ఆ పాపాన్ని క్షమిస్తాడు. నేడు అనేక

మంది పాపాన్ని ఒప్పుకోకుండా ఈ విధంగా మాట్లాడు తున్నారు.

**“నేను బాధ్యుడను కాదు."**

- బాల్యము నుండి నేను ఈ రీతిగానే ఉన్నాను.
- ఇది నా భర్త లేదా భార్య యొక్క తప్పిదము.
- ఇది నా ప్రక్క వారి యొక్క తప్పు.
- ఇది నా ఆర్థిక పరిస్థితుల యొక్క తప్పు.
- మన సమాజంలో ఇతరుల యొక్క తప్పిదమును బట్టి మనము పని చేయడము నేర్చుకుందాము. మనము సృష్టి యొక్క నిస్సహాయమైన ప్రకృతి యొక్క ఉత్పత్తులవని చెప్పబడినది, కానీ అది దేవుని వాక్యంతో అనుసంధానంగా లేదు.

మనము మన చేసిన దానికి నమ్మకంగా బాధ్యత తీసుకుని ఆ పాపాన్ని ఒప్పుకుని దానిని విడిచిపెడితే దేవుడు ఆ పాపాన్ని క్షమిస్తాడు. విశ్వాసంతో మనము క్షమించబడ్డామని సంపూర్ణ నిశ్చయతను పొందుకో వచ్చు.

### ❖ ఇతరులను క్షమించుట ద్వారా:-

మనము ముగ్గురిని క్షమించలేము.
ఇతరులని, మన మట్టుకు మనలను మరియు దేవునిని;

- ❖ **మత్తయి6:14-15 మనుష్యుల అపరాధములను మీరు క్షమించినయెడల, మీపరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును; మీరు**

**మనుష్యుల అపరాధములను క్షమింపక పోయిన యెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు.**

మనము ఇతరులని క్షమిస్తే మన ప్రాణము స్వస్థపరచ బడుటను చూస్తాము. ఒక పరిస్థితికి ముగింపును తీసుకు రావడానికి క్షమాపణ ఒక్కటే ఏకైక మార్గము.

అనేకసార్లు ప్రజలు ఈ రీతిగా మాట్లాడుతారు. “అసలు వారు క్షమాపణ పొందుకోవడానికి అర్హులే కాదు,” వారు **“అసలు పాపము చేశారనే భావనే వారిలో లేదు."**

మనము ఇతరులని క్షమించే ముందు దేవుడు మనము దానిని గూర్చి కొన్ని విషయాలేమి ముందుగా చెప్ప లేదు. వారు అసలు ఎప్పుడూ తప్పు అని అనుకోక పోవచ్చు. వారు క్షమించబడాలనే కోరికను కలిగి ఉండక పోవచ్చు. గానీ ఇవేమీ మనలను ఎంత మాత్రము మార్చ లేవు.

## మనము స్వతంత్రాన్ని కోరుకుంటున్నాము:-

మన పట్ల తప్పిదము చేసిన వారు క్షమాపనను కోరుకోక పోయినా ఆ గాయము నుంచి మనము విడుదల పొందడానికి క్షమించడము ఒక్కటే మార్గము.

ఉదాహరణకు, నా యొక్క బాల్యంలో నీవు లైంగికంగా వేధించబడితే నిన్ను వేధించిన వాడెప్పుడు క్షమాపనను కోరుకోడు. వారు శిక్షించబడాలని లేదా వారికి కూడా అదే

విధమైన గాయము రావాలని కోరుకోవద్దు. మీరు గాయపరచబడ్డారనే భావనను కలిగి ఉండవద్దు.

మీరు ఇతరులను క్షమించకపోతే, సంవత్సరాలు గడిచే కొద్దీ ఆ వ్యక్తి మిమ్ములను ఇకను బాధించేటట్లుగా మీకు మీరే ఆ జ్ఞాపకాల ద్వారా చేసుకుంటున్నారు. మొదటి సారి గాయము కలిగినప్పుడు ఏర్పడిన బంధకాలలోనే ఇకను జీవిస్తున్నారు.

- మనకి గొప్ప హక్కు ఉంది. మనము జరిగిన దాడి నుండి సంపూర్ణ విడుదలను పొందుకోవాలి.
- కాబట్టి వారిని క్షమించి దేవుడు చేతికి వారిని అప్పగించండి. మీరు సమృద్ధియైన ఐశ్వర్య వంతమైన జీవితాన్ని అనుభవించాలి.

### ❖ విధేయతతో:-

యేసయ్య ఇతరులను క్షమించమని చెప్పారు, ఆజ్ఞాపించారు.

❖ **మత్తయి18:21-22 ఆ సమయమున పేతురు ఆయన యొద్దకు వచ్చి ప్రభువా, నా సహోదరుడు నా యెడల తప్పిదము చేసిన యెడల నేనెన్ని మారులు అతని క్షమింపవలెను? ఏడుమారుల మట్టుకా? అని అడిగెను. అందుకు యేసు అతనితో ఇట్లనెను ఏడు మారులు మట్టుకే కాదు, డెబ్బది ఏళ్ల మారులమట్టుకని నీతో చెప్పు చున్నాను.**

- ❖ **ఎఫెసీయులు4:32 ఒకని యెడల ఒకడు దయ గలిగి కరుణా హృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరి నొకరు క్షమించుడి.**

- ❖ **మార్కు11:25 మీకు ఒకనిమీద విరోధ మేమైనను కలిగి యున్న యెడల, మీరు నిలువబడి ప్రార్థన చేయునప్పుడెల్లను వాని క్షమించుడి.**

మనము యేసయ్య యొక్క ఆజ్ఞకు విధేయత చూపించి ఇతరులను క్షమించాలి. యేసయ్య మనలో ఉంది క్షమించారు కాబట్టి మనము కూడా ఇతరులను క్షమించ వచ్చు. మనకు నచ్చినప్పుడు క్షమిస్తాము అని అను కోవడానికి లేదు. క్షమించడమనేది ఒక నిర్ణయము. దేవుని వాక్యానికి విధేయత చూపించి మనము ఆ కార్యాన్ని చేయాలి.

## ❖ మర్చిపోవడం ద్వారా:-

మనము పగ, ప్రతీకారము కలిగి లేకుండా మన ప్రాణాలకు స్వస్థత పొందుకోవచ్చు.

- ➢ **ఎఫెసీయులు4:26-27 కోపపడుడి గాని పాపము చేయకుడి; సూర్యుడస్తమించు వరకు మీ కోపము నిలిచియుండకూడదు. అపవాదికి చోటియ్యకుడి;**

- ➢ **ఫిలిప్పీయులు3:13 సహోదరులారా, నేనిదివరకే పట్టుకొనియున్నానని తలంచుకొనను. అయితే ఒకటి చేయుచున్నాను; వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటికొరకై వేగిరపడుచు;**

మనలో కోపము మరియు క్షమించలేని స్థితి ఉంటే మన భౌతికమైన, మానసికమైన మరియు భావోద్రేకాలలో సాతాను మన పై దాడిచేయడానికి ద్వారము తెరుస్తు న్నాము.

క్షమించిన తర్వాత జ్ఞాపకాలు తిరిగి రాకుండా పోరాడాలి. మనము క్షమించడము మాత్రమే కాదు గానీ, గత కాలంలో సంభవించిన గాయాలను పూర్తిగా మరచి పోవాలి.

### ❖ విశ్రాంతి మరియు సమకూర్పు:-

దేవుడు అనుగ్రహించే విశ్రాంతి మరియు సమకూర్పుతో మనం స్వస్థతను పొందుకుంటాము. అనేకసార్లు అను దినము కలిగే చింతతో మన ప్రాణము గాయపరచ బడుతుంది. మనము ఎంత పని ఒత్తిడిలో ఉంటామంటే దేవుని యొద్ద సమయాన్ని గడిపి, మనము చేయాలను కున్న కార్యాలను కూడా చేయడానికి సమయాన్ని కేటాయించము.

అది కష్టమైనప్పటికీ కూడా మనము మన ప్రాధాన్యతలను మరల మార్చుకోవాలి. అనేకమైన పనులు చేయవలసివచ్చినప్పుడు చేయను అని చెప్పడం నేర్చుకోండి. దేవుని యొక్క స్వరమును విని ఆయన చెప్పిన పనినే చేయండి.
యేసయ్య ఈ విధంగా చెప్పారు.

- **మత్తయి11:28-29 ప్రయాసపడి భారము మోసి కొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను దీనమనస్సు గలవాడను గనుక మీమీద నా కాడి ఎత్తికొని నాయొద్ద నేర్చు కొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును.**

హెబ్రీ గ్రంథకర్త విశ్రాంతిలో ప్రవేశించుట గూర్చి ఈ విధంగా చెప్పారు.

- **హెబ్రీ4:1-3 ఆయన యొక్క విశ్రాంతిలో ప్రవేశించు దుమను వాగ్దానము ఇంక నిలిచియుండగా, మీలో ఎవడైనను ఒకవేళ ఆ వాగ్దానము పొందకుండ తప్పిపోవునేమో అని భయము కలిగి యుందము. వారికి ప్రకటింప బడినట్లు మనకును సువార్త ప్రకటింపబడెను, గాని వారు వినిన వారితో విశ్వాసముగలవారై కలిసియుండలేదు గనుక విన్న వాక్యము వారికి నిష్ ప్రయోజనమైన దాయెను. కాగా జగత్పునాది వేయబడి నప్పుడే ఆయన కార్యములన్నియు సంపూర్తియై యున్నాను ఈ విశ్రాంతినిగూర్చినేను కోపముతో ప్రమాణము చేసినట్టు వారు నా విశ్రాంతిలో ప్రవేశింపరు అని ఆయన చెప్పిన మాట అనుసరించి, విశ్వాసులమైన మనము ఆ విశ్రాంతిలో ప్రవేశించుచున్నాము.**

విశ్వాసము మరియు స్వీయ క్రమశిక్షణతో మనము అనుక్షణము దేవుని యొక్క విశ్రాంతిని అనుభవించ వచ్చు.

## నీ స్వస్థత కొరకై దేవుని స్తుతించు:-

మన ప్రాణాలు స్వస్థత పొందగా, దేవుని నామాన్ని స్తుతిస్తూ, ఆశీర్వదించడమనేది చాలా ప్రాముఖ్యమైన విషయం.

- **కీర్తన103:1-5 నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము. నాఅంతరంగమునందున్న సమస్తమా, ఆయన పరిశుద్ధ నామమును సన్నుతించుము. నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము; ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు. సమాధిలో నుండి నీ ప్రాణమును విమోచించుచున్నాడు కరుణాకటాక్షములను నీకు కిరీటముగా ఉంచుచున్నాడు. పక్షిరాజు వనమువలె నీ వనము క్రొత్తదగు చుండునట్లు మేలుతో నీహృదయమును తృప్తిపరచు చున్నాడు.**

స్తుతి అనేది విశ్వాసాన్ని ప్రకటించడము. మనము చెప్పబడిన అన్నీ విషయాలలో దేవునికి లోబడి విశ్వాసంతో మన ప్రాణాలు స్వస్థత పొందాలి అని అడిగి,

మన ప్రాణాలలో మరియు శరీరాలలో సంపూర్ణంగా అది బయలుపరచ బడినదని మనము విశ్వసించాలి.

- ❖ **మార్కు11:24 అందుచేత ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొంది యున్నా మని నమ్ముడి; అప్పుడు అవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను.**

మనము లోపల నుండి బయటకు స్వస్థత పొందామని తెలుసుకోవడము ఎంత సంతోషదాయకమో? మన ప్రాణాలు స్వస్థత పొందాయి కాబట్టి ఇక మీదట సాతానుకి మన పైన రోగాన్ని మరియు గాయాలు పెట్టడానికి వాడికి అధికారము గానీ, తెరవబడిన ద్వారము గానీ ఇక మీదట లేదు.

మనము ఆరోగ్యంతో నడవడం కొనసాగించాలి.

దేవుడు మన ప్రాణాలు మరియు శరీరానికి ఇచ్చిన స్వస్థతను బట్టి ఆయనను స్తుతిస్తున్నాము. ఆయన స్వరూపములో -ప్రాణము మరియు శరీరములో ఏ రీతిగా ఉండుటకు చేయబడ్డామో ఆ రీతిగా ఉండుటకు మనము తిరిగి సమకూర్చబడ్డాము.

మనము ఆరోగ్యంతో నడవడం కొనసాగించాలి. మనము ఇతరులకి స్వస్థత పరిచర్యను ధైర్యంగా చేయుట కొనసాగించాలి. అది మన నిమిత్తమై దేవుని చిత్తమై ఉంది. ఇది మన నిబంధన హక్కు. నిశ్చయముగా ఆయన మనము యెహోవా - రాఫగా స్వస్థపరచు

దేవునిగా తనను తను మనము బయలు పరచు కున్నారు.

**గమనిక:-**

ఈ అంశము కోసము లోతైన అధ్యయనం కొరకు ఎ.ఎల్. మరియు జాయ్ గల్స్ రచించిన "నూతనసృష్టి" అనే పుస్తకాన్ని చదవండి.

## మీ పునఃరాలోచనలకై కొన్ని ప్రశ్నలు

1. ప్రాణంలో ఉన్న మూడు భాగాలను వివరించండి?

2. ప్రాణానికి మరియు ఆత్మకు జరిగే యుద్ధాన్ని మీ స్వంత మాటలలో వివరించండి?

3. మీ ప్రాణానికి స్వస్థతను ఏ విధంగా పొందుకోవాలో వివరించండి?

***

# పాఠము -9

# పరిశుద్ధాత్మ దేవుడు మరియు ఆయన వరాలు

### పరిశుద్ధాత్మ దేవుడు బయలుపరచబడుట:-

Iకోరంథీయులు 12వ అధ్యాయంలో చెప్పబడిన 9 వరాలలో స్వస్థపరచువరములు అనేది ఒకటి. మనము స్వస్థత పరిచర్య చేసేటప్పుడు అనేక వారాలు కలిసి ప్రవహిస్తాయి. కాబట్టి ఇది బహువచనములో చెప్పబడినది.

ఆత్మతో నింపబడిన విశ్వాసుల ద్వారా దేవుడు స్వస్థతా పరిచర్యనుచేస్తున్నప్పుడు,స్వస్థతపరచువరములుబయలు పరచబడుతుంది.ఈవరములుమనవికావుగానీ అవసరమై నప్పుడు ఈవరములు దేవుడు ఉపయోగించు కునే పాత్రలము.

మనము పరిశుద్ధాత్మతో లోతైన వ్యక్తిగత సహవాసము లోనికి వెళ్తే ఈ వరములు అవసరాన్ని బట్టి మనలో పని చేయడం ప్రారంభిస్తాయి.

### త్రిత్వములో ఏకమై ఉన్న దేవుడు:-

దేవుడు ఉనికిలోఏకమైఉన్నప్పటికీ, ముగ్గురు విభిన్నమైన మరియు ప్రత్యేకమైన వ్యక్తులుగా బయలు పరచబడు తున్నారు. దైవత్వములో ఉన్న ప్రతీ వ్యక్తి సమానమై, దేవుడికి ఉండవల్సిన గుణలక్షణాలన్నింటినీ పంచు కుంటున్నారు. ఒక్కొక్కరువేరు వేరుగా బయలు పరచబడి

మరియు విభిన్నమైన పనులు మరియు వ్యక్తిత్వం కలిగి యున్నారు.

తండ్రి మరియు కుమారుని లాగానే పరిశుద్ధాత్మ దేవుడు కూడా లోతైన సహవాసాన్ని కోరు కుంటున్నారు. (విశ్వాసులతో)

- **IIకోరంథీయులు13:14; ప్రభువైన యేసుక్రీస్తు కృపయు దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మ సహ వాసమును మీకందరికిని తోడై యుండును గాక.**

పరిశుద్ధాత్మ దేవుని యొక్క సహవాసాన్ని, పాలు ఉపయోగించిన గ్రీకు పదము “కోయినోనియా" అంటే పాలు భాగస్థుడు మరియు పాలు పంపులు పొందు కోవడము. మనము పరిశుద్ధాత్మ దేవునితో పాలు భాగస్తుడై ఆయన సహవాసంతో పాలుపంపులు పొందు కోవాలి.

## ❖ సహాయకుడు లేదా ఆదరించువాడు:-

యోహాను సువార్తలో 4 పేరు పేరు లేఖనాలలో పరిశుద్ధాత్మ దేవుడిని సహాయకుడిగా సంబోధించారు. కింగ్ జేమ్స్ వర్షన్ లో అదరణకర్త అని వ్రాయబడినది. “పోరాక్లిటోస్” అనే మూల గ్రీకు పదము దీనికి ఉపయోగించారు. అంటే మన ప్రక్కన ఉండుటకు పిలువబడిన వారని అర్థము.

విజ్ఞాపన చేసేవాడు లేదా ఆలోచన చెప్పువాడని దీని యొక్క అర్థము.

పరిశుద్ధాత్మ దేవుడు మన ప్రక్కన ఉండి, సహాయం చేయుటకు, మనతో నడుచుటకు మరియు లోతైన సహవాసం కలిగి ముచ్చటించుటకు పిలువబడ్డారు. ఆయన మన విజ్ఞాపన కర్త, ఆదరించి మరియు ఆదుకొనువాడు.

ఆయన వెళ్ళిపోవడము వారి మంచి కొరకే అని యేసయ్య తన శిష్యులకి చెప్పి, వారిని ఆశ్చర్య పరిచారు. ఈ యొక్క మాటను బట్టి యేసయ్య శరీరముతో మన ప్రక్కన నడిచే దాని కన్నా ఎక్కువగా మనము పరిశుద్ధాత్మ యొక్క లోతైన సహవాసాన్ని ఇకను మెచ్చుకుని అభినందించి గొప్ప సంపదగా భావించాలి.

- **యోహాను16:7 అయితే నేను మీతో సత్యము చెప్పు చున్నాను, నేను వెళ్లిపోవుటవలన మీకు ప్రయోజన కరము; నేను వెళ్లనియెడల ఆదరణకర్త మీయొద్దకు రాడు; నేను వెళ్ళినయెడల ఆయనను మీయొద్దక**

- **యోహాను14:15; మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు. యోహాను14:26 ఆదరణ కర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును. మరియు**

- **యోహాను15:26 తండ్రియొద్దనుండి మీ యొద్దకు నేను పంపబోవు ఆదరణకర్త, అనగా తండ్రి యొద్ద నుండి బయలుదేరు సత్యస్వరూపియైన ఆత్మ వచ్చి నప్పుడు ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును;**

బట్టి పరిశుద్ధాత్మ దేవుడు యెశయ్యను గూర్చి సాక్ష్యామిచ్చి నిత్యము మనతో ఉండి అన్ని విషయాలను జ్ఞాపకములోనికి తీసుకుని వస్తాడని యేసయ్య చెప్పారు.

❖ **ఆయనను తెలుసుకోవడం:-**

మనము ప్రార్ధనలో మరియు ఆరాధనలో తండ్రియైన దేవునితో మరియు కుమారుడైన దేవునితో ఉన్న లోతైన సంబంధాన్ని బట్టి ఆనందించినప్పటికీ నిత్యము మన ప్రక్కన ఉండి (మనలో) మనకు సహాయకుడిగా ఆదరణ కర్తగా, ఆలోచన కర్తగా, బోధకుడిగా మరియు నడిపించువాడుగా ఉన్న పరిశుద్ధాత్మ దేవుని బట్టి నిత్యము సంతోషించాలి. పరిశుద్ధాత్మ దేవుని శక్తి విస్ఫోటనం చెందేది అద్భుతమైనది మరియు వర్ణించలేనిది, అయిననూ ఆయన ఎంతో ప్రేమ గల శ్రద్ద తీసుకునే మృదువైన వ్యక్తి మన అవిధేయత మరియు పాపమును బట్టి ఆయన దుఃఖిస్తాడు.

❖ **మనలో నివసిస్తాడు:-**

యేసయ్య ఈ భూమి పైన మనుష్యునిగా పనిచేశారు. కాబట్టి ఆయన ఒక సమయంలో ఒక స్థలంలోనే పనిచేశారు. నేడు పరిశుద్ధాత్మ దేవుడు మరియు యేసయ్య నిరంతరము మనలో జీవించుట ఎంత గొప్ప విషయము.

- **యోహాను14:16-17 నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండు టకై ఆయన వేరొక ఆదరణ కర్తను, అనగా సత్య స్వరూపి యగు ఆత్మను మీకను గ్రహించును. లోకము ఆయనను చూడదు,**

**ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొంద నేరదు; మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతో కూడ నివసించును, మీలో ఉండును.**

❖ **బోధిస్తారు:-**

పరిశుద్ధాత్మ దేవుడు మన బోధకుడు

❖ **Iకొరింథీయులు2:13 మనుష్యజ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించు చున్నాము.**

అవసరమైనప్పుడు జ్ఞానయుక్తంగా ఆ పరిస్థితిని బట్టి ఏమి మాట్లాడాలో అనే విషయాన్ని పరిశుద్ధాత్మ దేవుడు బోధిస్తాడు.

❖ **లూకా12:11-12 వారు సమాజమందిరముల పెద్దల యొద్దకును అధిపతుల యొద్దకును అధికారుల యొద్దకును మిమ్మును తీసికొనిపోవునప్పుడు మీరు ఏలాగు ఏమి ఉత్తరమిచ్చెదమా, యేమి మాట లాడుదుమా అని చింతింపకుడి, మీరేమి చెప్ప వలసి నదియు పరిశుద్ధాత్మ ఆగడియలోనే మీకు నేర్పుననెను.**

❖ **శక్తినిస్తారు:-**

నేడు మనము ఉపయోగించే శక్తి పరిశుద్ధాత్మ దేవునిదే.

❖ **అపోస్తులు1:8 అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు**

**యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంత ముల వరకును**

❖ **ధైర్యాన్ని యిస్తారు:-**

పరిశుద్ధాత్మ దేవుడు మనకు ధైర్యాన్ని యిస్తారు.

❖ **అపోస్తులు4:31 వారు ప్రార్థనచే యగానే వారు కూడియున్న చోటు కంపించెను; అప్పుడు వారందరు పరిశుద్ధాత్మతో నిండినవారై దేవుని వాక్యమును ధైర్యముగా బోధించిరి.**

❖ **నడిపింపును యిస్తారు:-**

పరిశుద్ధాత్మ దేవుడు నడిపింపును యిస్తారు.

❖ **లూకా2:26 అతడు ప్రభువుయొక్క క్రీస్తును చూడక మునుపు మరణము పొందడని అతనికి పరిశుద్ధాత్మ చేత బయలుపరచబడి యుండెను; ఆత్మవశుడై అతడు దేవాలయము లోనికి వచ్చెను.**

❖ **లూకా4-1 యేసు పరిశుద్ధాత్మ పూర్ణుడై యొర్దాను నది నుండి తిరిగి వచ్చి, నలువది దినములు ఆత్మచేత అరణ్యములో నడిపింపబడి;**

❖ **అపోస్తులు13:4 కాబట్టి వీరు పరిశుద్ధాత్మచేత పంప బడినవారై సెలూకయకు వచ్చి అక్కడనుండి ఓడయెక్కి కుప్రకు వెళ్లిరి.**

❖ **అపోస్తులు16-6 ఆసియలో వాక్యము చెప్పకూడదని పరిశుద్ధాత్మ వారి నాటంకపరచినందున, వారు ఫ్రుగియ గలతీయ ప్రదేశముల ద్వారా వెళ్లిరి. ముసియ దగ్గరకు**

వచ్చి బితూనియకు వెళ్లుటకు ప్రయత్నము చేసిరి గాని;

❖ **ప్రేమను యిస్తారు:-**

పరిశుద్ధాత్మ దేవుడు, తండ్రియైన దేవుని ప్రేమను మనం అనుభవించేలా చేస్తారు.

❖ **రోమా5:5 ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గు పరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారాదేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది.**

❖ **నీతి, సమాధానం, ఆత్మలో ఆనందము:-**

పరిశుద్ధాత్మ దేవుని ద్వారా మనకు నీతి, సమాధానం. ఆత్మలో ఆనందము ఉంటుంది.

❖ **రోమా14:17 దేవుని రాజ్యము భోజనమును పానమును కాదు గాని, నీతియు సమాధానమును పరిశుద్ధాత్మ యందలి ఆనందమునైయున్నది.**

❖ **విమోచన గురించి నిశ్చయత:-**

పరిశుద్ధ దేవుడు మన విమోచనకు మరియు సన్యాసానికి కూడా నిశ్చయ తన యిస్తారు.

➢ **ఎఫెసీయులు1:13-14; మీరును సత్యవాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి; దేవుని మహిమకు కీర్తి కలుగుటకై ఆయన సంపాదించుకొనిన ప్రజలకు విమోచనము కలుగు**

నిమిత్తము ఈఆత్మ మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు.

- **ఎఫెసీయులు4:30 దేవుని పరిశుద్ధాత్మను దుఃఖ పరచకుడి; విమోచన దినము వరకు ఆయనయందు మీరు ముద్రింపబడి యున్నారు.**

**❖ వరాలను పంచిపెడతారు:-**

పరిశుద్ధాత్మ దేవునితో తొమ్మిది విభిన్నమైన ఆత్మీయ వరాలు ఉన్నాయి. వీటిలో అనేక వరాలు స్వస్థపరచుట కోసం పనిచేస్తాయి. మన పరిచర్యతో ప్రభావితముగా ఉండుటకు ఈ వరాలను విధముగా ఉపయోగిస్తారో అనే విషయాన్ని నేర్చుకోవాలి.

- **Iకోరింథీయులు12:7-10 అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతి వానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది. ఏలాగనగా, ఒకనికి ఆత్మ మూలముగా బుద్ధివాక్యమును, మరియొకనికి ఆ ఆత్మననుసరించిన జ్ఞానవాక్యమును; మరియొకనికి ఆ ఆత్మ వలననే విశ్వాసమును, మరియొకనికి ఆ ఒక్క ఆత్మవలననే స్వస్థపరచువరములను; మరి యొకనికి అద్భుతకార్యములను చేయు శక్తియు, మరియొకనికి ప్రవచన వరమును, మరియొకనికి ఆత్మల వివేచనయు, మరియొకనికి నానావిధ భాషలును, మరి యొకనికి భాషల అర్థము చెప్పు శక్తియు అనుగ్రహింపబడి యున్నవి.**

❖ పరిశుద్ధాత్మ దేవుని సన్నిధి:-

మనలో ఉందని చెప్పడానికి వరాల యొక్క ఉపయోగము ఒక సూచనగా ఉంది. అవి ఎప్పుడు గర్వముతో కూడిన పేరు ప్రఖ్యాతలను సంపాదించుకోవడానికి ఉపయోగించుకో కూడదు. గాయపరచబడిన లోకానికి దేవుని ప్రేమను కనపరచడానికి ఈ వరాలను వాడాలి తప్ప, అభిమాన సంఘాలను కట్టుకోవడానికి కాదు.

మిగిలిన పాఠములో మనం పరిశుద్ధాత్మ దేవుని యొక్క ఆరు వరాలను గురించి మరియు అవి స్వస్థత వరముతో కలిసి అవి ఏలాగున పనిచేస్తాయో అనే విషయాన్ని చూద్దాము.

## ఆత్మలవివేచన వరం:-

❖ నిర్వచనము:-

ఆత్మలా వివేచన వరము ద్వారా అసాధారణమైన ఆత్మ ప్రపంచములోనికి మనం చూడవచ్చు. ఒక వ్యక్తి వెనకాల పనిలేక స్థితి వెనకాల పనిచేయుచున్న ఆత్మ లేదా ఆత్మల గురించి ఈ వరము తెలియచేస్తుంది. మన ఆత్మలో అసాధారణమైన ప్రత్యక్షత ద్వారా ఆత్మ యొక్క మూలము, స్వాభావము మరియు పని తీరును తెలుసుకోవచ్చు. ఆత్మల వివేచన వరం ద్వారా మూడు వర్గాలుగా పనిచేయు ఆత్మలను గురించి తెలుసుకొనవచ్చు.

❖ దేవుని ఆత్మ మరియు దేవదూతలు

- మానవ ఆత్మ
- సాతాను మరియు దురాత్మలు

**❖ బలహీనపరచు ఆత్మ:-**

కొన్నిసార్లు మనుష్యులకు కలిగే రోగాలకు వ్యాధులకు బలహీనపరచు దురాత్మలు, కారణముగా ఉంటాయి. ఉదాహరణకు: క్యాన్సర్, కీళ్లవాతం, హృదయములో చేదు (ఆందోళన) యివి అన్నీ దురాత్మలే. ఆత్మల వివేచన వరము ద్వారా పరిశుద్ధాత్మ దేవుడు సమస్య యొక్క మూలము వైపుకు తన వేలును చూపించి, ఆ వ్యక్తి యొక్క స్వస్థతకు విడుదలకు తోడవుతారు.

- **లూకా11:20 అయితే నేను దేవుని వ్రేలితో దయ్యములనువెళ్లగొట్టుచున్నయెడలనిశ్చయముగా దేవుని రాజ్యము మీ యొద్దకు వచ్చి యున్నది.**

**❖ ఈ వరం పనిచేయలేరు:-**

ఒక వ్యక్తి పరిశుద్ధాత్మ ద్వారా నడిపించబడేటప్పుడు ఒక ఆలోచన లేదా ప్రేరేపణ ద్వారా, ఆత్మలా వివేచన వరం పనిచేసి సమస్యలకు కారణమైన దూరాత్మల యొక్క పేరును బయలుపరుస్తుంది.

- **మత్తయి9:32-33 యేసును ఆయన శిష్యులును వెళ్లుచుండగాకొందరు, దయ్యము పట్టినయొక మూగ వాని ఆయన యొద్దకు తీసికొని వచ్చిరి. దయ్యము వెళ్లగొట్టబడిన తరువాత ఆ మూగవాడు మాటలాడగా జనసమూహములు ఆశ్చర్యపడి ఇశ్రాయేలులో ఈలాగు ఎన్నడును కనబడలేదని చెప్పు కొనిరి.**

ఆత్మీయ మండలములో పనిచేయుచూ మరియు ఆత్మీయ యుద్ధాన్ని ప్రభావితం చేయాలని అంటే, మన మట్టుకు మనం ఆత్మల వివేచన వరాన్ని ఉపయోగించడానికి అప్పగించుకోవాలి. ఈ వరం ద్వారా పరిశుద్ధాత్మ దేవుడు మనలను బలపరచి నడిపిస్తూ ఉంటారు.

## జ్ఞాన వాక్కు:-

❖ **నిర్వచనము:-**

ఒక వ్యక్తిని గూర్చి గానీ లేదా పరిస్థితిని గూర్చి గానీ గతము లేదా ప్రస్తుతము గూర్చి, ప్రకృతి సంబంధమైన మనస్సుతో కాక అసాధారణమైన ప్రత్యక్షత ద్వారా పరిశుద్ధాత్మ దేవుడు తెలియజేసే కొన్నిఈ విషయాలు. ప్రకృతి సంబంధంగా బయలుపరచని విషయాలను దేవుడు తన ఆత్మ ద్వారా బయలుపరుస్తారు.

❖ **యేసయ్య మరియు సమరయ స్త్రీ:-**

ఈ యొక్క సంఘటనలో యేసయ్యకు జ్ఞానవాక్కు ద్వారా ఆ స్త్రీకి ఏడుగురు భర్తలని మరియు ఇప్పుడు ఉంటున్న వాడు వివాహం వల్ల వచ్చిన వాడు కాదని తెలుసు.

❖ **యోహాను4:18 నీకు అయిదుగురు పెనిమిట్లుండిరి, ఇప్పుడు ఉన్న వాడు నీ పెనిమిటి కాడు; సత్యమే చెప్పితివనెను.**

ఈస్త్రీని గూర్చిన జ్ఞానము యేసయ్యకు దైవకుమారుడు అని తెలియపరచబడలేదు. గానీ, మానవ కుమారుడుగా జ్ఞాన

వాక్కు వరములో పనిచేశారు. కాబట్టి ఇది తెలియ పరచబడినది.

### ❖ స్వస్థత కొరకు జ్ఞానవాక్కు:-

సాధారణంగా స్వస్థత పరిచర్యలో దేవుడు ఒక స్పష్టమైన రోగం కొరకు జ్ఞానవాక్కు ద్వారా తెలియజేస్తారు. ఇది కొన్ని సార్లు ఇది ఒక వ్యక్తి కొరకు మరికొన్నిసార్లు ఇది జన సమూహంకై ఉంటుంది. ఇది ఆ వ్యాధి యొక్క పేరుతో లేదా నొప్పి వస్తున్న భాగము లేదా అవయవమును తెలియజేసి దేవుడు స్వస్థత పరిచర్యను చేస్తారు.

### ❖ ఎలా వస్తుంది?

స్వస్థత పరిచర్య చేయునప్పుడు జ్ఞానవాక్కు వివిధమైన రూపంలో పనిచేస్తుంది.

- శరీరంలో ఒక భాగంలో నొప్పి గానీ, తిమ్మిరి గానీ, లేదా అస్వస్థతను అనుభవిస్తాము.
- కొన్నిసార్లు కొద్దిపాటి నొప్పిగా దానిని అను భవిస్తాము. జ్ఞాన వాక్కు అనేది నొప్పిని, బాధను లేదా రోగాన్ని తెలియజేస్తూ వచ్చే వాక్కు లేదా ఆలోచన.
- రోగం యొక్క పేరు
- రోగం వల్ల శరీరంలో బాధించబడిన భాగము లేదా అవయవము.

జ్ఞానవాక్కు ఉపయోగించడంలో స్వస్థత పొందవలసిన భాగము కొన్నిసార్లు దర్శన రూపంలో వస్తుంది.

## రోగంతో ఉన్న వ్యక్తిని బయలుపరచడం:-

కొన్నిసార్లు స్వస్థత పరిచర్యలో దేవుడు ఆ వ్యక్తి ఉన్న స్థలము గానీ లేదా ఆ వ్యక్తినే సూటిగా బయలుపరుస్తారు. కొన్నిసార్లు ఇది అయస్కాంతపు ఆకర్షణ వలె గదిలో ఆ వ్యక్తి ఉన్న వైపు లేదా ఆ వ్యక్తి ఉన్న వరుస క్రమం వైపు లేదా సూటిగా ఆ వ్యక్తినే బయలు పరుస్తుంది.

కొన్నిసార్లు ఇది ఒక వెలుగుగా లేదా మెరుపుగా ఆ వ్యక్తి వైపు మీ ఆకర్షణను లాగే విధంగా ఇది ఉంటుంది. కొన్నిసార్లు దేవుడు ఆ వ్యక్తి యొక్క పేరు లేదా వ్యక్తిని గూర్చిన వివరాలను తెలియజేసి ఆ స్వస్థత వారికొరకే అని పరిశుద్ధాత్మ దేవుడు నిశ్చయత ఇస్తారు.

## విశ్వాసము విడుదల అవుతుంది:-

జ్ఞానవాక్కు ద్వారా పరిశుద్ధాత్మ దేవుడు ఒక స్వస్థతను తెలియ జేస్తే ఆ వ్యక్తి అది తన కొరకే అని గుర్తించి, అతనిలో విశ్వాసం వెంటనే విడుదల అవుతుంది మరియు అతడు స్వస్థత పొందుతాడు.

## తెలిసి ఉన్న ఆత్మలు బట్టి హెచ్చరిక (జాగ్రత్త):-

జ్ఞాన వాక్యంతో పనిచేయుచున్న వ్యక్తి తెలిసిన ఆత్మల యొక్క మాటలను వినక జ్ఞానవాక్కు చెప్తున్న దానినే పొందుకోవాలి. తెలిసిన ఆత్మలు ఉన్నాయో లేవో అనేది సులువుగా తెలుసుకోవడానికి ఎవరు మహిమ పరచ బడుతున్నారో అనే విషయాన్ని చూడండి.

- పరిచర్య చేయుచున్న వ్యక్తి తనను గూర్చి లేదా తన సామర్థ్యం గూర్చి ప్రజల యొక్క దృష్టిని ఆకట్టు కుంటున్నాడా?
- ఆ వ్కి ప్రేక్షకుడై కార్యక్రమాన్ని అంతటినీ ఆనందిస్తున్నాడా?
- జ్ఞానవాక్కును ఉపయోగించడం ద్వారా పరిచర్య చేయుచున్న వ్యక్తి లేదా అక్కడున్న ప్రజలందరూ దేవుని యందలి లోతైన విశ్వాసములోనికి వెళ్తున్నారా?

పరిశుద్ధాత్మ దేవుడు దేవునికి తప్ప మరి ఏ వ్యక్తికీ మహిమను చేకూర్చాడు.

## బయటకి అడుగు వేయడానికి సిద్ధంగా ఉండండి:-

జ్ఞానవాక్కులో పరిచర్య చేయుచున్న ఒక వ్యక్తి జ్ఞానవాక్కు ద్వారా ఒక విషయాన్ని తెలుసుకుంటే అతడు విశ్వాసముతో అడుగు ముందుకేసి మాట్లాడడానికి సిద్ధంగా ఉండాలి.

- మనది తప్పయితే బుద్ధిహీనులుగా ఉండడానికి సిద్ధపడాలి.
- అపజయమనే భయముతో వెనక్కి లాగబడకూడదు. పరిశుద్ధాత్మ దేవునికి సున్నితత్వము కలిగి ఉండాలి.
- మనము దేవునికి లోబడి, విశ్వాసంతో అడుగు ముందుకేసి జరిగే స్వస్థత ద్వారా దేవుని నామాన్ని మహిమపరచాలి.

## బుద్ధివాక్కు:-

❖ **నిర్వచనము:-**

దేవుడు విశ్వాసికి ఇచ్చే అసాధారణమైన ప్రత్యక్షతయే బుద్ధి వాక్కు. ప్రకృతి సంబంధమైన లేదా అసాధారణమైన జ్ఞానంను ఆధారం చేసుకుని దేవుడిచ్చే బుద్ధివాక్కుతో ముందుకి వెళ్ళాలి. ఇది దేవుని యొక్క ప్రణాళికను మరియు ఉద్దేశ్యాన్ని తెలియజేస్తుంది.

- మన జీవితము మరియు పరిచర్యను గురించి,
- వెంటనే లేదా భవిష్యత్తులో చేసే విషయము గురించి,
- ఒక ప్రత్యేకమైన అవసరత కొరకు ఏ విధంగా పనిచేయాలో అని తెలియజేస్తుంది.

బుద్ధివాక్కు అనేది అంతరంగ స్వరము ద్వారా, మెలకువగా ఉండేటప్పుడు కలిగే దర్శనము ద్వారా పడుకున్నప్పుడు వచ్చే కళ ద్వారా లేదా సమాచార వరములను ఉపయోగించుట ద్వారా ఇది తెలియజేయబడుతుంది.

## స్వస్థపరచు విషయంలో:-

బుద్ధివాక్కు ఎక్కువగా జ్ఞానవాక్కుతో మరియు ఆత్మల వివేచన వరంతో కలిసికట్టుగా పనిచేస్తుంది. ఒక ప్రత్యేకమైన అవసరత కొరకు ఏ విధంగా పరిచర్య చేయాలనేది ప్రత్యక్షత ద్వారా తెలుస్తుంది.

బుద్ధివాక్కు అనేది హెచ్చరించుటకు, కాపుదలకు మరియు జ్ఞానవాక్కు; ఆత్మల వివేచన వరము ద్వారా తెలిసిన జ్ఞానాన్ని ఏ విధంగా ఉపయోగించాలి అనే విషయాన్ని తెలియజేస్తుంది. ఒక ప్రత్యేకమైన రీతిగా పనిచేయడానికి ఇది ఉపయోగపడుతుంది.

జ్ఞానవాక్కు అనేది ఈ పనులు చేయవని మనకు చెబుతూ ఉంది.

- ❖ వ్యక్తి మీద చేతులు ఉంచమని
- ❖ వాక్కును పలుకమని
- ❖ సృజనాత్మక అద్భుతాన్ని చేయమని
- ❖ దురాత్మని వెళ్లగొట్టమని

స్వస్థపరచు వరములతో అద్భుతమైన రీతిగా పరిచర్య చేయడానికి బుద్ధివాక్కు బుద్ధినిస్తుంది. పరిచారకుడు ధైర్యంగా పరిచర్య చేయడానికి విశ్వాసాన్ని కలిగిస్తుంది.

## విశ్వాసపు వరము:-

### ❖ నిర్వచనము:-

ఒక ప్రత్యేకమైన సమయానికి లేదా కార్యానికి విశ్వస వరమనేది అసాధారణమైన విశ్వాసాన్ని ఇస్తుంది. ఆ ప్రత్యేకమైన సమయంలో నీవున్న స్థితిగతుల్లో ఒక కార్యాన్ని పూర్తిచేయడానికి దేవుడు నీకు అసాధారణమైన శక్తిని ఇస్తాడు.

### ❖ అసాధారణము:-

పరిచారకుడి యొక్క ప్రమేయము/ప్రయాస లేకుండా విశ్వాస వరము అసాధారణమైన రీతిలో వస్తుంది.

- ➢ ఇది ప్రతీ విశ్వాసికీ ఇవ్వబడిన విశ్వస కొలపరిమాణం కాదు.
- ➢ దేవుని వాక్యాన్ని చదవడం ద్వారా కలిగే విశ్వాసము కాదు.

- ఒక నిర్దిష్టమైన అద్భుతం కోసం ఆ ప్రత్యేకమైన సమయము కోసము పరిశుద్ధాత్మ దేవుడు అసాధారణమైన రీతిలో ఈ వరాన్ని ఇస్తాడు.

❖ **అద్భుతాలతో:-**

సృజనాత్మక అద్భుతాలు జరగడానికి అసాధారణమైన విశ్వాసము ఇవ్వబడుతుంది. పరిచర్య చేయుచున్న వ్యక్తి లేని అవయవము సృజించబడినట్లుగా తన ఆత్మలో చూస్తాడు. ఇది అసాధారణమైన బుద్ధివాక్కును ఉపయోగించుట ద్వారా ఇది జరుగుతుంది.

**ఉదాహరణ:-**

పేతురు కుంటివానికి పరిచర్య చేసినప్పుడు ఈ అసాధారణమైన వరాన్ని ఉపయోగించాడు.

❖ **అపోస్తలు3:5 వాడు వారియొద్ద ఏమైన దొరుకునని కనిపెట్టుచు వారి యందు లక్ష్యముంచెను.**

## <u>అద్భుత కార్యములు చేయు శక్తి:-</u>

❖ **నిర్వచనము:-**

మామూలుగా ఉన్న ప్రకృతి సంబంధమైన విషయంలో అసాధారణముగా కలుగజేసుకోవడమే అద్భుత కార్యములు చేయు శక్తి. ప్రకృతి నియమాలు కూడా సంధించబడి, తీసి వేయబడి లేదా నియంత్రించబడి దేవుని యొక్క అసాధారణ రీతిలో వెళ్ళడి అవుతుంది.

భౌతిక శరీరానికి అసాధారణమైన రీతిలో లేని అవయవాన్ని కలుగజేయడానికిఇదిస్వస్థపరచువరములుగాఉపయోగించ బడుతుంది.

❖ **సృజనాత్మక అద్భుతాలు:-**

అనేకసార్లు యాక్సిడెంట్ల వల్ల, సర్జరీల వల్ల, పుట్టుకతో ఉన్న లోపాల వల్ల మరియు క్షీణింపజేసే రోగాల వల్ల వ్యక్తుల్లోని అవయవాలు పోతాయి. కొన్నిసార్లు దేవుని సృజనాత్మకమైన అద్భుతము జరుగు తుంది అనే స్థాయికి మన విశ్వాసము పెరిగి ఉండదు. మనకు కావల్సిన విశ్వాసము సంపూర్ణంగా దేవుని యొక్క వాక్యజ్ఞానము పైన ఆధారపడి ఉంటుంది.

❖ **వాక్యములో బయలుపరచబడినది:-**

సృజనాత్మక అద్భుతాల కొరకు బయలుపరచబడిన దేవుని వాక్యాన్ని చదివి ధ్యానించాలి. దేవునితో సమస్తము సాధ్యమే అన్న విషయాన్ని మనము తెలుసుకోవాలి.

- **మత్తయి19:26 యేసు వారిని చూచి ఇది మనుష్యులకు అసాధ్యమే గాని దేవునికి సమస్తమును సాధ్యమని చెప్పెను.**

యేసయ్య ఒక సృజనాత్మక అద్భుతాన్ని చేశారు.

- **మార్కు3:3ఆయననీవు లేచిన మధ్యను నిలువుమని ఊచ చెయ్యి గలవానితో చెప్పి;**
- **మార్కు3:5 ఆయన వారి హృదయ కాఠిన్యమునకు దుఃఖపడి, కోపముతో వారిని కలయచూచినీ చెయ్యి**

**చాపుమని ఆ మనుష్యునితో చెప్పెను; వాడు తన చెయ్యి చాపగా అది బాగుపడెను.**

యేసయ్య చేసిన అదే కార్యాలు మరియు అంతకన్నా గొప్ప కార్యాలు మనము చేస్తామని ఆయన వాగ్ధానము చేశారు.

- **మార్కు9:23 అందుకు యేసు (నమ్ముట) నీ వలన నైతే, నమ్ము వానికి సమస్తమును సాధ్యమే యని అతనితో చెప్పెను.**

## బుద్ధివాక్కు- విశ్వాసపు వరము:-

అకస్మాత్తుగా బుద్ధివాక్కు అనేది మన ఆత్మలో ఒక దృశ్యంగా కనబడుతుంది. మన మట్టుకు మనము ఆ రోగికి సృజనాత్మక అద్భుతము చేయుచున్నట్లుగా చూస్తాము. ఆత్మలో అద్భుతము, భౌతిక మండలములో జరుగక మునుపే అది జరిగినట్లుగా ఆత్మ మండలంలో మనము చూస్తాము.

ఇక మీదట పోరాటానికి తావు లేదు. విశ్వాస వరము మన ఆత్మలోనికి వచ్చింది. మన విశ్వాసము గొప్ప ధైర్యముతో అద్భుతము జరుగబోతోందని తెలుసు.

## అద్భుత కార్యములు చేయు శక్తి:-

ఆత్మలో మనము చేయుచున్నట్లుగా చూసిన కార్యాన్ని చేయడము వెంటనే ప్రారంభిస్తాము. ఇదే అద్భుత కార్యములు చేయు శక్తి.

క్రొత్త కండరము, ఎముక లేదా అవయవము ఏర్పడాలని ధైర్యంగా పలకండి. సృజనాత్మక అద్భుతము బయలు పరచ బడేంత వరకు మనము జరుగుతందనే విశ్వాసపు ఎదురు చూపుతో ఎదురు చూడాలి.

యేసయ్య మనతో కలిసి పనిచేస్తారు. యేసయ్య ఆది సంఘపు విశ్వాసులతో పనిచేసినట్లుగానే మనతో కలిసి పని చేస్తున్నారని మనకి తెలుసు.

- **మార్కు16:20 వారు బయలుదేరి వాక్యమంతట ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడైయుండి, వెను వెంట జరుగుచువచ్చిన రెండు సూచక క్రియల వలన వాక్యమును స్థిరపరచుచుండెను. ఆమేన్!**

## అద్భుత కార్యములు చేయు శక్తి:-

- **నిర్వచనము:-**

స్వస్థత కావాలనుకునే వ్యక్తికి అసాధారణమైన రీతిలో దేవుడు అనుగ్రహించు స్వస్థత. వివిధమైన వరాలు కలిసి కట్టుగా పనిచేసి స్వస్థపరచు వరములుగా పని చేస్తుంది. స్వస్థత పొందిన వ్యక్తి స్వస్థ పరచు వరములను కూడా పొందుకునియున్నాడు.

- **అసాధారణము:-**

అసాధారణమైన స్వస్థపరచు వరములనేవి వైద్య శాస్త్రము వంటిది కాదు. లూకా తాను రచించిన లూకా మరియు అపోస్తలుల కార్యముల గ్రంథముల్లో మంచి ఉదాహరణను

ఇచ్చారు. పౌలు కొలస్సీయులకు రాస్తూ లూకా ఒక వైద్యుడు అని చెప్పాడు.

మెలితే దీవిలో పౌలు గారితో పాటు లూకా ఉన్నప్పటికీ కూడా లూకా వద్దకు రోగులు రాలేదు. పోప్లి యొక్క తండ్రిని పౌలు స్వస్థపరచిన తర్వాత ప్రజలు తెచ్చిన రోగులని కూడా స్వస్థపరిచాడు.

- **అపోస్తలుల కార్యములు 28:8 & 9 అప్పుడు పోప్లి యొక్క తండ్రి జ్వరముచేతను రక్తభేదిచేతను బాధ పడుచు పండుకొనియుండెను. పౌలు అతని యొద్దకు వెళ్లి ప్రార్థనచేసి, అతనిమీద చేతులుంచి స్వస్థ పరచెను. ఇది చూచి ఆ ద్వీపములో ఉన్న కడమ రోగులు కూడ వచ్చి స్వస్థత పొందిరి.**

**గమనిక:-**

ఎవ్వరికీ డాక్టరు దగ్గరికి వెళ్ళవద్దు లేదా మందులు ఆపేయమని చెప్పొద్దు. మన స్వస్థతను పొందుకునేంత విశ్వాసము వచ్చేంత వరకు వైద్యులు మనలను బ్రతికిస్తూ ఉన్నారు. కానీ, వైద్య శాస్త్రాన్ని మరియు స్వస్థపరిచే వరాలను కలిపేయవద్దు.

ఒక వ్యక్తి పరిపూర్ణ స్వస్థత పొందిన తరువాత ఈయక్ మందులు వేసుకునే అవసరము లేదు. వైద్యులు మందులు రాస్తారు. కాబట్టి వాళ్ళే మందులు ఆపివేయమని చెప్పనివ్వండి.

## విశ్వాస వరముల యొక్క ఉద్దేశ్యం:-

విశ్వసవరములకు మూడు ముఖ్యమైన ఉద్దేశ్యాలు ఉన్నాయి.

- ❖ రోగులను విడిపించడానికి, మానవ శరీరంలో ఉన్న దయ్యపు కార్యాలు నాశనం చేయడానికి,
- ❖ రక్షణ వర్తమానాన్ని అద్భుతాలు మరియు సూచక క్రియలతో ఋజువుపరచడానికి,

మనము పరిశుద్ధాత్మతో, లోతైన వ్యక్తిగత సహవాసం కలిగి ఉన్నప్పుడూ ప్రవహించి, ఉపయోగిస్తాము.

జ్ఞానవాక్కు ద్వారా దేవుడు ఒక వ్యక్తిని లేదా రోగాన్ని స్వస్థపరచాలని అనుకుంటున్నాడని అసాధారణమైన జ్ఞానాన్ని పొందుకుంటాము. ఆత్మల వివేచన వరము ద్వారా రోగానికి మూలకారణమైన దురాత్మను వెళ్లగొడతాము.

బుద్ధివాక్కు ద్వారా ఆ వ్యక్తి ప్రభావముతో ఏ విధంగా పరిచర్య చేయాలనే విషయాన్ని పొందుకుంటాము. మనము ఆ కార్యాన్ని చేస్తున్నట్లుగా, అద్భుతం జరుగునట్లుగా చూస్తాము. ఇది మన విశ్వాసపు వరాన్ని విడుదల చేసి తద్వారా మనము ధైర్యంగా అద్భుత కార్యములు చేయు వరమును ఉపయోగిస్తాము.

మనము పరిశుద్ధాత్మ వరములన్నింటినీ ఉపయోగిస్తూ విశ్వాసముతో మన జీవితములో పనిచేస్తాయని ఎదురు చూస్తే అన్యాభాషల్లో ఇచ్చు వర్తమానము లేదా మిగిలిన

పరిశుద్ధాత్మ వరముల వలె అద్భుత కార్యములు చేయు వరములలో కూడా చాలా సులువుగా ప్రవహిస్తాము.

**గమనిక:-**

పరిశుద్ధాత్మ వరముల కోసం లోతైన అధ్యయనం చేయుటకు ఎ.ఎల్. మరియు జాయ్ గిల్స్ రచించిన **"పరిశుద్ధాత్మ వరములతో సాధారణమైన జీవితం"** అనే పుస్తకం చదవండి.

## మీ పునఃరాలోచనకై కొన్ని ప్రశ్నలు:

1. పరిశుద్ధాత్మ అంటే ఎవరు? మరియు మన జీవితంలో ఆయన చేయు కార్యము ఏమిటి?

2. రోగుల కోసము ప్రార్థన చేయునప్పుడు ఆత్మల వివేచన వరము ఎ విధంగా తోడ్పడుతుంది?

3. స్వస్థత మరియు సృజనాత్మక అద్భుతాల కొరకు పరిచర్య చేయునప్పుడు, విశ్వాస వరము మరియు బుద్ధివాక్కు ఏ విధంగా పనిచేస్తుంది?

***

# పాఠము-10

# స్వస్థతను పొందుకోవడం మరియు కాపాడుకోవడం

ఈ పాఠములో స్వస్థతకు కలిగే ఆటంకాలు మరియు స్వస్థతను ఏ విధంగా కాపాడుకోవాలి? అనే విషయాన్ని చూద్దాము. అనేక సార్లు మనం స్వస్థత పొందకుండా ఆటంకపరచిన విషయాలని మరల అనుమతీస్తే మనం పొందుకున్న స్వస్థతను కోల్పోతాము. ఈ పాఠములో మొదటి భాగమంతా చదివిన సత్యాలను మరల జ్ఞాపకం ఉంచుకుంటూ, వాటిని మన జీవితాలలో అమలు చేస్తాము.

**స్వస్థతకు గల ఆటంకాలు:-**

ఒక వ్యక్తి తన స్వస్థతను పొందుకోకపోవడానికి (బయలు పరచబడకపోవడానికి) కొన్ని కారణాలు ఉంటాయి. ఆ వ్యక్తి ప్రార్థనలో తన సమయాన్ని గడుపుతూ దేవుని కారణం అడగాలి. ఈ స్వీయ పరీక్షలో తమ మట్టుకు తాము నేరారోపనకు వెళ్ళకుండా చూసుకోవాలి. దేవుడు నేరారోపణ చేయడు.

ఆయన మనలను తన కుమారుని యొక్క స్వరూపం లోనికి తననీతి ద్వారా రూపాంతర పరుస్తుండగా మనలను బుద్ధి చెప్పి సరిచేస్తాడు.

దేవుడు నిన్ను ఇప్పుడు స్వస్థపరుస్తాడని నమ్మితే, ప్రార్థన ఆపివేసి నీస్వస్థత ఎందుకని బయలు పరచుబడడం లేదు అనే విషయాన్ని పరిశుద్ధాత్మ దేవుని అడిగి తెలుసుకోండి. ఈ పాఠ్య పుస్తకాన్ని మీరు చదువుతూ

ఉండగా, పరిశుద్ధాత్మ దేవుడు బయలు పరచిన విషయాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే చేయండి.

## <u>మన మట్టుకు మనము ప్రశ్నించుకోవాల్సిన ప్రశ్నలు:-</u>

- క్షమించలేని పాపము
- దేవునికి, నీకు మధ్య క్షమించలేని పాపము అడ్డుగోడగా ఉంటుందా?
- పాపము, ప్రాణములో కలిగిన గాయాలు నీ శరీరంలోనికి బలహీనపరచు ఆత్మలను తిరిగి తీసుకురావడానికి ద్వారమును తెరుస్తుంది. నీ స్వస్థతను పొందుకోవడానికి తెలిసిన పాపాలను దేవుని యొద్ద అడిగి ఆయన ఇచ్చే క్షమాపణను పొందుకో.

- **యాకోబు5:15 &16 విశ్వాససహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును, ప్రభువు అతని లేపును; అతడు పాపములు చేసిన వాడైతే పాప క్షమాపణ నొందును. మీ పాపములను ఒకనితో నొకడు ఒప్పుకొనుడి; మీరు స్వస్థతపొందునట్లు ఒకని కొరకు ఒకడు ప్రార్థనచేయుడి. నీతిమంతుని విజ్ఞాపన మనః పూర్వకమైనదై బహు బలము గలదై యుండును.**

క్షమించలేని పాపము రోగము ఉండేటట్లు చేస్తుంది. సాతాను ఈ పాపాలను మన యొద్ద నుండి దాస్తాడు. మనము వీటిని ఎటువంటి కారణము చెప్పు కున్నప్పటికీ,

రోగాలు ఉండిపోతాయి. మనము ఈ పాపాలను దేవుని యొద్ద ఒప్పుకుని క్షమాపనను పొందుకోవాలి.

- **మత్తయి9:2 ఇదిగో జనులు పక్ష వాయువుతో మంచముపట్టి యున్న యొకని ఆయన యొద్దకు తీసికొనివచ్చిరి. యేసు వారి విశ్వాసముచూచి కుమారుడా ధైర్యముగా ఉండుము, నీ పాపములు క్షమింపబడియున్నవని పక్షవాయువు గల వానితో చెప్పెను.**

- **మత్తయి9:5-7 నీ పాపములు క్షమింపబడి యున్నవని చెప్పుట సులభమా, లేచి నడువు మని చెప్పుట సులభమా?అయినను పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్య కుమారునికి అధికారము కలదని మీరు తెలిసికొనవలెను అని చెప్పి, ఆయన పక్షవాయువు గల వాని చూచి నీవు లేచి నీ మంచ మెత్తికొని నీ; వాడు లేచి తన యింటికి వెళ్లెను.**

ఒకవేళ మన జీవితములో ఏమైనా పాపము ఉంటే మనము దేవుని యొద్ద ఒప్పుకుని ఆయనిచ్చే క్షమాపణను పొందుకోవాలి.

- **Iయోహాను1:9 మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును.**

## ఇతరులని క్షమించకపోవడం:-

నన్ను గాయపరచిన (అన్యాయం చేసిన) ప్రతీ వ్యక్తినీ నేను క్షమించానా? నన్ను నేను క్షమించుకున్నానా? దేవుని క్షమించానా?

ఇన్ని సంవత్సరాలుగా ప్రజలకి పరిచర్య చేయుచుండగా మరియు తోటి సేవకులతో మాట్లాడిన విషయాలను బట్టి, ఒక వ్యక్తి స్వస్థత పొందకపోవడానికి క్షమించకపోవడము అనేది మూలకారణమని తెలుసుకున్నాము.

ఇతరులని క్షమించడం సులువే గానీ, మనలని మనం క్షమించుకోవడం కష్టం. ప్రజలు ఈ విధంగా చెప్తారు. నేను ఎంత బుద్ధిహీనంగా ఉన్నాను. నా మట్టుకు నేను ఈ పరిస్థితిలో ఉండడానికి ఏ విధంగా కారణమయ్యాను?

అనేకసార్లు ఇతరులకి కారణం చేపి మన జీవితంలో సరైన రీతిలో ఉండడానికి ప్రయత్నం చేస్తూ ఉంటాము.

**నిన్ను నువ్వు క్షమించుకో!**

భయంకరమైన విషయాలు జరిగినప్పుడు ప్రజలు దేవుని పై నిందలు వేస్తాము. **"నాకే ఎందుకని దేవుడు ఇది అనుమతించారు? దేవుడు మంచివారు మరియు నీతిమంతుడు కదా, ఆయన దీనిని ఆపవచ్చు కదా!"**

ఒకవేళ ఇది నీ పరిస్థితి అయితే నికున్న భావాలన్నింటినీ దేవుని యొద్ద నిజాయితీగా ఒప్పుకో, నీవు ఏమనుకుంటున్నావో ఆయనకు ముందుగానే తెలుసు.

“దేవా! నిన్ను నేను తప్పుగా అర్ధము చేసుకున్నాను, నువ్వు ప్రేమగల్గిన దేవుడివాని నాకు తెలుసు. నేను ఊహించగల్గిన దాని కన్నా నీవు నన్ను చాలా ఎక్కువ ప్రేమిస్తున్నావు.” ఇప్పుడు నా జీవితము ఈ రీతిగా అస్థవ్యస్తంగా ఉండడానికే సాతానే కారణం తప్ప నీవు కాదని తెలుసుకున్నాను. నేను నీ మీద ఉన్న వ్యతిరేక ఆలోచనలన్నింటినీ తీసివేస్తున్నాను?

- **మార్కు11:24&25 అందుచేత ప్రార్థన చేయు నప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొంది యున్నామని నమ్ముడి; అప్పుడు అవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను.మీకు ఒకని మీద విరోధ మేమైనను కలిగి యున్న యెడల, మీరు నిలువ బడి ప్రార్థన చేయు నప్పుడెల్లను వాని క్షమించుడి.**

## అర్హత లేనితనం, నింద మరియు నేరారోపణ:-

దేవుని పొందకోకుండా అర్హత లేనితనం, నింద మరియు నేరారోపణ, ఈ భావాలు నన్ను ఆటంకపరుస్తుందా? అర్హతలేని తనం, నింద మరియు నేరారోపణ అనే ఈ భావాలన్నీ సాతాను మన మీదకు ఉపయోగించే భయంకరమైనఆయుధాలుమనమీదకుఉపయోగిస్తాడు.

మన పాపాలు ఒప్పుకుని, విశ్వాసంతో దేవుడిచ్చే క్షమాపణను పొందుకుంటే నేరారోపణ అనేది తొలగి పోతుంది. మనము నేరారోపణలో కొనసాగుతూ ఉంటే సాతాను అర్హతలేనితనం, నిందను కూడా మన మీదకు తీసుకుని వస్తుంది.

యేసుక్రీస్తు ద్వారా మనం అర్హతని పొంది ఉన్నాము. ఆయనలో మనము దేవుని యొక్క నీతి అయి ఉన్నాము. యేసుక్రీస్తును బట్టి మనము తండ్రియైన దేవునితో నీతిగా (సరైన విధంగా) నిలబడుచున్నాము.

మన మట్టుకు మనం అయోగ్యులుగా భావించుకుంటే యేసుక్రీస్తు యొక్క విమోచన కార్యాన్ని, ఆయన యొక్క నీతిని మరియు ఆయనలో ఉన్న మన స్థానాన్ని మనము తృణీకరిస్తున్నట్లే;

- **రోమా8:1 కాబట్టి యిప్పుడు క్రీస్తు యేసు నందున్నవారికి ఏ శిక్షావిధియు లేదు.**
- **IIకోరంథీయులు5:21ఎందుకనగామన మాయన యందు దేవుని నీతి అగునట్లు పాప మెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను.**

ఈ యొక్క భావాలను తృణీకరించి, దేవుని వాక్యాన్ని ప్రకటిస్తూ ఈ విషయాలలో బలము కలిగి జీవించు.

## ❖ తప్పుడు నిరీక్షణ:-

భవిష్యత్తులో, ఏదో ఒక సమయంలో నేను స్వస్థత పొందుకుంటానని తప్పుడు నిరీక్షణ కలిగి ఉంటున్నావా? ఇప్పుడే విశ్వాసపు స్థానాన్ని తీసుకో!

విశ్వాసాన్ని వెంబడిస్తూ నిజమైన నిరీక్షణ ఉండి. మనం కోరుకున్న దానిని భవిష్యత్తులో పొందుకుంటామని అనే నమ్మకం కలిగి ఉంటాము. మనము దేవుని వాక్యాన్ని చదువుతూ ధ్యానిస్తూ ఉంటే మనము నిరాశ నుంచి

నిరీక్షణలోకి వెళ్తాము. మనము నిరీక్షణ నుండి విశ్వాసానికి వెళ్ళలేకపోతే అది కూడా తప్పుడు నిరీక్షణ అవుతుంది.

- **హెబ్రీ11:1 విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది.**

మన స్వస్థత కొరకు నిరీక్షణ కలిగి ఉంటే, మన స్వస్థత కొరకు ఇకను విశ్వాసం పొందుకోలేదు గానీ భవిష్యత్తులో దానిని పొందుకుంటున్నామని ఎదురుచూపుతో ఉంటాము.

భవిష్యత్తులో ఒక సంఘటనలో లేదా సమయం వచ్చినప్పుడు నేను స్వస్థత పొందుతానని కొంతమంది నమ్ముతూ ఉంటారు. అనేకసార్లు వారు తమ మీద తాము తప్పుడు ఆశలు (ఎదురు చూపు) కలిగి ఉండి, తమ మట్టుకు తాము దూషించుకుంటారు.

విశ్వాసములోనికి తీసుకువెళ్ళని తప్పుడు నిరీక్షణ ఒక మాయ. మీరు దీనిని కలిగి యుండటం ద్వారా సాతాను యొక్క ఇష్టము నెరవేరుతుంది మరియు మీ స్వస్థతకు ఆటంకంగా ఉంటుంది. – దానిని తృణీకరించండి.

## ❖ తప్పుడు బోధ:-

నేను గతంలో పొందుకున్న తప్పుడు బోధనే విత్తనాలు నేను స్వస్థత పొందకుండా ఆపుతుందా?

క్రైస్తవులకు న్యాయపూర్వకంగా చెందవలసిన వాటిని సాతాను దొంగలించడానికి మంచి బోధ లేని స్థితి లేదా దేవుని వాక్యానికి విరోధముగా ఉన్న బోధ ఆటంకంగా ఉంటుంది. తప్పుడు బోధ ఏమి చెప్తుంది అంటే

- ❖ రోగమనేది దేవుని చిత్తం
- ❖ నొప్పి ద్వారా ఓర్పుని
- ❖ రోగము నిన్ను దేవునికి మరింత దగ్గరగా తీసుకుని వస్తుంది.
- ❖ శ్రమ ద్వారా దేవుని నామము మహిమ పరచ బడుతుంది.

మీరు పొందుకున్న తప్పుడు బోధనంతటినీ చూసి "దీనిని నేను తృణీకరిస్తున్నాను; దేవుని వాక్యానికి విరోధంగా ఉన్న ప్రతీ దానిని బయటికి రమ్మని ఆజ్ఞాపిస్తూ నా జీవితము నుండి తొలగిపొమ్మని ఆజ్ఞాపిస్తున్నాను.

## అనుమానము మరియు అవిశ్వాసము:-

నా హృదయంలో అవిశ్వాసాన్ని కలిగియుంటున్నానా? గతకాలపు బోధ నుండి, ఒప్పుకోలేని పాపము నుండి గతములో స్వస్థత కోసము దేవుణ్ణి విశ్వసించడం యందు కల్గిన నిరాశ ఇవన్నీ అవిశ్వాసము మరియు విశ్వాసానికి వ్యతిరేకము.

మనము అవిశ్వాసంతో పోరాడుతూ ఉంటే "ప్రభువా! నా అపనమ్మకము నుండి సహాయము చేయని ప్రార్ధించ వచ్చు."

స్వస్థత గురించి దేవుని వాక్యము ఏమి చెప్తుందో ధ్యానించు.

- **మార్కు9:24 వెంటనే ఆ చిన్నవాని తండ్రి నమ్ము చున్నాను, నాకు అపనమ్మకముండకుండ సహాయము చేయుమని బిగ్గరగా చెప్పెను.**

## ప్రకృతి సంబంధమైన ఇంద్రియాలను నమ్మడం:-

మనము దేవుని వాక్యాన్ని ఆత్మతో నమ్మే బదులుగా పంచెంద్రియాలతో నమ్ముతున్నామేమో?

మనము ప్రకృతి సంబంధమైన ఇంద్రియాలతో మనం చూసే దానిని, వినే దానిని, ముట్టే దానిని, రుచి చూసే దానిని మరియు వాసన చూసే దానిని నమ్ముతాము. మనము పంచెంద్రియాలతో అనుభవించే దాని కన్నా దేవుని వాక్యపు ప్రత్యక్షత చాలా గొప్పదని నమ్మాలి.
అనుమానపడిన తోమాను ఒకసారి చూడండి.

- **యోహాను20:24-28 యేసు వచ్చినప్పుడు, పండ్రెండు మందిలో ఒకడైనదిదుమ అనబడిన తోమా వారితో లేకపోయెను; గనుక తక్కిన శిష్యులుమేము ప్రభువును చూచితిమని అతనితో చెప్పగా అతడునేనాయన చేతులలో మేకుల గురుతును చూచి నా వ్రేలు ఆ మేకుల గురుతులో పెట్టి, నా చెయ్యి ఆయన ప్రక్కలో ఉంచితేనే గాని నమ్మనే నమ్మనని వారితో చెప్పెను. ఎనిమిది దినములైన తరువాత ఆయన శిష్యులు మరల లోపల ఉన్నప్పుడు తోమా వారితో కూడ ఉండెను. తలుపులు మూయబడి యుండగా యేసు వచ్చి మధ్యను నిలిచిమీకు సమాధానము కలుగును గాక**

**అనెను. తరువాత తోమాను చూచి నీ వ్రేలు ఇటు చాచి నా చేతులు చూడుము; నీ చెయ్యి చాచి నా ప్రక్కలో ఉంచి, అవిశ్వాసివికాక విశ్వాసివైయుండు మనెను. అందుకు తోమా ఆయనతోనా ప్రభువా, నా దేవా అనెను.**

యేసయ్య తోమాకు ఇచ్చిన జవాబు నేటికీ శ్రేష్టమైనది.

- **యోహాను20:29 యేసు నీవు నన్ను చూచి నమ్మితివి, చూడక నమ్మినవారు ధన్యులని అతనితో చెప్పెను.**

ఈ విధంగా ప్రార్ధన చేయండి, "ప్రభువా! నేను చూసే దాని కన్నా, వినే దానికన్నా, ముట్టే దాని కన్నా, రుచిచూసే దానికన్నా మరియు వాసన చూసే దానికన్నా నీ వాక్యము బోధించే దానిని నాకు వాస్తవముగా ఉంచు. నేను అధికంగా ఆత్మమండలంలోనికి వెళ్ళి నీ వాక్యాన్ని అధికంగా నమ్మాలి."

యుద్దానికి ఆయుధాన్ని ధరించి మీ స్వస్థతను కాపాడు కోండి. సాతాను, ఒక దొంగ. వాడు మీ ఆరోగ్యానికి శత్రువు.

- **యోహాను10:10 దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడు; గొఱ్ఱలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.**

సాతాను ఎవరిని నాశనం చేద్దామా అని గర్జించు సింహం వలె వస్తాడు.

- **Iపేతురు5:8&9** నిబ్బరమైన బుద్ధి గలవారై మెలకువగా ఉండుడి; మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు. లోకమందున్న మీ సహోదరులయందు ఈ విధమైన శ్రమలే నెరవేరు చున్నవని యెరిగి,విశ్వాసమందు స్థిరులై వానిని ఎదిరించుడి.

మన ప్రాణాత్మ దేహానికి సాతాను ఒక శత్రువు. వాడి పన్నాగాన్నీ గుర్తెరిగి మన జీవితములో వాడు ఓడిపోయిన వాడిలా ఉంచాలి.

## ప్రభువు నందు బలము కలిగి ఉండు:-

ప్రభువు నందు బలము కలిగి ఉండి, ప్రతీ పోరాటాన్ని జయించడానికి సర్వాంగ కవచము ధరించి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండు, గొప్ప యోధుడైన అపోస్తలుడైన పౌలు దీనిని గూర్చి వ్రాశాడు.

- **ఎఫెసీయులు6:10-13** తుదకు ప్రభువుయొక్క మహా శక్తిని బట్టి ఆయన యందు బలవంతులై యుండుడి. మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తి మంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగకవచమును ధరించుకొనుడి. ఏలయనగా మనము పోరాడునది శరీరులతోకాదు, గాని, ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోకనాథులతోను, ఆకాశమండల మందున్నదురాత్మలసమూహములతోను పోరాడు

చున్నాము. అందుచేతనుమీరు ఆపద్దినమందు వారిని ఎదిరించుటకును,సమస్తము నెరవేర్చిన వారై నిలువబడుటకునుశక్తిమంతులగునట్లు,దేవుడిచ్చు సర్వాంగకవచమును ధరించుకొనుడి.

## సాతాను యొక్క బాణాలను వివేచించు:-

సాతాను నొప్పి, వ్యతిరేక ఆలోచనలు, అనుమానం మరియు రోగ లక్షణాలు అనే అగ్ని బాణాలను ఉపయోగించి మన ఆరోగ్యాన్ని దొంగలించాలని ప్రయత్నం చేస్తాడు.

- **ఎఫెసీయులు6:16 ఇవన్నియుగాక విశ్వాసమను డాలు పట్టుకొనుడి; దానితో మీరుదుష్టుని అగ్ని బాణములన్నిటినిఆర్పుటకుశక్తిమంతులవుదురు.**

సాతాను యొక్క దాడిని మనం జయించడానికి మనకి విశ్వాసపు డాలు ఇవ్వబడినది. మన విశ్వాసపు డాలుని నిరంతరము ధైర్యంగా ఉపయోగిస్తే సాతాను బాణాలైన నొప్పి, వ్యతిరేక ఆలోచనలు, అనుమానం మరియు రోగ లక్షణాలను జయించవచ్చును.

### ❖ వ్యతిరేక ఆలోచనలు:-

మనం మన ఆలోచనలు గమనించుకుంటూ, వ్యతిరేక ఆలోచనలు మన మనస్సులో ఉండనీయకూడదు. యేసుక్రీస్తు మీద మన కళ్లను ఉంచడమే దీనికి మంచి పరిష్కారం.

- **మత్తయి14:27-31 వెంటనే యేసుధైర్యము తెచ్చు కొనుడి; నేనే, భయపడకుడని వారితో**

**చెప్పగా; పేతురుప్రభువా, నీవే అయితే నీళ్లమీద నడిచి నీ యొద్దకు వచ్చుటకు నాకు సెలవిమ్మని ఆయనతో అనెను. ఆయన రమ్మనగానే పేతురు దోనెదిగి యేసునొద్దకు వెళ్లుటకు నీళ్లమీద నడచెను గాని; గాలిని చూచి భయపడి మునిగిపోసాగిబ ప్రభువా,నన్నురక్షించుమనికేకలు వేసెను. వెంటనే యేసు చెయ్యిచాపి అతని పట్టుకొనిఅల్పవిశ్వాసీ, యెందుకు సందేహపడితివని అతనితో చెప్పెను.**

మనము మన భావాలతో, భయాలతో, వ్యతిరేకంగా కనబడు వాటిలో లేదా ఇతరుల యొక్క మాటలతో ప్రభావితము చెందితే మనము మునిగిపోతాము.

- **చింత:-**

అనుమానం వలె చింత కూడా విశ్వాసానికి వ్యతిరేకం. ఒక వ్యక్తి ఒకే సమయములో విశ్వాసంలో మరియు చింతలో నడవలేరు. చింత అనేది పాపము, నీవు చింతిస్తూ ఉంటే దేవుని వాక్యము సత్యము కాదని నమ్ముచున్నావు.

- **లూకా 12:22 & 29అంతట ఆయన తన శిష్యులతో ఇట్లనెనుఈ హేతువుచేత మీరు -ఏమి తిందుమో, అని మీ ప్రాణమును గూర్చియైనను, ఏమి ధరించు కొందుమో, అని మీ దేహమును గూర్చియైనను చింతింప; ఏమి తిందుమో, యేమి త్రాగుదుమో, అనివిచారింపకుడి,అనుమానముకలిగియుండకుడి.**

❖ **వాటిని తృణీకరించండి:-**

మనము వ్యతిరేక ఆలోచనలను వెంటనే తృణీకరించడం నేర్చుకోవాలి. రోగము మరియు వ్యాధిని గూర్చిన ఆలోచనలు మన మెదడు పై దాడి చేసిన వెంటనే వాటిని తృణీకరించడం నేర్చుకోవాలి. వాటిని యేసుక్రీస్తు యొక్క చెరలోనికి తీసుకురమ్మని పౌలు చెప్పారు.

- **IIకోరంథీయులు10:3-5 మేము శరీరధారులమై నడుచుకొనుచున్నను శరీరప్రకారము యుద్ధము చేయము. మా యుద్ధోపకరణములు శరీర సంబంధ మైనవి కావుగాని, దేవుని యెదుట దుర్గములను పడద్రోయజాలినంతబలముకలవైయున్నవి. మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి;**

మన స్వస్థత మరియు ఆరోగ్యము గూర్చిన ఆలోచనలు వాక్యములో బయలుపరచబడిన యేసుక్రీస్తు యొక్క ఆలోచనలకి విధేయత చూపించి మరియు వాటినే అంగీకరించే విధంగా మన ఆలోచనలను భద్రపరచాలి.

దేవుని వాక్యముతో అంగీకరించలేని ఆలోచనలను మరియు లక్షణాలను మన మెదడు వెంటనే తృణీకరించే టట్లుగా దానిని క్రమపరచాలి.

"నాకు జ్వరము వస్తుంది", అనే రోగము గూర్చిన ఆలోచననలను తృణీకరించాలి. ఇవి మనలను ఓడించే

సాతానుకు ద్వారము తెరిచినట్లు మనము సాతాను యొక్క తంత్రముతో జాగ్రత్తగా ఉంటే, ఆరోగ్యంగా ఉండవచ్చు.

## ❖ జీవితపు తుఫానులో లేచి నిలబడు:-

విత్తువని యొక్క ఉపమానములో, దేవుని వాక్యాన్ని మన హృదయంలో పొందుకున్న తరువాత, ఆకాశ పక్షిగా పోల్చబడిన సాతాను వాటిని దొంగతనము చేయడానికి వెంటనే వస్తుంది.

- **మార్కు4:3&4 వినుడి; ఇదిగో విత్తువాడు విత్తుటకు బయలువెళ్లెను. వాడు విత్తు చుండగా కొన్ని విత్తనములు త్రోవప్రక్కను పడెను. పక్షులువచ్చి వాటిని మింగివేసెను.**

- **మార్కు4:14-17 విత్తువాడు వాక్యము విత్తు చున్నాడు. త్రోవప్రక్క నుండువారెవరనగా, వాక్యము వారిలో విత్తబడునుగాని వారు వినిన వెంటనే సాతాను వచ్చి వారిలో విత్తబడిన వాక్య మెత్తికొని పోవును. అటువలె రాతినేలను విత్తబడిన వారెవరనగా, వాక్యమువిని సంతోషముగా అంగీకరించువారు; అయితే వారిలో వేరు లేనందున, కొంతకాలము వారు నిలుతురు గాని వాక్యము నిమిత్తము శ్రమ యైనను హింసయైనను కలుగ గానే వారు అభ్యంతర పడుదురు.**

ఒక్కసారి వాక్యములో ఉన్న సత్యాలను మనము పొందు కున్న తరువాత, సాతాను వెంటనే వాటిని దొంగిలించడానికి

ప్రయత్నం చేస్తుంది. సాతాను వాటిని హింస మరియు శ్రమల వంటి యుక్తులతో దొంగలిస్తుందని యేసయ్య చెప్పారు.

### ❖ హింస మరియు శ్రమ:-

**హింస మరియు శ్రమ అంటే ఏమిటి?**

వెబ్ స్టార్ డిక్షనరీలో శ్రమలను వివరించడానికి శ్రమ అణిచి వేయడం, దుఃఖం, బాధ మరియు పరీక్షలు అనే పదాలు ఉపయోగించబడ్డాయి. హింస అంటే నిరంతరము కోరుకో కుండానే దృష్టి కలిగి నొప్పితో, శిక్షతో మరియు మరణంతో మత సంబంధమైన కారణాలతో బాధించబడడము.

ఒక వ్యక్తి జీవితంలో దేవుని వాక్యము ఉంటే, సాతాను అతనిని ఓడించలేడు. కాబట్టి దేవుని వాక్యాన్ని అనుమానించడానికి వాడు ఏమైనా చేస్తాడు.

ఒక వ్యక్తి స్వస్థతను గురించి దేవుని వాక్యాన్ని మరియు స్వస్థత అతని శరీరంలో బయలుపరచబడితే సాతాను రోగలక్షణాలను అనే అగ్ని బాణాన్ని వేస్తుంది.

రోగము మరల వెనక్కి వచ్చిందనే (లక్షణాలు) అనే వ్యతిరేక ఊహలను పెడతాడు.

### ❖ పెనుతుఫాను:-

సముద్ర తీరాన చేరిన జనసమూహానికి, యేసయ్య దోనెలో కూర్చుని విత్తు వాని యొక్క ఉపమానాన్ని చెప్పాడు. సాతాను వెంటనే వచ్చి దేవుని వాక్యమనే విత్తానాన్ని దొంగలిస్తుందని యేసయ్య  ముందుగానే హెచ్చరించాడు.

సాయంకాలము వారు అవతల ఒడ్డుకి వెళ్తున్నప్పుడు ఆయన ఓడ అమరములో నిద్రించారు.

- **మార్కు 4:37-39 అప్పుడు పెద్ద తుపాను రేగి ఆయన యున్న దోనెమీద అలలు కొట్టినందున దోనె నిండి పోయెను. ఆయన దోనె అమరమున తలగడమీద (తల వాల్చుకొని) నిద్రించుచుండెను. వారాయనను లేపి- బోధకుడా, మేము నశించిపోవుచున్నాము; నీకు చింతలేదా? అని ఆయనతో అనిరి. అందుకాయన లేచి గాలిని గద్దించి నిశ్శబ్దమై ఊరకుండుమని సముద్రముతో చెప్పగా, గాలి అణగి మిక్కిలి నిమ్మళ మాయెను.**

## ❖ వాక్కును బట్టి వస్తుంది:-

వాక్కును బట్టి శ్రమలు మరియు హింసలనేవి గొప్ప తుఫాను రూపంలో వస్తుంది. యేసయ్య చెప్పినట్లుగానే వారి హృదయంలో నుండి వాక్యమనే విత్తనాన్ని దొంగిలించడానికి సాతాను వచ్చాడు. విశ్వాసముతో పనిచేసే బదులుగా తుఫానుతో మాట్లాడకుండా, ఉపమానములో చెప్పినట్లుగా వారు బాధపడ్డారు.

తరచుగా ఈ నదిలో గాలి తుఫానులు ఎదుర్కొనే అనుభవం కల్గిన ఈజాలరులు, భయపడి మునిగిపోతామని అను కున్నారు. యేసయ్య పడుకున్నారని మరియు ఆ పరిస్థితిలో వీరిని గూర్చి శ్రద్ధ కలిగిలేరని వీరు బాధపడ్డారు. “ప్రభువా! మేము నశించిపోతున్నాము నీకు చింతలేదా? అని” యేసయ్యను నిందిస్తూ నిద్రలేపారు.

బహుశా రోగము, వ్యాధి మరియు దుఃఖం వంటి శ్రమలు మరియు హింసలకి కూడా మనము ఏడుస్తూ "ప్రభువా, నేను నశించిపోతున్నాను నీకు చింతలేదా? నాలో ఉన్న ఈ రోగ లక్షణాలను నీవు పట్టించుకోవా?" బహుశా మనము కూడా శిష్యుల వలె ఈ సంఘటన జరిగినందుకు దేవుని అనుమానించి నిందిస్తాము. ఇలా చేయడము ద్వారా మన హృదయములో ఉన్న వాక్యమనే విత్తనాన్ని సాతాను దొంగిలించడానికి అనుమతిస్తాము.

## ❖ ఊరకుండుము:-

- **మార్కు4:39-41 అందుకాయన లేచి గాలిని గద్దించి నిశ్శబ్దమై ఊరకుండుమని సముద్రముతో చెప్పగా, గాలి అణగి మిక్కిలి నిమ్మళమాయెను. అప్పు డాయన మీరెందుకు భయపడుచున్నారు? మీరింకను నమ్మ లేక యున్నారా? అని వారితో చెప్పెను. వారు మిక్కిలి భయపడి ఈయన ఎవరో, గాలియు సముద్రమును ఈయనకు లోబడు చున్నవని యొకనితో ఒకడు చెప్పుకొనిరి.**

సాతాను వాక్యమనే విత్తనాన్ని దొంగిలిస్తే వాడు వ్యాధి లక్షణాలను మరియు రోగాన్ని కూడా వెనక్కి తీసుకుని రాగలడు. మన జీవితానికి వ్యతిరేకంగా, సాతాను తుఫాను తీసుకొచ్చినప్పుడు మనము యేసయ్య వలె ధైర్యంగా నిలుబడి దేవుని వాక్యాన్ని మాట్లాడాలి. మనము విశ్వాసంలో బలము పొందుతూ ఉన్నప్పుడు దేవుని వాక్యాన్ని మన జీవితములో ఋజువు పరుస్తాము.

## ❖ మన నిర్ణయాలు:-

అగ్నిబాణముల వంటి శ్రమలు మరియు హింస ఎదురైనప్పుడు మనము కొన్ని నిర్ణయాలు తీసుకోవాలి.

- మనం దేవుని వాక్యాన్ని నమ్ముతున్నామా లేదా మన సాంప్రదాయ పద్ధతులను నమ్ముచున్నామా?
- మనం దేవుని వాక్యాన్ని నమ్ముచున్నామా లేదా రోగ లక్షణాలను నమ్ముచున్నామా?
- మనం దేవుని వాక్యాన్ని నమ్ముచున్నామా లేదా స్నేహితుల యొక్క అనుమానాలను నమ్ముచున్నామా?
- మనం దేవుని వాక్యాన్ని నమ్ముచున్నామా? లేదా వైద్యుల నివేదికను నమ్ముచున్నామా?

వైద్యులు, స్నేహితులు, లక్షణాలు మరియు అనుమానాలు ఏది ఉన్నప్పటికీ కూడా మనం దేవుని వాక్యాన్ని నమ్మాలనే తీర్మానం తీసుకోవాలి.మనము ఇతరుల యొక్క విశ్వాసము, బోధ మరియు సాక్ష్యము పై ఆధారపడలేము. మనము దేవుని వాక్యము ఆధారము చేసుకుని స్థిరమైన విశ్వాసంలో నిలబడాలి.

## ❖ ఈ లోకపు చింత:-

ఈ లోకపు చింత, లోక పద్ధతులు మరియు ఆలోచనలను అనుమతిస్తే అది వాక్యాన్ని అణిచి వేస్తుందని యేసయ్య ముందుగానే హెచ్చరించాడు.

- **మార్కు4:19 వీరు వాక్యము విందురు గాని ఐహిక విచారములును, ధనమోసమును మరి ఇతరమైన**

**అపేక్షలును లోపలచొచ్చి, వాక్యమును అణచి వేయుట వలన అది నిష్ఫలమగును.**

దేవుని వాక్యాన్ని నిరంతరం ధ్యానిస్తూ మన హృదయాన్ని నీళ్లుపెట్టి సాగుచేస్తూ ఉంటే మన హృదయము మంచి నేలగా ఉంటుంది. మనము విజయంతో మరియు సమృద్ధియైన ఆశీర్వాదాలతో ఉంటాము.

- **మార్కు4:20 మంచి నేలను విత్తబడినవారెవ రనగా, వాక్యము విని, దానిని అంగీకరించి ముప్ప దంతలు గాను అరువదంతలు గాను నూరంతలు గాను ఫలించువారని చెప్పెను.**

## ❖ సాతానుకి స్థానం ఇవ్వద్దు:-

మన జీవితంలో పాపము లేకపోతే సాతనుకి స్థానం ఉండదు.

## ❖ ఇక మీదట పాపము చేయవద్దు:-

యేసయ్య బెతెస్థ కోనేరు వద్ద స్వస్థపరచిన వ్యక్తిని ఒక ప్రాముఖ్యమైన సందేశాన్ని ఇచ్చుటకు అతనిని వెదికారు.

- **యోహాను5:14 అటుతరువాత యేసు దేవాలయ ములో వానిని చూచిఇదిగో స్వస్థతనొందితివి; మరి యెక్కువ కీడు నీకు కలుగకుండునట్లు ఇకను పాపము చేయకుమని చెప్పగా**

మన జీవితంలో పశ్చాత్తాపపడని, ఒప్పుకోని, విడిచిపెట్టని పాపాలు ఉంటే, సాతాను మరల రోగాన్ని తీసుకుని వస్తుంది మరియు వాడు మన ఆరోగ్యాన్ని దొంగిలిస్తాడు.

❖ **అపవిత్ర ఆత్మలకి చోటివ్వద్దు:-**

బలహీనపరచు ఆత్మలు మరల ఇంటిలోనికి వచ్చి జీవించడానికి తెరవబడిన ద్వారాల కోసము చూస్తాము.

- **మత్తయి12:43-45** అపవిత్రాత్మ ఒక మనుష్యుని వదలిపోయిన తరువాత అది విశ్రాంతివెదకుచు నీరులేని చోట్ల తిరుగుచుండును. విశ్రాంతి దొరక నందుననేను వదలివచ్చిన నా యింటికి తిరిగి వెళ్లు దుననుకొని వచ్చి, ఆ యింట ఎవరును లేక అది ఊడ్చి అమర్చియుండుటచూచి, వెళ్లి తనకంటె చెడ్డవైన మరి యేడు దయ్యములను వెంటబెట్టుకొని వచ్చును; అవి దానిలో ప్రవేశించి అక్కడనే కాపుర ముండును. అందుచేత ఆ మనుష్యుని కడపటిస్థితి మొదటి స్థితికంటె చెడ్డదగును. ఆలాగే యీ దుష్ట తరమువారికిని సంభవించు ననెను.

❖ **ఇంటిని నిండుగా ఉంచండి:-**

మన ఇళ్లను మరియు దేహాలను నిండుగా ఉంచండి.

- యేసయ్యతో - **ప్రకటన 3:20** ఇదిగో నేను తలుపు నొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపుతీసిన యెడల, నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతోకూడ అతడును భోజనము చేయుదుము.
- పరిశుద్ధాత్మతో - **I కోరంథీయులు 3:16** మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా?

- వాక్యముతో - **యోహాను 15:7 నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండినయెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింప బడును.**
- విశ్వాసముతో **-I యోహాను 5:4 దేవుని మూలముగా పుట్టినవారందరును లోకమును జయించుదురు; లోకమును జయించిన విజయము మన విశ్వాసమే**

దేవుడిని పరిపూర్ణ స్వభావము పాపాన్ని సహించలేదు. మన జీవితంలో పాపాన్ని ఉండనిస్తే మనము దేవుని యొక్క కాపుదల నుండి మన మట్టుకు మనమే తొలగిపోయి మన ఆరోగ్యాన్ని మరియు మనఃశాంతిని సాతాను దొంగతనం చేయడానికి అనుమతిస్తాము.

## నీ స్వస్థతను కాపాడుకోవడానికి చేసే యుద్ధము:-

### ❖ కవచాన్ని ధరించుకోండి:-

మీ విశ్వాసపు డాలును బలంగా ఉంచుకుని, సాతాను వేసే అనుమానము మరియు అవిశ్వాసపు అగ్ని బాణాలను వెంటనే ఆర్పండి.

### ❖ ఆరోగ్యము దేవుని చిత్తము:-

స్వస్థపరచబడడం దేవుని చిత్తమని మీరు తెలుసుకున్నప్పుడు మీరు దైవికమైన ఆరోగ్యంలో నడుస్తారు.

- **అపోస్తులకార్యములు10:38 అదేదనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెనను నదియే. దేవుడాయనకు తోడై యుండెను గనుక ఆయన మేలు చేయుచు, అపవాదిచేత పీడిం;**

- **III యోహాను1:2 ప్రియుడా, నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములలోను వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను.**

## ❖ విశ్వాసాన్ని బలంగా పట్టుకోండి:-

మనం కలిగిన విశ్వాసాన్ని బలంగా పట్టుకోవాలి. మనం కలిగియున్న దానిని బట్టే మనం జీవించే విధానము చేసే పని మరియు చెప్పే మాట ఆధారపడియుంటుంది.

- **హెబ్రీ4:14 ఆకాశమండలముగుండ వెళ్లిన దేవుని కుమారుడైన యేసు అను గొప్ప ప్రధానయాజకుడు మనకు ఉన్నాడు గనుక మనము ఒప్పుకొనిన దానిని గట్టిగా చేపట్టుదము.**

- **రోమా10:6-10 అయితే విశ్వాసమూలమగు నీతి యీలాగు చెప్పుచున్నదిఎవడు పరలోకములోనికి ఎక్కిపోవును?అనగాక్రీస్తునుక్రిందికితెచ్చుటకు; లే కఎవడు అగాధములోనికి దిగి పోవును? అనగా క్రీస్తును మృతులలోనుండి పైకి తెచ్చుటకు అని నీవు నీ హృదయములో అనుకొన వద్దు. అదేమని చెప్పు చున్నది? వాక్యము నీ యొద్దను, నీ నోటను నీ హృదయములోను ఉన్నది; అది మేము ప్రకటించు**

**విశ్వాసవాక్యమే. అదేమనగా యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయ నను లేపెనని నీ హృదయ మందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు. ఏల యనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పు కొనును.**

శ్రద్ధలేని పనికిమాలిన మాటలతో మన సాక్ష్యము పాడవ్వకుండా (నాశనము అవ్వకుండా) కాపాడుకోవాలి. దేవుని వాక్యము ఇది చెప్తుందని అస్తమానము చెబుతూ మన విశ్వాసానికి మరియు దేవుని వాక్యానికి కట్టుబడి ఉండాలి.

## ❖ దేవుని వాక్యాన్ని పలకండి:-

రోగలక్షణాలు ఏదైనప్పటికీ మనము దేవుని వాక్యాన్ని పలుకుతూ ఉండాలి.

- **యోవేలు3:10 మీ కఱ్ఱులు చెడగొట్టి ఖడ్గ ములు చేయుడి, మీ పోటకత్తులు చెడగొట్టి ఈటెలు చేయుడి; బలహీనుడునేను బలాఢ్యుడను అనుకొన వలెను.**
- **IIకోరంథీయులు4:13 కృప యెక్కువమంది ద్వారా ప్రబలి దేవుని మహిమ నిమిత్తము కృతజ్ఞతా స్తుతులు విస్తరింపజేయులాగున, సమస్త మైనవి మీ కొరకై యున్నవి.**

మొదట అది వింతగానూ మరియు కష్టంగాను ఉన్నప్పటికీ మనము దేవుని వాక్యాన్ని మాట్లాడడానికి మనల్ని మనము క్రమపరచుకొని అనుమానాన్ని మాట్లాడము. యేసుక్రీస్తులో మనకు ఉన్న విజయాన్ని మనం అనుభవిస్తాము.

## ❖ అత్యధిక విజయవంతులము:-

మనము అత్యధిక విజయవంతులమని మనము తెలుసుకోవాలి.

- **రోమా8:37-39 అయినను మనలను ప్రేమించిన వాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము. మరణమైనను జీవ మైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవి యైనను రాబోవున వియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తు యేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాప నేరవని రూఢిగా నమ్ముచున్నాను.**

పరిస్థితులు, దురాత్మలు మరియు ఇతర ప్రజలు దేవుని యొక్క కాపుదల నుంచి మనలను వేరుచేయలేవు. మన మట్టుకు మనమే వేరవ్వగలము. దేవుని వాక్యాన్ని తెలుసుకుని యేసుక్రీస్తులో ఏమై ఉన్నమో ఎరుగుట వలన మనం మన విశ్వాసాన్ని మరియు ఆరోగ్యంతో ఉండవచ్చు. ప్రజలు స్వస్థత పొంది ఆరోగ్యంగా ఉంటూ మరియు పరిపూర్ణ ఆరోగ్యంతో జీవించాలనేదే దేవుని చిత్తము. మన

విశ్వాసంలో మరియు ఆత్మీయ యుద్ధంలో దేవుని ప్రణాళికను అర్థం చేసుకుని, ఆ ప్రకారము నడవాలి. పాపాన్ని మరియు అనుమానానికి దూరంగా ఉండాలి. దేవుని వాక్యాన్ని తెలుసుకుని, విశ్వసించి మాట్లాడుతూ, ఆ ప్రకారము నడుచుకుంటే మన ప్రాణము మరియు శరీరములో మంచి ఆరోగ్యముతో కొనసాగుతాము!

## మీ పునఃరాలోచనాకై కొన్ని ప్రశ్నలు

1. ఒక వ్యక్తి యొక్క స్వస్థతను ఆటంకపరిచే విషయాలు ఏమిటి? మరియు వాటిని ఎలా జయించాలి?

2. విత్తువాని యొక్క ఉపమానానికి మరియు పెనుతుఫానుకి మధ్య సంబంధం ఏమిటి? అది మీకు ఏ విధంగా సంబంధించినది?

3. మనము సాతానుతో ఏ విధంగా యుద్ధము చేయాలి మరియు ఆరోగ్యాన్ని ఏ విధంగా కాపాడుకోవాలి?

***